Postel No. MBN/08/2016-2018



పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు, చర్మవ్యాధులతో పాటు అన్ని రకాల రోగాలకు వనమూలికలతో వైద్యం చేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరామాలయము
నారాయణపేట రోడు, ఊట్కూర్ మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar సంపుటి :24 సంచిక :245 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు శనివారం 27 డిసెంబర్ 2025 పేజీలు :12 వెల రూ5 /-


# సవాళ్లు, ప్రతి సవాళ్లు....

## ఇకపై ఫుల్ యాక్టీవ్‌గా పాలిటిక్స్.....

**మెదక్, డిసెంబర్ 26:**ఇప్పటిదాక ఒక లెక్క. ఇక నుంచి మరో లెక్క. అడ్డగోలుగా మాట్లాడుతామ్. నోటికొచ్చినట్లు వాగుతామ్ అంటే కుదరదు. ప్రజాక్షేత్రంలోకి లాగుతాం. మీ సంగంతేంటో చూస్తామని..కాంగ్రెస్ సర్కార్‌కు వార్నింగ్ ఇచ్చారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. కాంగ్రెస్ సర్కార్‌కు కావాల్సిన టైమ్ ఇచ్చామని..ఇక పోరు బాటే అంటూ యుద్ధం ప్రకటించారు. దాదాపు రెండేళ్ల పాటు ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌కే పరిమితమైన గులాబీ బాస్ ఇకపై ఫుల్ యాక్టీవ్‌గా పాలిటిక్స్‌లో ఉంటానని చెప్పుకొచ్చారు.రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టేందుకు సంసిద్ధం అవుతున్నారు. ఇందులో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్‌ను ఎంచుకున్నారు కేసీఆర్. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, కృష్ణా జలాలను ఏపీకి తరలించే కుట్ర జరుగుతోందని ఆరోపిస్తున్న కేసీఆర్..ఆందోళనలు, సభలు, సమావేశాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.కాంగ్రెస్ పాలన తెలంగాణకు శాపంగా మారిందని కేసీఆర్ శాపనార్థాలు పెట్టడం, హస్తం పార్టీ సర్కార్ అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించి ఇకపై ప్రజల్లోకి వెళ్తామని యుద్ధం ప్రకటించడంతో రాజకీయం వేడెక్కింది. రెండేళ్లుగా స్తబ్దుగా ఉన్న బీఆర్ఎస్




క్యాడర్‌లో కేసీఆర్ రాక ఉత్సాహాన్ని నింపింది. ఇక పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆశించిన - మిగతా3లో

### అవినీతిలో అగ్రస్థానం
# రెవెన్యూ, ఇరిగేషన్ లదే

**హైదరాబాద్, డిసెంబర్ 26:**తెలంగాణలో అవినీతి తిమింగలాల వేటలో ఏసీబీ అధికారులు ఈ ఏడాది దూకుడు పెంచారు. 2025లో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 220 కంటే ఎక్కువ కేసులు నమోదు కాగా.. సుమారు 190 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులను అధికారులు అరెస్ట్ చేశారు. ముఖ్యంగా ఇరిగేషన్, రెవెన్యూ శాఖల్లోనే లంచం కేసులు ఎక్కువగా వెలుగుచూశాయి. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో దాదాపు రూ. 58 కోట్ల విలువైన డాక్యుమెంట్లను సీజ్ చేయగా.. వీటి బహిరంగ మార్కెట్ విలువ రూ. 500 కోట్లకు పైనే ఉంటుందని అంచనా. లంచం అడిగే అధికారుల సమాచారాన్ని 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.తెలంగాణలో అవినీతికి వ్యతిరేకంగా రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) తన పోరాటాన్ని ఉధృతం చేసింది. ప్రభుత్వ కార్యాలయాల్లో సామాన్యులను



ఇబ్బంది పెడుతూ లంచాలకు అలవాటు పడిన అధికారుల భరతం పట్టడంలో అధికారులు ఈ ఏడాది సరికొత్త రికార్డులను సృష్టించారు. 2025 సంవత్సరం ప్రారంభం నుండి - మిగతా3లో

### మెగా జీహెచ్ఎంసీకి
# తుదిరూపు ఖరారు

జోన్లు 12.. సర్కిళ్లు 60..

- కుత్బుల్లాపూర్ జోన్‌లో అత్యధికంగా ఏడు సర్కిళ్లు
- పాలనా సౌలభ్యం కోసం అధికారాల వికేంద్రీకరణ




**హైదరాబాద్ :** హైదరాబాద్ మహా నగరం ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడేందుకు సిద్ధమైంది. మెగా జీహెచ్ఎంసీకి తుదిరూపు ఖరారైంది. 650 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో ఉన్న గ్రేటర్ హైదరాబాద్ నగర పాలక సంస్థ (జీహెచ్ఎంసీ)ను ఔటర్ రింగ్ రోడ్డు అవతలి వరకు గల 2,053 చదరపు కిలోమీటర్ల వరకు విస్తరిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది. జీహెచ్ఎంసీ అవతల గల 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను విలీనం చేసుకొని 300 డివిజన్లతో మహా హైదరాబాద్‌ను - మిగతా3లో

### వరుస కష్టాలతో
# గులాబీలు...

**హైదరాబాద్, డిసెంబర్ 26:**అధికారం కోల్పోయినప్పటి నుంచి వరుసపెట్టి ట్రబుల్స్ ఫేస్ చేస్తోంది బీఆర్ఎస్. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలు, చేసిన పనులపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణల జరుపుతుండటం గులాబీ పార్టీని ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించిన రేవంత్ సర్కార్.. ఆ నివేదిక ఆధారంగా సీబీఐ విచారణకు ఆదేశించింది. దీంతో సీబీఐ దర్యాప్తు ఎలాంటి టర్న్ తీసుకుంటుందోనన్న సస్పెన్స్ కంటిన్యూ అవుతోంది.ఇక గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ ఒప్పందాలు, గొర్రెల పంపిణీ స్కీమ్, ఫార్ములా ఈ కార్ రేసింగ్ అంశాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న కాంగ్రెస్ సర్కార్.. వీటన్నింటిపైనా విచారణ జరిపిస్తోంది. ఇందులో భాగంగా ఈ కార్ రేస్ వ్యవహారంపై కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతిచ్చింది. ఈ కార్ రేస్ కేసులో మరోసారి కేటీఆర్‌ను విచారణకు పిలిచి అరెస్ట్ చేస్తారన్న ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ కేసు ఎటువైపు దారితీస్తుందన్న ఆందోళన బీఆర్ఎస్ వర్గాల్లో నెలకొందిఇక బీఆర్ఎస్ పార్టీలో పలు అంశాలు వివాదాస్పదం అవుతున్నాయి. ముఖ్యంగా కవిత వ్యవహారం కారు పార్టీకి కంట్లో నలుసులా మారిందనే చెప్పొచ్చు. పార్టీ




నుంచి సస్పెండ్ చేసినప్పటి నుంచి..వాయిస్ మరింత పెంచారు కవిత. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, నేతలపై అవినీతి ఆరోపణలు, విమర్శలు చేస్తూ.. - మిగతా3లో



### కొత్త సంవత్సరం...
# కొత్త కిక్కు...

- "ఖని" లో కల్తీ మద్యం కిక్కు.
- జోరుగా కల్తీ మద్యం అమ్మకానికి సర్వం సిద్ధం.
- కల్తీ మద్యం బెల్టు షాపులకు తరలింపు

**గోదావరిఖని :** కొత్త సంవత్సరమునికి మద్యం ప్రియులకు కొత్త కిక్కు ఇచ్చే విధంగా మద్యం వ్యాపారస్తులు భారీగా కల్తీ మద్యం అమ్మకానికి సిద్ధమవుతున్నట్లు స్థానికులు అనుకుంటున్నారు. గోదావరిఖని ప్రాంతంలో మద్యం వ్యాపారస్తులు సిండికేట్ గా మారి న్యూ ఇయర్ వేడుకల్లో భారీగా కల్తీ మద్యం అమ్మడానికి సర్వం సిద్ధం. తెలంగాణలో పండుగలు, న్యూ ఇయర్ వేడుకలు వస్తే మద్యం వ్యాపారస్తులకు పండగే గోదావరిఖని ప్రాంతంలో మద్యం వ్యాపారస్తులు న్యూ ఇయర్ వేడుకల్లో కల్తీ మద్యం అమ్మడానికి మద్యం వ్యాపారస్తులు జోరుగా - మిగతా3లో

### రేవంత్ రెడ్డిని
# భీమవరం బుల్లోడు అనాలా

: కేటీఆర్



**హైదరాబాద్, డిసెంబర్ 26:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మరోసారి నిప్పులు చెరిగారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారం వేళ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, ప్రియాంక గాంధీ మీద ఒట్టు పెట్టి హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని ఎగవేశారని మండిపడ్డారు. నెలకు రూ.2, 500 ఇవ్వడానికి ముఖం లేదు కానీ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తామంటూ ప్రకటనలు చేస్తున్నారని మండిపడ్డారు. సీఎం పేరు ఎనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పెద్ద పెద్ద గొంతుతో మాట్లాడుతున్నారని విమర్శించారు. రోడ్లపై పెయింట్ వేసుకునే రేవంత్ రెడ్డి పెద్ద స్థాయికి వస్తే మంచిదే.. కానీ మంచి పనులతో రావాలని సూచించారు. పేమెంట్ కోటాలో సీఎం అయ్యి.. ఇప్పుడు కూడా నెలనెలా న్యూఢిల్లీకి సంచులు పంపుతున్నారని ఆరోపించారు. రోజూ తిట్ల పురాణం తప్ప ఇంకోటి లేదంటూ సీఎం రేవంత్ వ్యవహార శైలిని ఎండగట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది ఏం భాష? అంటూ ప్రశ్నించారు. హైదరాబాద్ గల్లీల్లో తిరిగిన తాను సైతం తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషులో బూతులు తిట్టగలనని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని జాగ్రత్తగా - మిగతా3లో

### సెలవుల్లో
# ఉద్యోగులు...

## ఆఫీసుల ముందు ప్రజలు

**వరంగల్, డిసెంబర్ 26:**పండుగొచ్చిందంటే చాలు.. రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు ఖాళీగా కనిపిస్తున్నాయి. పండుగకు ముందు, తర్వాత రోజు అధికారులు, సిబ్బంది సెలవు పెట్టి వెళ్తున్నారు. పండుగ సెలవు ఒక్కరోజే ఉన్నప్పటికీ, ఆఫీసులు మాత్రం రెండు, మూడు రోజుల పాటు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. సెక్రటేరియెట్ మొదలుకుని మండల ఆఫీసుల దాకా ఇదే పరిస్థితి నెలకొన్నది. పండుగ మూడ్‌లో ఉన్నతాధికారులు సైతం పట్టించుకోకపోవడంతో కిందిస్థాయి సిబ్బంది తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. దీంతో సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే ప్రజలు అధికారుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తున్నది. సెక్రటేరియెట్‌లో ఫ్లోర్‌కు ఒక సెక్రటరీ అన్నట్టుగా ఐదుగురు కంటే ఎక్కువ మంది కనిపించలేదు. సీఎం రేవంత్ రెడ్డి ఐఏఎస్



అధికారులతో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి.. విధుల్లో అలసత్వం వహించవద్దని, ప్రజలకు అందుబాటులో ఉండాలని హెచ్చరించారు. కానీ మరుసటి రోజే చాలామంది ఉన్నతాధికారులు విధులకు డుమ్మా కొట్టారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీలు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, సెక్రటరీలు వంటి అధికారులే తమ చాంబర్లలో కనిపించలేదు. మధ్యాహ్నం 3 గంటలకు సెక్రటేరియెట్‌లో ఐదుగురు సెక్రటరీలు మాత్రమే అందుబాటులో ఉన్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇక చీఫ్ మినిస్టర్ ఆఫీసు (సీఎంవో)లోనూ మిగతా3లో

### తెలంగాణ అసెంబ్లీ
# సమావేశాలకు ముహూర్తం ఫిక్స్



**హైదరాబాద్:**తెలంగాణ శీతకాల అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. 2025, డిసెంబర్ 29 నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి.ఈ మేరకు గవర్నర్ ఆమోదంతో తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులు నోటిఫికేషన్ జారీ చేశారు. అసెంబ్లీ సెషన్ ప్రారంభమైన తర్వాత సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై బీఏసీ బిజినెస్ అడ్వైజరీ కమిటీ, సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు.ఈ సెషన్?లో కృష్ణా,గోదావరి నీటి కేటాయింపులు, పాలమూరు-రంగారెడ్డి సహా పెండింగ్ ప్రాజెక్టులపై సమగ్ర చర్చ నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోన్నట్లు సమాచారం. అలాగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రణాళిక గురించి హౌస్?లో డిస్కస్ చేయనున్నట్లు సమాచారం.ఓ వైపు కృష్ణా, గోదావరి నీటి కేటాయింపుల విషయంలో ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు చేయడం..మరోవైపు ఆయనకు కౌంటర్?గా అసెంబ్లీకి రావాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసరడంతో ఈ సెషన్?పై ఉత్కంఠ నెలకొంది. బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలైనప్పటి నుంచి అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉంటున్న అపొజిషన్ లీడర్ కేసీఆర్,ఈ సారైనా అసెంబ్లీకి వస్తారా లేదా అనే దానిపై ఆసక్తి నెలకొంది.

## సంపాదకీయం

# ప్రజాస్వామ్యం పరిఢవిల్లేనా?

ప్రజాస్వామ్య సౌధం నాలుగు స్తంభాలపై నిలిచి ఉంది. చట్టసభలు, కార్యనిర్వాహక శాఖ, న్యాయ వ్యవస, మీడియా. ఈ నాలుగు స్తంభాలలో ముఖ్యమైన చట్టసభలకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరపవలసిన బాధ్యత ఎన్నికల కమిషన్, ప్రభుత్వాలదే. ముఖ్యంగా లోక్‌సభ శాసనసభలకు ఐదేళ్లకొకసారి లేదా కాస్త ముందుగా గాని ఎన్నికలు నిర్వహిస్తుండగా మిగిలిన స్థానిక సంస్థలను నిర్లక్ష్యం చేస్తూ నిర్వీర్యం చేస్తున్నారు. ఐదేళ్లు నిండిన తర్వాత వీటికి ప్రత్యేక అధికారులు నియమించి పాలన సాగిస్తున్నారే కానీ ఏదో ఒక కుంటిసాకుతో వాటికి ఎన్నికలు జరపడం లేదు. ఫలితంగా వాటికి రావలసిన కేంద్ర నిధులు విడుదల కాక అభివృద్ధి పడకేస్తున్న పరిస్థితి నెలకొంది. ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు ఎక్కడలేని ఉత్సాహం వస్తుంది. ఏదో విధంగా అబద్ధపు ప్రచారాల తోనూ, అలవికాని హామీలతోనూ ఓటర్లను ఆకర్షించవచ్చు. తమ ఓటు షేర్ పెంచుకునే ప్రయత్నం చేయవచ్చు. అధికార పక్షం బలప్రదర్శనకు, అంతో ఇంతో అధికార దుర్వినియోగానికి మంచి అవకాశం. కాగా ప్రతిపక్షాలకు విమర్శల బాణాలు సంధించడానికి, అధికార పక్షాన్ని ఇరుకున పెట్టే దానికి సువర్ణ అవకాశం. పోటీ చేసే అభ్యర్థులకు నోటిఫికేషన్ విడుదలైన నాటి నుండి ఫలితాల ప్రకటన వరకు గొప్ప టెన్షన్. తెగించి ఖర్చు చేస్తున్నా అందుకు అనుకూలమైన ఫలితం వస్తుందో లేదో అన్న ఆందోళన వారిని ఆవహించి ఉంటుంది. ఎన్నికల కమిషన్ కంటపడకుండా ఖర్చు చేయాలి. అందరినీ 'సంతృప్తి' పరచుకుంటూ పోవడం అతడికి అత్యవసరం. ఈ మహా ప్రక్రియలో చివరి బకరా ఓటరు. ఆశించి భంగపడటం అతడి నైజం. అందుకే ఈ మధ్య అభివృద్ధి జరుగుతుందని, తమ జీవితాలు బాగుపడతాయని సగటు ఓటరు విశ్వసించడం లేదు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఇచ్చే సొమ్మునే ఆశిస్తున్నాడు, దానికి ఆశపడుతున్నాడు. మన వ్యవస్థలో ఎన్నికల అక్రమాలు, నిబంధనల అతిక్రమణ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. పోటీ అభ్యర్థులను బెదిరించడం, లొంగదీసుకునే ప్రయత్నం చేయడం, కొంతమంది అభ్యర్థులతో లోపాయకారి ఒప్పందాలు నేటి ఎన్నికల ప్రక్రియలో భాగమయ్యాయి. ముఖ్యంగా ఎన్నికల ముందు రోజు జరిగే అక్రమాలకు, దుర్మార్గాలకు అంతులేకుండాపోయింది. పోలింగ్‌నాడు కూడా ఓటరుకు తన ఓటు తాను వేసేంతవరకు నమ్మకం లేదు. అంటే ప్రతిచోట ఎన్నికల ప్రక్రియ అపహాస్యం అవుతుండగా ప్రజాస్వామ్యంపై విశ్వాసం సన్నగిల్లుతున్నది. ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారుతున్నది. జాతీయ స్థాయిలో కార్పొరేట్లు తమకు అనుకూలమైన ప్రభుత్వాల కోసం వందల వేల కోట్లు పార్టీలకు విరాళాలు ఇస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తున్నాయి. గతంలో పెద్ద పదవులకు అంటే ఎంపి, ఎంఎల్ఎ లాంటి వాటికి విదేశాలలో ఉన్న వారు సైతం దేశానికి వచ్చి ఏదో ఒక పార్టీ టికెట్ సంపాదించి పోటీ చేయడం పదవులు అనుభవించడం మనకు అనుభవమే. ఈసారి సర్పంచ్ ఎన్నికలకు అభ్యర్థులు విదేశాల నుండి 'దిగుమతి' అవుతున్నారు. కొంతమంది తమ ఉద్యోగాలకు రాజీనామా చేసి లేదా పదవి విరమణ చేసి మరీ ఈ సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేశారు. అంటే వారికి 'సేవా తత్పరత' ఎక్కువవుతున్నది. మాతృభూమిని అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నట్లు వారు చెప్పుకోవడం సంతోషమే. కానీ అది ఐదేళ్ల తర్వాత ఆ గ్రామ ప్రజలు ఇవ్వవలసిన తీర్పు మాత్రమే. మన దగ్గర మహిళా అభ్యర్థులు పదవులకు ఎంపికైనా కానీ వారి 'మగమహారాజు'లే పరిపాలిస్తుంటారు. అనధికార పరిపాలకులుగా చలామణి అవుతుంటారు. పదవులు మహిళలకు, అధికారాలు వారి భర్తలకు. కొన్ని సందర్భాలలో సమావేశాలకు సైతం వారి భర్తలే హాజరై చర్చల్లో పాల్గొంటూ నిర్ణయాత్మక శక్తిగా వ్యవహరించడం శోచనీయం. మాటల్లోని మహిళాభ్యున్నతి గడప దాటడం లేదు. తరతరాలుగా జీర్ణించుకొని పోయిన పురుషాధిక్యం సమాజంలో మహిళలకు అడుగడుగునా ఆటంకాలు ఏర్పరచుతూ తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూనే ఉంది. కొన్నిచోట్ల దళిత గిరిజన సర్పంచులపై ఆ గ్రామంలోని ఆధిపత్య కులాలు తమ పెత్తనం చెలాయిస్తుండటం చూస్తూనే ఉన్నాం. కొంతమంది మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులు తమ నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ ఇతర నియోజకవర్గాలను చిన్నచూపు చూస్తారు లేదా నిర్లక్ష్యం చేస్తారు. వీరు రాష్ట్రం మొత్తానికి లేదా దేశం మొత్తానికి బాధ్యులు అనే విషయం మరవడం బాధాకరం. పదవి స్వీకారం నాడు ఏ వ్యక్తికి, ప్రాంతానికి అనుచితంగా లేదా పక్షపాతంతో వ్యవహరించబోమని దైవసాక్షిగా ప్రమాణం చేస్తారు. ప్రజలు ప్రశ్నించడం మానుకున్నారు. ప్రశ్నించిన వాడి ఉనికి ప్రశ్నార్థకమవుతున్నది. అందుకే అవినీతికి అంతులేకుండా పోతున్నది. న్యాయం అందడానికి, పొందడానికి కాలము, డబ్బు ఖర్చవుతున్నాయి. సామాన్యుడి సహనానికి పరీక్షగా మారింది. రాజకీయాలలో డబ్బు జోక్యం ఎక్కువైంది. అందుకే గతంలో లాయర్లు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, మేధావులు, సంఘ సంస్కర్తలు రాజకీయాలు నడపగా నేడు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, మద్యం వ్యాపారులు, నేరచరితులు రాజకీయాలను ఆక్రమించారు, విలువలను పాతరేశారు. ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు కూడా రాజకీయాల పట్ల ఆకర్షితులవుతున్నారే కానీ వాటిని ప్రక్షాళన చేయలేకపోతున్నారు. అందులో విజయం సాధించలేకపోతున్నారు. రేపటి తరానికి దిశానిర్దేశం చేయలేకపోతున్నారు. రాజకీయ నాయకులకు, ఉద్యోగులకు లాగా ఒక నిర్దిష్టమైన అర్హత లేకపోవడం ఈ వ్యవస్థ దురదృష్టం. ఓటుకు ఈసారి గిరాకీ మరీ పెరిగింది. దూరతీరాలలో ఉన్న వారు సైతం తమ సొంత ఊరుకొచ్చి ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు అభ్యర్థుల ఖర్చుతో. ఒక పెద్ద మనిషి ప్రత్యేకించి విదేశాల నుండి విమానంలో విచ్చేసి తన హక్కును కాపాడుకొని ఓటు విలువ తెలియజేశాడు. నిన్నమొన్నటి ఎన్నికలలో ఒకచోట ఒక ఓటు విలువ 40 వేలు పలికినట్లుగా చదివాం. కొన్ని చోట్ల కోట్లు చేతులు మారుతున్నట్టుగా చదువుతున్నాం. అంతో ఇంతో ఈ దేశంలో ఎన్నికల సంస్కరణలకు శ్రీకారం చుట్టిన టిఎన్ శేషన్ సదాస్మరణీయుడు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ దేశంలో జిల్లాకు ఒక శేషన్ కూడా సరిపోడేమో! ఆ పిల్లిమెడలో గంటకట్టేది ఎవరో? ఆశగా ఎదురు చూద్దాం. ఇక గ్రామాల్లో శాంతి నెలకొంటుందని, అవి అభివృద్ధి పథంలో సాగుతాయని కోరుకుందాం.

# ఓ వైపు బంగ్లాదేశ్..
# మరో వైపు పాకిస్తాన్

బంగ్లాదేశ్ వ్యవస్థాపకుడు షేక్ ముజిబుర్ రెహమాన్ పాకిస్తాన్ విషయంలో చాలా కఠినంగా ఉండేవారు. బంగ్లాదేశ్‌ను గుర్తించకపోవడంతో పాకిస్తాన్ అధ్యక్షుడు జుల్ఫికార్ అలీ భుట్టోతో మాట్లాడేందుకు షేక్ ముజిబుర్ రెహమాన్ నిరాకరించారు. పాకిస్తాన్ మొదట బంగ్లాదేశ్ స్వాతంత్ర్యాన్ని తిరస్కరించింది. తర్వాతి రోజుల్లో పాకిస్తాన్ వైఖరి మారింది. 1974 ఫిబ్రవరిలో ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కాన్ఫరెన్స్ సమ్మిట్ లాహోర్‌లో జరిగింది. జుల్ఫికార్ అలీ భుట్టో అప్పుడు ప్రధానమంత్రిగా ఉన్నారు. ముజిబుర్ రెహమాన్‌కు అధికారిక ఆహ్వానాన్ని పంపించారు. ముజిబ్ మొదట హాజరు కావడానికి నిరాకరించినా తరువాత అంగీకరించారు. పాకిస్తాన్ 1974 ఫిబ్రవరి 22న బంగ్లాదేశ్‌ను గుర్తించింది. భుట్టో ఈ గుర్తింపును 'ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కాన్ఫరెన్స్'లో ప్రకటించారు. "అల్లా కోసం మా దేశ పౌరుల తరఫున మేం బంగ్లాదేశ్‌ను దేశంగా గుర్తిస్తున్నాం. రేపు ఒక ప్రతినిధి బృందం వస్తుంది. 7 కోట్ల మంది ముస్లింల తరఫున మేం వారిని ఆలింగనం చేసుకుంటాం" అని జుల్ఫికార్ అలీ భుట్టో అన్నారు. అయినప్పటికీ రెండు దేశాల మధ్య సంబంధాలు పూర్తిస్థాయిలో దారినపడలేదు. కానీ, ఇప్పుడు సుమారు 52 ఏళ్ల తరువాత రెండు దేశాల మధ్య పరిస్థితులు మారుతున్నట్లు కనిపిస్తున్నాయి. షేక్ హసీనా అధికారం కోల్పోయిన తర్వాత బంగ్లాదేశ్, పాకిస్తాన్ మధ్య చారిత్రక దూరం తగ్గుతున్నట్లు కనిపిస్తోంది. బంగ్లాదేశ్‌లో ఇంక్విలాబ్ మంచ్ నాయకుడు ఉస్మాన్ హాదీ డిసెంబర్ 18న మరణించారు. డిసెంబర్ 12న ఢాకాలో గుర్తు తెలియని దుండగులు ఆయనపై కాల్పులు జరిపారు. గతవారం.. బంగ్లాదేశ్‌లో ఫ్యాక్టరీ కార్మికుడైన హిందూ యువకుడిని ఒక గుంపు కొట్టి చంపింది. ఈ సంఘటన తర్వాత భారత్–బంగ్లాదేశ్ సంబంధాల్లో ఉద్రిక్తత పెరిగింది. ఆ తర్వాతి పరిణామాలతో రెండు దేశాల మధ్య వీసా సేవలను తాత్కాలికంగా నిలిపివేశారు. డిసెంబర్ 20న, పాకిస్తాన్ జమాత్ ఏ ఇస్లామీ మాజీ అధ్యక్షుడు అమీర్ సిరాజ్–ఉల్ హక్ బంగ్లాదేశ్ యువతను ప్రశంసిస్తూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్ పెట్టారు. "బంగ్లాదేశ్‌లోని విద్యావంతులు, ధైర్యవంతులైన యువత అఖండ భారత్ అనే ఆలోచనను ధ్వంసం చేసింది. భారత్ ఈ ప్రాంతంలో అస్థిరతను సృష్టిస్తోంది. కెనడా, పాకిస్తాన్ తర్వాత బంగ్లాదేశ్‌లో భారత్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ, హత్యలు చేస్తోందనే ఆరోపణలు వచ్చాయి" అని ఆయన అందులో రాశారు. ఉస్మాన్ హాదీ హంతకులు భారత్‌లో తలదాచుకున్నారని బంగ్లాదేశ్‌లోని సోషల్ మీడియాలో వదంతులు వ్యాపించాయి. అయితే దీనిపై బంగ్లాదేశ్ పోలీసులు కానీ, ప్రభుత్వం కానీ అధికారికంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. రెండు దేశాల్లోనూ సామాజిక మాధ్యమాల్లో విస్తరిస్తున్న వదంతులు భారత్– బంగ్లా మధ్య దౌత్య సంబంధాలపై ప్రభావం చూపుతున్నాయి. బంగ్లాదేశ్‌లోని భారత్ దౌత్య కార్యాలయాల ఎదుట నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. హిందూ యువకుడి హత్యను నిరసిస్తూ దిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయం ఎదుట ఆందోళన జరిగింది. భారత్‌కు



వ్యతిరేకంగా బంగ్లాదేశ్ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై భారత విదేశీ వ్యవహారాల శాఖ డిసెంబర్ 17న స్పందించింది "బంగ్లాదేశ్‌లో ఇటీవలి కొన్ని సంఘటనలకు సంబంధించి ఛాందసవాద శక్తులు చేసిన తప్పుడు వాదనలను మేం తిరస్కరిస్తున్నాం. అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ఈ సంఘటనలపై సమగ్ర దర్యాప్తు చేపట్టకపోవడం లేదా భారతదేశంతో ఎలాంటి నిర్దిష్ట ఆధారాలను పంచుకోకపోవడం దురదృష్టకరం" అని తన ప్రకటనలో పేర్కొంది. గతేడాది ఆగస్టులో షేక్ హసీనా బంగ్లాదేశ్ నుంచి పారిపోయి భారత్ వచ్చినప్పటి నుంచి పాక్– బంగ్లాదేశ్ సంబంధాలు మెరుగవడం మొదలైంది. పాక్– బంగ్లాదేశ్ మధ్య దూరం నిరంతరం తగ్గుతున్నట్లు కనిపించే అనేక సంఘటనలు జరిగాయి. 1971లో బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం తర్వాత నిరుడు నవంబర్‌లో పాక్– బంగ్లా మధ్య తొలిసారి నేరుగా సముద్ర వాణిజ్యం జరిగింది. గతంలో రెండు దేశాల మధ్య సముద్ర వాణిజ్యం సింగపూర్ లేదా కొలంబో ద్వారా జరిగేది. "పాకిస్తాన్‌లోని కరాచీ నుంచి బంగ్లాదేశ్‌లోని చిట్టగాంగ్ ఓడరేవుకు నేరుగా కార్గో నౌక చేరుకోవడం ఇదే తొలిసారి. ద్వైపాక్షిక సంబంధాల్లో ఇది కీలకమైన ముందడుగు" అని బంగ్లాదేశ్‌లోని పాకిస్తాన్ హై కమిషన్ ఒక ప్రకటనలో పేర్కొంది. బంగ్లాదేశ్‌లోని పాకిస్తాన్ హైకమిషనర్ సయ్యద్ అహ్మద్ మరూఫ్ నిరుడు నవంబర్ 6న "పాకిస్తాన్‌లోని బంగ్లాదేశ్ పౌరులకు ఉచితంగా వీసాలు ఇస్తాం. వారి వీసా దరఖాస్తులపై 48 గంటల్లోపు నిర్ణయం తీసుకుంటాం. వారు చేయాల్సిందల్లా వెబ్‌సైట్‌లో సమాచారాన్ని అందించడమే. వీసాలలో వ్యాపార, పర్యటక వీసాలున్నాయి. టూరిస్టు వీసా కోసం దరఖాస్తు చేసుకునేవారు రిటర్న్ టికెట్, వసతి గురించి సమాచారం అందిస్తే చాలు" అని చెప్పారు. షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిన తర్వాత బంగ్లాదేశ్ జమాత్ ఏ ఇస్లామీ కీలకమైన రాజకీయ శక్తిగా ఎదుగుతున్నట్లు కనిపిస్తోంది. పాకిస్తాన్ జమాత్ ఏ ఇస్లామీ, బంగ్లాదేశ్ జమాత్ ఏ ఇస్లామీ మధ్య సైద్ధాంతిక సారూప్యత ఉంది. బంగ్లా విముక్తి యుద్ధంలో భారత్ పాత్రను జమాత్ ఏ ఇస్లామీ ప్రశ్నిస్తోంది. షేక్ హసీనా నిష్క్రమణ తర్వాత ఢాకాలోని బంగ్లాదేశ్ విముక్తి యుద్ధానికి చెందిన చారిత్రక వారసత్వంపై దాడులు, విధ్వంసం జరిగాయి. బంగ్లాదేశ్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ ముజిబుర్ రెహమాన్ ఇంటిపై దాడి జరిగింది. ముహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వానికి బంగ్లాదేశ్ జమాత్ ఏ ఇస్లామీ మద్దతు ఇస్తోంది. "1971లో మా వైఖరి సూత్రప్రాయంగా ఉంది. భారత్ ప్రయోజనాల కోసం మేం స్వాతంత్ర్యం కోరుకోలేదు. పాకిస్తాన్ మాకు ఓటుహక్కు కల్పించాలని కోరుకున్నాం. అలా జరిగి ఉండకపోతే చాలా దేశాల మాదిరే గెరిల్లా యుద్ధంతో స్వాతంత్ర్యం సిద్ధించేది" అని 2025 ఫిబ్రవరిలో బంగ్లాదేశ్ వార్తా వెబ్‌సైట్ ప్రథమ్ అలోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బంగ్లాదేశ్ జమాత్ ఏ ఇస్లామీ చీఫ్ షఫీకుర్ రెహమాన్ చెప్పారు. "మనం ఎవరి ద్వారా అయినా స్వాతంత్ర్యం పొందితే, లేదంటే ఎవరి తరఫునైనా స్వాతంత్ర్యం పొందితే అది ఒక భారాన్ని వదిలించుకుంటూ మరో భారాన్ని మోయడం ప్రారంభించినట్లవుతుంది. 53 ఏళ్లుగా బంగ్లాదేశ్ విషయంలో ఇది నిజం కాదా? ఒక పార్టీని ఇష్టపడని దేశం మాట మేమెందుకు వినాలి? ఆ దేశం కోరుకోక పోతే మేం అధికారంలోకి రాకూడదా? ఒక స్వతంత్ర దేశంలో ఇలాంటి పరిస్థితి ఉండాలా? ఇదంతా వినడానికి ఇకపై బంగ్లాదేశ్ యువత ఏ మాత్రం సిద్ధంగా లేదు" అని ఆయన అన్నారు. బంగ్లాదేశ్‌లో ప్రస్తుత పరిస్థితుల వల్ల భారత్‌కు ముప్పు పెరగవచ్చని ఆయన అన్నారు. 54 ఏళ్ల వాజిద్ అమెరికాలో నివసిస్తున్నారు. "ఇది భారతదేశానికి తీవ్ర ఆందోళన కలిగించే విషయం. అవామీ లీగ్ ప్రభుత్వం భారతదేశ తూర్పు సరిహద్దులను అన్ని ఉగ్రవాద కార్యకలాపాల నుంచి సురక్షితంగా ఉంచింది. బంగ్లాదేశ్‌తో వేగంగా క్షీణిస్తున్న సంబంధాలు భారతదేశానికి మూడు వైపులా సవాలును విసురుతున్నాయి. 4వేల కిలోమీటర్ల పొడవైన సరిహద్దులో చొరబాటు ముప్పు పెరుగుతుంది. భారత వ్యతిరేక శక్తులు సరిహద్దు వెంబడి స్థావరాలను ఏర్పాటు చేసుకునే ప్రమాదం ఉంది" అని జాకబ్ రాశారు. భారతదేశం, బంగ్లాదేశ్ మధ్య ఉద్రిక్తతలను పాకిస్తాన్, చైనా ఆసరాగా చేసుకుంటున్నాయి. బంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ జోక్యం పెరిగింది. ఈ ఏడాది జూన్‌లో చైనాలోని కున్మింగ్‌లో చైనా ఉప విదేశాంగ మంత్రి సున్ వీడాంగ్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ విదేశాంగ కార్యదర్శుల మధ్య జరిగిన త్రైపాక్షిక సమావేశం భారతదేశానికి ఆందోళనకర సూచన. దీని తర్వాత 2024 చివరిలో పాకిస్తాన్ నేవీకి చెందిన నౌక చిట్టగాంగ్ పోర్టుకు వచ్చింది. ముహమ్మద్ యూనస్ ప్రభుత్వం చైనాతో తన బంధాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది" అని ఆయన తన కథనంలో రాశారు. "ఏ కోణం నుంచి చూసినా, ప్రస్తుత పరిస్థితి భారతదేశానికి ఉపయోగకరంగా లేదు. ఈ ఉద్రిక్తత బంగ్లాదేశ్ ప్రజల ప్రయోజనాలను మరింత దెబ్బతీస్తుంది. భారతదేశంతో పేలవమైన సంబంధాలు బంగ్లాదేశ్‌కు మరింత హాని కలిగిస్తాయని భావించడం తప్పుడు అంచనా కావచ్చు" హేపీమోన్ జాకబ్ రాశారు. షేక్ హసీనా 2024 ఆగస్టు నుంచి భారతదేశంలో నివసిస్తున్నారు. హసీనాకు బంగ్లాదేశ్‌లో మరణశిక్ష విధించారు. షేక్ హసీనాను అప్పగించాలని భారతదేశాన్ని బంగ్లాదేశ్‌లోని మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం కోరుతోంది. కానీ భారత ప్రభుత్వం ఈ డిమాండ్‌ను అంగీకరించలేదు. దీనిపై బంగ్లాదేశ్ ప్రభుత్వం పదేపదే తన అసంతృప్తిని వ్యక్తం చేస్తోంది.

# ఆరావళి కథ..ఇంకా ఉంది

**న్యూఢిల్లీ, డిసెంబర్ 26:** ఢిల్లీ ప్రాంతం కాలుష్యంతో అతలాకుతలం అవుతోంది. ఆ ప్రాంతం కాస్తలో కాస్త ఊపిరి పీల్చుకుంటుంది అంటే దానికి ప్రధాన కారణం ఆరావళి పర్వతాలే. అటువంటి విశిష్టత ఉన్న పర్వతాలలో మైనింగ్ కు అనుమతులు మంజూరు చేయడం పట్ల తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తం అయ్యాయి. ఈ క్రమంలో కేంద్ర పర్యావరణ శాఖ బుధవారం స్పందించింది. ఈ పర్వత శ్రేణిలో కొత్త మైనింగ్ లీజు లను మంజూరు చేయడం పట్ల నిషేధం విధించింది. ఇకపై ఈ ప్రాంతంలో ఎటువంటి మైనింగ్ జరగదని కేంద్ర పర్యావరణ శాఖ ప్రకటించింది. బయోడైవర్సిటీని పరిరక్షించడంలో ఈ పర్వత ప్రాంతాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని.. వాటి సంరక్షణకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని వెల్లడించింది. పురాతన ప్రాంతాలుగా పేరుపొందిన ఆరావళి పర్వతశ్రేణిలో మైనింగ్ కు సంబంధించి ఇటీవల కేంద్ర ప్రభుత్వం కొత్త నిర్వచనాన్ని ప్రతిపాదించింది. దీనిని వ్యతిరేకిస్తూ చాలామంది పర్యావరణ ప్రేమికులు సుప్రీంకోర్టు దాకా వెళ్లారు. ఈ కేసును విచారించిన సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్పించింది. దీనికి సంబంధించి గత నెల 20న కీలకమైన తీర్పును వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వం నిర్వచించిన విధానం ప్రకారం ఈ పర్వత శ్రేణులు విస్తరించి ఉన్న ప్రాంతాలలో స్థానికంగా ఉన్న భూమట్టం నుంచి 100 మీటర్లు (328 అడుగులు) లేదా అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న ప్రాంతాలను మాత్రమే ఆరావళి పర్వతాలుగా పేర్కొంటారు. ఇక్కడ మైనింగ్ చేయడం దాదాపుగా నిషేధం. 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తున ప్రాంతాన్ని ఆరావళి పర్వతశ్రేణిగా గుర్తించరు. ఈ ప్రాంతాలలో మైనింగ్ చేయడానికి అవకాశం ఉంటుంది. అయితే ఈ నిబంధన పై దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తం అయింది.. చివరికి ప్రధానమంత్రి సొంత రాష్ట్రమైన గుజరాత్ లో కూడా ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ పర్వత శ్రేణిలలో దాదాపు 91 శాతం పర్వతాలు 100 మీటర్ల కంటే తక్కువ ఎత్తులోనే ఉన్నాయి. అందువల్లే పర్యావరణవేత్తలు ఆందోళనకు దిగారు. ఇక్కడ తవ్వకాలు గనక జరిగితే ఆ పర్వతాలు మొత్తం నామరూపాలు లేకుండా పోతాయని పర్యావరణవేత్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యమం అంతకంతకూ విస్తరిస్తున్న నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. వెంటనే ఆ నిబంధనను వెనక్కి తీసుకుంది. అంతేకాదు, మైనింగ్ పై పూర్తిస్థాయిలో నిషేధం విధిస్తున్నట్టు ప్రకటించింది.

# ఇండియాలో కొత్తగా
# 3 విమానయాన సంస్థలు...

**న్యూఢిల్లీ, డిసెంబర్ 26:** ఇండిగో సంస్థ చేసిన నిర్వాకం వల్ల దేశంలో ఇబ్బందికరమైన వాతావరణం ఏర్పడింది. దేశంలోని అన్ని విమానాశ్రయాలలో ప్రయాణికులు గంటల తరబడి పడికాపులు కాయాల్సి వచ్చింది. దీంతో భారత్ పరువు పోయింది. ఫలితంగా భారత ప్రభుత్వం తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంది. ప్రతిపక్షాల అయితే కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టాయి. ఒకానొక దశలో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆరోపణలు ఎదుర్కోవాల్సి వచ్చిందిఇండిగో సంస్థ ఇచ్చిన షాక్ నుంచి కేంద్ర ప్రభుత్వం త్వరగానే మేల్కొంది. నేపథ్యంలో దేశంలో మరో రెండు విమాన సంస్థలకు పౌర విమానయాన శాఖ అనుమతులు ఇచ్చింది. అల్ హింద్ ఎయిర్, ఫ్లై ఎక్స్ ప్రెస్ సంస్థలకు కేంద్రం అనుమతి ఇచ్చింది. పౌర విమానయాన శాఖ నుంచి ఈ సంస్థలకు నిరభ్యంతర పత్రాలు కూడా మంజూరయ్యాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మరో సంస్థ శంక్ ఎయిర్ అనే సంస్థకు కూడా ఇప్పటికే కేంద్రం నిరంతర పత్రం ఇచ్చింది. వచ్చేయడాల నుంచి ఆ సంస్థ కార్యకలాపాలు మొదలు



పెట్టనుంది. ఇటీవల దేశీయ ఇండిగో సంస్థలో సంక్షోభం ఏర్పడింది. దీంతో దేశవ్యాప్తంగా కొద్ది రోజులపాటు విమాన సర్వీసులు నిలిచిపోయాయి. దీంతో అనేకమంది ప్రయాణికులు విమానాశ్రయాలలో చిక్కుకుపోయారు. ఈ వ్యవహారంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పార్లమెంట్లో సుదీర్ఘంగా ప్రసంగించారు. విమానయాన రంగంలో ఏ సంస్థ పూర్తి స్థాయిలో ఆధిపత్యం కొనసాగించడానికి తాను ఆస్కారం ఇవ్వడం లేదని.. ఇంకా చాలా సంస్థలను ఈ రంగంలోకి ఆహ్వానిస్తున్నట్టు ప్రకటించారు. అంతేకాదు కొత్త సంస్థలు కార్యకలాపాలు సాగించడానికి ఇదే అనుకూలమైన సందర్భం అని ఆయన పేర్కొన్నారు. ఇక మన దేశంలోని విమానయాన రంగంలో ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలు 90% వాటా కలిగి ఉన్నాయి. ఇందులో ఇండిగో కే 65% వాటా ఉండడం విశేషం. కేంద్రం తీసుకొచ్చిన నిబంధనల నేపథ్యంలో ఇండిగో సంస్థ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సర్వీసులను అప్పటికప్పుడు రద్దు చేసింది. కొన్ని సర్వీస్లను దారి మళ్ళించింది. దీంతో దేశవ్యాప్తంగా అనేక విమానాశ్రయాలలో ప్రయాణికులు నరకం చూశారు. సర్వీసులు నిలిచిపోవడంతో ప్రయాణికులు విమానాశ్రయాలకే పరిమితం కావలసి వచ్చింది. ఈ పరిణామం నేపథ్యంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్ర నిర్ణయం పట్ల ప్రయాణికులనుంచి సానుకూల స్పందన వ్యక్తం అవుతుంది. ఈ నిర్ణయం ఎప్పుడో తీసుకొని ఉంటే బాగుండేదని ప్రయాణికులు పేర్కొంటున్నారు.

# సవాళ్లు, ప్రతి సవాళ్లు...

- మొదటి పేజీ తరువాయి

దాని కంటే మెరుగైన ఫలితాలు రావడంతో..ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో ఇంకా సత్తా చాటొచ్చన్న నమ్మకం పెరిగింది.కేసీఆర్ చేసిన కామెంట్స్ అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం మధ్య డైలాగ్‌వార్‌కు దారితీశాయి. బీఆర్ఎస్, కేసీఆర్ చరిత్ర ఇక ముగిసిన కథే అంటున్నారు సీఎం రేవంత్. తాను రాజకీయాల్లో ఉన్నంతకాలం కేసీఆర్ కుటుంబం అధికారంలోకి రాదని, రానివ్వబోనని కొడంగల్ సాక్షిగా శపథం చేశారు. 2029 ఎన్నికల్లో 119 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే 80 సీట్లు, 153 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే 100కుపైగా సీట్లు గెలుచుకుంటాం..ఇది తన సవాల్ రాసిపెట్టుకోండి అంటూ గర్జించారు రేవంత్.అందుకు అనుగుణంగానే కేసీఆర్‌తో పాటు గులాబీ పార్టీ నేతల దూకుడుకు బ్రేకులు వేసేలా పథకం రచిస్తున్నారన్న చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ పాలనలో స్కామ్‌లు జరిగాయంటూ కేసులు, విచారణలను స్పీడప్ చేస్తోంది కాంగ్రెస్ సర్కార్. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ ఆఫీసర్లు కేసీఆర్ సహా కేటీఆర్, హరీశ్‌రావులకు నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. రెండేళ్ల తర్వాత జనంలోకి వచ్చేందుకు రెడీ అవుతున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఇది ఇబ్బందికరంగా




మారే అవకాశం ఉందన్న టాక్ వినిపిస్తోంది.కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించిన కేసీఆర్‌కు.. సీఎం రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ కేసుతో బ్రేకులు వేయబోతున్నారన్న చర్చ సాగుతోంది. అంతే కాకుండా ఈ నెల 29 నుంచి ప్రారంభవుతున్న అసెంబ్లీ సమావేశాల్లో నదీజలాలు, ప్రాజెక్టుల అంశం ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. కృష్ణా జలాలపై బీఆర్ఎస్ ప్రభుత్వం ఏపీతో కుదుర్చుకున్న ఒప్పందం తెలంగాణకు శాపంగా మారిందని చెప్పేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్, ఫార్ములా ఈ కారు రేస్ వంటి అంశాలను సభలో ప్రస్తావనకు తెచ్చేందుకు రేవంత్ సర్కార్ ప్లాన్ చేస్తోందట.కేసీఆర్‌కు నోటీసులు కొత్త కాదని, కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగిపోవడంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు హాజరై డీటేయిల్డ్‌గా సమాధానం ఇచ్చిన విషయాన్ని మర్చిపోవద్దంటున్నారు బీఆర్ఎస్ నేతలు. ఒకవేళ ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇస్తే ఆయన విచారణకు హాజరవుతారా లేదా అన్న అంశంపై ఇంకా స్పష్టత లేదంటున్నాయి పార్టీ వర్గాలు. ఫార్ములా ఈ కారు రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రెండుసార్లు ఏసీబీ విచారణకు హాజరయ్యారు.కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి ఇవ్వడంతో అరెస్ట్ తప్పదన్న ప్రచారం జరుగుతోంది. ఇదంతా రాజకీయ కక్ష సాధింపు చర్య అన్నది కారు పార్టీ నేతల వాదన. కేసులు విచారణలు తమను చికాకు పెడుతున్నాయన్న అసహనం బీఆర్ఎస్ వర్గాల్లో కనిపిస్తోంది. కొత్త సంవత్సరంలో ప్రజల్లోకి వెళ్లాలనుకున్న గులాబీ దళపతి కేసీఆర్ దూకుడుకు..బ్రేకులు వేసేందుకు రేవంత్ పక్కా స్కెచ్ రెడీ చేశారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. రేవంత్ గేమ్‌కు కేసీఆర్ దగ్గరున్న ప్లాన్ ఏంటో చూడాలి మరి.

# వరుస కష్టాలతో గులాబీలు...

- మొదటి పేజీ తరువాయి

అధికార పార్టీకి అస్త్రాలను అందిస్తుంది. ఇలాంటి ఎన్నో తలనొప్పులు ఉన్న టైమ్‌లో మరోసారి ఫోన్ ట్యాపింగ్ కేసు తెరపైకి రావడం ఆసక్తిరేపుతోందిఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు విచారణను స్పీడప్ చేశారు. ఫోన్ ట్యాపింగ్‌కు అనుమతులిచ్చే రివ్యూ కమిటీలోని ఉన్నతాధికారులు,




మాజీ ఇంటెలిజెన్స్ అధికారులను ఇప్పటికే ప్రశ్నించి వారి వాంగ్మూలాన్ని సిట్ అధికారులు నమోదు చేశారు. దీంతో ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి హరీశ్ రావుకు నోటీసులు ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది. అసెంబ్లీ సమావేశాల తర్వాత సిట్ నోటీసులు జారీ చేసి ఆ తర్వాత విచారణకు పిలిచే ఛాన్స్ ఉందని అంటున్నారు. దీంతో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీకి మరోసారి ఉలిక్కిపడేలా చేస్తోంది.ఇప్పటికే పదుల సంఖ్యలో సమస్యలతో డైలమాలో ఉన్న గులాబీ పార్టీకి ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ కేసు, నోటీసులు అంటూ జరుగుతున్న ప్రచారంతో మరింత ఆందోళనకు గురవుతోందట. ఇలా వరుస కేసులు, విచారణలతో పాటు పార్టీలో అంతర్గతంగా నెలకొన్న పరిస్థితుల పట్ల బీఆర్ఎస్ లీడర్లు, క్యాడర్ నైరాశ్యంలో కూరుకుపోతున్నారన్న చర్చ జరుగుతోంది. పైకి ఇవన్నీ కామనే అని కీలక నేతలు చెబుతున్నా.. ఎప్పుడు ఏం జరుగుతుందోనని పార్టీ కార్యకర్తలు మాత్రం కంగారు పడుతున్నారన్న టాక్ వినిపిస్తోంది.

# అవినీతిలో అగ్రస్థానం రెవెన్యూ,ఇరిగేషన్ లదే...

- మొదటి పేజీ తరువాయి

ఇప్పటివరకు తెలంగాణ వ్యాప్తంగా ఏసీబీ అధికారులు 220 కంటే ఎక్కువ కేసులు నమోదు చేశారు. ఇది గత ఏడాదితో పోలిస్తే భారీ పెరుగుదల.ఈ కేసులలో భాగంగా దాదాపు 150 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులను అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. పట్టుబడిన కేసులలో అధిక శాతం లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయినవే. 2024లో మొత్తం 152 కేసులు నమోదు కాగా.. ఈ ఏడాది ఆ సంఖ్య ఇప్పటికే 220 దాటిపోయింది. అంటే దాదాపు 100 కేసులు అదనంగా నమోదయ్యాయి.ఈ ఏడాది దాడులలో కొన్ని శాఖలకు చెందిన అధికారులు అక్రమ సంపాదనలో రికార్డులు సృష్టించారు. నీటి పారుదల శాఖ, రెవెన్యూ విభాగాల్లో అత్యధికంగా లంచం కేసులు వెలుగుచూశాయి. భూముల వ్యవహారాలు, ప్రాజెక్టుల బిల్లుల క్లియరెన్స్ కోసం సామాన్యులను వేధించిన అధికారులు ఏసీబీ వలలో చిక్కారు. ఇటీవల రవాణా శాఖలో జరిగిన సోదాలు



రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. ఒకే అధికారి వద్ద వందల కోట్ల అక్రమాస్తులు బయటపడటం అధికారులనే విస్మయానికి గురిచేసింది. కేవలం లంచం మాత్రమే కాకుండా.. అక్రమంగా కోట్లు కూడబెట్టిన 17 మంది పైగా ఉన్నతాధికారులపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు నమోదయ్యాయి. వీరి నుండి కేజీల కొద్దీ బంగారం, భారీగా నగదు, స్థిర ఆస్తులను ఏసీబీ సీజ్ చేసింది.అవినీతి రహిత తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం ఏసీబీకి పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. ఫిర్యాదులను స్వీకరించడానికి వాట్సాప్,టోల్ ఫ్రీ నంబర్లను అధికారులు అందుబాటులోకి తెచ్చారు. దీనివల్ల బాధితులు భయం లేకుండా ముందుకు వస్తున్నారు. లంచగొండి అధికారులను అరెస్ట్ చేయడమే కాకుండా.. వారిని సర్వీసు నుండి తొలగించేలా.. వారి ఆస్తులను జప్తు చేసేలా చట్టపరమైన చర్యలను వేగవంతం చేశారు.ఏదైనా ప్రభుత్వ పని కోసం అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీని సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు. లంచం ఇవ్వడం కూడా నేరమేనని.. అందుకే వ్యవస్థను ప్రక్షాళన చేయడంలో ప్రజలు సహకరించాలని కోరుతున్నారు. ఏసీబీ చేపట్టిన ఈ మెరుపు దాడులతో ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాల్లోని అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

# కొత్త సంవత్సరం.. కొత్త కిక్కు...

- మొదటి పేజీ తరువాయి

కల్తీ మద్యాన్ని నిలువ చేశారని స్థానికులు అనుకుంటున్నారు.




**బెల్ట్ షాపులకు మద్యం తరలింపు....**

న్యూ ఇయర్ వేడుకలకు చుట్టు పక్కన ఉన్న పల్లెలకు సుందిళ్ల, జనగామ, ఎలకలపల్లి గేటు, పెద్దంపేట్ గ్రామాలకు బెల్ట్ షాపులకు కల్తీ మద్యం భారీ మొత్తంలో ఇప్పటికే సరఫరా చేశారని స్థానికులు చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా న్యూ ఇయర్ వేడుకల్లో బెల్ట్ షాపులో యజమానులు అధిక ధరలకు అమ్మడానికి సిద్ధంగా ఉన్నారని గ్రామాల ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పటి నుండే చుట్టుపక్క గ్రామాల్లో న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా గల్లీకో ఒక బెల్ట్ షాపులు ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయని స్థానికులు చర్చించుకుంటున్నారు.

**బ్రాండెడ్ మద్యం లొ చీప్ లిక్కర్...**

బ్రాండెడ్ మద్యంలొ చీప్ లిక్కర్ కలపడానికి పక్క రాష్ట్రాల నుండి నైపుణ్యం గల వ్యక్తులను తీసుకువచ్చారని స్థానికులు అనుకుంటున్నారు. అధిక ధరలు పలికే మద్యం బాటిలలో చీప్ లిక్కర్ కలిపి మద్యం వ్యాపారస్తులు విచ్చలవిడిగా వ్యాపారం కొనసాగించే అవకాశాలు ఉన్నాయని స్థానికులు అనుకుంటున్నారు. గోదావరిఖనిలోని మద్యం ప్రియుల ఆరోగ్యాలతో చెలగాటమాడమే కాకుండా మద్యం వ్యాపారస్తులకు ధనార్ధన ప్రధానమని స్థానికులు అనుకుంటున్నారు.

**మామూళ్ల మత్తులో ఎక్సైంజ్ అధికారులు...**

గోదావరిఖని ప్రాంతంలో కల్తీ మద్యం జోరుగా జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం ఏంటని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు. సంబంధిత అధికారులకు మద్యం వ్యాపారస్తుల నుండి భారీగా మామూలు ముడుతున్నాయని మద్యం ప్రియులు అనుకుంటున్నారు. ఏది ఏమైనా గోదావరిఖని ప్రాంతంలో మద్యం వ్యాపారస్తులు భారీగా కల్తీ మద్యం కొనసాగిస్తున్న వ్యాపారస్తులపై తగిన చర్యలు తీసుకొని మద్యం ప్రియుల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం సంబంధిత అధికారులకు ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

**పోలీసులకు పట్టు పడితే జైలే!**

న్యూ ఇయర్ వేడుకల్లో మద్యం ప్రియులు అధికంగా మద్యం తాగి రోడ్లపైనా కనబడితే పోలీసులకు పట్టు పడితే జైలుకు వెళ్లడం తప్పదని పోలీస్ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇది ఇలా ఉంటే తెలంగాణ ప్రభుత్వం న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా మద్యం **దుకాణాలు రాత్రి 12 గంటల వరకు**

అమ్మకాలు కొనసాగించవచ్చని అధికారులు చెబుతున్నారు. మద్యం ప్రియులకు మద్యం తాగుమనేది వారే మద్యం తాగితే జైలుకెళ్లేది వారే అనడం విడ్డూరంగా ఉందని స్థానికులు అనుకుంటున్నారు. ఏది ఏమైనా న్యూ ఇయర్ వేడుకలు సంతోషంగా జరగాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొత్త సంవత్సరం వేడుకలు జరుపుకోవాలని స్థానికులు అంటున్నారు.

# సెలవుల్లో ఉద్యోగులు...

- మొదటి పేజీ తరువాయి

ఇదే తీరు కనిపిస్తున్నది. అక్కడ ఉండే కీలకమైన కార్యదర్శులు ఆఫీసుకు ఎప్పుడు వస్తారో? ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి నెలకొంది. సీఎంతో బ్రీఫింగ్ ఉన్న సమయంలో వాళ్లు ఎలాగూ ప్రజలకు అందుబాటులో ఉండరు. కానీ మిగతా సమయాల్లో, సీఎం జిల్లాల పర్యటనకు వెళ్లిన టైమ్‌లోనూ వాళ్లు చాంబర్లలో ఉంటలేరు. ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఓఎస్డీ శ్రీనివాసులు మినహా మిగతా సెక్రటరీలు ఉన్నారా?లేరా? అన్నది తెలియడం లేదు. అసలు వీరు ఎవరిని కలుస్తున్నారు? ఎక్కడ ఉంటున్నారు? అన్నది అంతుచిక్కడం లేదు. ఐఏఎస్ అధికారులే



ఉంటలేరని సాకుగా చూపిస్తూ అదనపు సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు, అసిస్టెంట్ సెక్రటరీల నుంచి మొదలుకొని సెక్షన్ ఆఫీసర్లు, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల వరకు అందరూ ఇదే బాటలో పయనిస్తున్నారు. సెక్రటేరియెట్ లెక్కనే జిల్లా, మండల కార్యాలయాల్లోనూ పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా వ్యవసాయం, రెవెన్యూ, పంచాయతీ రాజ్ వంటి కీలక శాఖల అధికారులు ఉదయం 11 గంటలు దాటినా కార్యాలయాలకు రావడం లేదు. వచ్చినా కాసేపటికే మీటింగ్ ఉందంటూ బయటకు వెళ్లిపోతున్నారు. సామాన్య ప్రజలు ఎక్కువగా వెళ్లేది మండల కార్యాలయాలకే. కానీ అక్కడ పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీసుల్లో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పండుగ వచ్చిందంటే చాలు.. ఈ కార్యాలయాల్లో సగం మంది సిబ్బంది సెలవు పెట్టకుండానే డుమ్మా కొడుతున్నారు. దీంతో కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం, భూసమస్యల పరిష్కారం, ఇతరత్రా పనుల మీద వచ్చే జిల్లా, మండల కేంద్రాలకు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సాధారణ పనిదినాల్లో సైతం అధికారులు, ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదు. ఉదయం 10:30 గంటలకు కార్యాలయాల్లో ఉండాల్సిన సిబ్బంది.. మధ్యాహ్నం 12 గంటల వరకు కూడా రావడం లేదు. తీరా 12 గంటలకు ఆఫీసులకు చేరుకున్నా, గంట సేపు కూడా పని చేయకుండానే లంచ్ బ్రేక్ పేరుతో బయటకు వెళ్లిపోతున్నారు. తిరిగి సీట్లలోకి వచ్చేసరికి మధ్యాహ్నం 3 గంటలు దాటుతోంది. మళ్లీ సాయంత్రం 4 గంటలు అయిందంటే చాలు, బ్యాగులు సర్దుకుని ఇళ్లకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఇక ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండో శనివారం మాత్రమే సెలవు. కానీ వారాంతం వచ్చిందంటే చాలు యంత్రాంగం మొత్తం రిలాక్స్ మూడ్‌లోకి వెళ్లిపోతున్నారు. శుక్రవారం సాయంత్రం నుంచే సొంత పనుల మీద, ఊర్ల ప్రయాణాల మీద దృష్టి సారించే అధికారులు.. శనివారం కార్యాలయాల్లో సంతకం పెట్టి వెళ్లిపోతున్నారు. మధ్యాహ్నం తర్వాత ఏ ప్రభుత్వ ఆఫీసులో చూసినా పట్టుమని పదిమంది ఉద్యోగులు కూడా కనిపించని దుస్థితి నెలకొంది.

# మెగా జీహెచ్ఎంసీకి తుదిరూపు ఖరారు

- మొదటి పేజీ తరువాయి

ప్రకటించారు. విస్తరిత జీహెచ్ఎంసీ పరిధిలో పరిపాలనా సౌలభ్యం కోసం అధికారాల వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతమున్న జోన్లు, సర్కిళ్లను రెట్టింపు చేశారు. గతంలో జీహెచ్ఎంసీలో ఆరు జోన్లు ఉండగా.. విస్తరణ నేపథ్యంలో ప్రస్తుతం 12కు పెంచారు. గతంలో 30 సర్కిళ్లు ఉండగా, విస్తరిత జీహెచ్ఎంసీ పరిధిలో 60 సర్కిళ్లుగా అధికారులు నిర్ణయించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) విస్తరణ ప్రక్రియ ఎట్టకేలకు ముగిసింది. అధికార తర్జన భర్జనలు, స్థానికుల అభ్యంతరాలు నడుమ చివరికి జీహెచ్ఎంసీ తుదిరూపునకు వచ్చింది. వాటికి జోనల్ ఆఫీసులను, సర్కిళ్లు కార్యాలయాలను కూడా ఖరారు చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. పెరిగిన జోన్లు, సర్కిళ్లు, సంబంధిత కార్యాలయాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్ణయించాల్సి ఉన్నది. ఈ తుది పునర్విభజనకు సంబంధించి గెజిట్ విడుదల కావాల్సి ఉన్నది.

**300 డివిజన్లు** గతంలో 150 డివిజన్లకు 30 సర్కిళ్లు ఉండగా, ప్రస్తుతం 300 డివిజన్లకు 60 సర్కిళ్లు చేశారు. శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, చార్మినార్, ఎల్‌బీనగర్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ జోన్లు ఉండగా, ప్రస్తుతం వాటిని కొనసాగిస్తూ అదనంగా కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, ఉప్పల్, శంషాబాద్, గోల్కొండ, రాజేంద్రనగర్ జోన్లుగా నిర్ణయించారు. గతంలో ఉన్న శేరిలింగంపల్లిజోన్ మొత్తం మారిపోయింది. కేవలం మియాపూర్, శేరిలింగంపల్లి, పటాన్‌చెరు సర్కిల్‌ను మాత్రమే చేర్చారు. విలీనమైన అమీన్‌పూర్, నార్సింగిలను చేర్చారు. జీహెచ్ఎంసీ విస్తరిస్తూ నిర్ణయించిన తర్వాత తుక్కుగూడ ప్రాంతవాసులు తమను చార్మినార్ జోన్‌లో చేర్చవద్దని, ఇలా వివిధ ప్రాంతాలవాసులు ఆందోళనకు దిగారు. అయితే ఆయా ప్రాంతాలవాసులకు అనువైన ప్రాంతాలను ఎంపిక చేశారు. తుక్కుగూడవాసులను శంషాబాద్ జోన్ పరిధిలోకి తెచ్చారు.

# రేవంత్ రెడ్డిని భీమవరం బుల్లోడు అనాలా

- మొదటి పేజీ తరువాయి

చూసుకోవాలంటూ ఆయన భార్య గీతమ్మకు సూచించారు. ఏనుగు లాంటి కేసీఆర్‌ను తిడుతున్నారు.. చావు కోరుకుంటున్నారన్నారు. కోటి మంది మహిళలకు జనవరి ఒకటి నుంచి నెలకు రూ. 2,500 ఇస్తామని శపథం చేయాలంటూ రేవంత్ రెడ్డిని కేటీఆర్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎన్నికల వేళ హామీ ఇచ్చినట్లు తులం బంగారం ఇస్తామని శపథం చేయాలన్నారు. బీఆర్ఎస్‌కు అండగా నిలుస్తున్న హైదరాబాద్ వాసులకు పాదాభివందనం చేసినా తప్పులేదని పేర్కొన్నారు. నిజమైన మార్పు గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో ప్రారంభమైందని సంతోషం వ్యక్తం చేశారు. రెవెన్యూ మంత్రి కొడుకు భూములు కబ్జా చేస్తుంటే కేసు పెట్టిన పోలీసు అధికారిని లూప్ లైన్లో పెట్టారని విమర్శించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పేరు గాంధీ... చేసేవి మాత్రం గాడ్సే పనులు, భూకబ్జాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో చేరి బీఆర్ఎస్‌లోనే ఉన్నామని చెబుతున్నారని చెప్పారు. స్పీకర్ కళ్లు ఉండి చూడలేని ధృతరాష్ట్రునిలా తయారయ్యారని వ్యంగ్యంగా అన్నారు. ఎన్నికలకు భయపడి పది మంది ఎమ్మెల్యేలు దిక్కుమాలిన రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బయటకు రావాలంటూ కాంగ్రెస్ నేతలు అంటున్నారన్నారు. కేసీఆర్ ఒక్క మీటింగ్, ప్రెస్ మీట్ పెడితేనే ముచ్చెమటలు పట్టాయి.. చలిజ్వరం వచ్చిందంటూ కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ రెడ్డి గుండె ఆగి చస్తారని స్పష్టం చేశారు. తన తండ్రిని తిడుతున్నందుకు తనకు చాలా కోపంగా ఉందన్నారు. తాను గుంటూరులో చదివితే తప్పేమిటని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి లాగా చదువు లేకుండా తిరగలేదన్నారు. తాను ఆంధ్రాలో చదివితే తప్పు అట కానీ ఆయన ఆంధ్రా అల్లుడిని తెచ్చుకున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మరి రేవంత్ రెడ్డిని భీమవరం బుల్లోడు అనాలా? అంటూ ప్రశ్నించారు. అమెరికాలో ఎవరి పని వారు చేసుకోవాలి.. తాను చేసుకుంటే తప్పా? అని పేర్కొన్నారు. ఆయనలా తాను దొంగ పనులు చేయలేదని తెలిపారు. రేవంత్ రెడ్డికి ఏమీ తెలియదన్నారు. తాను తన తండ్రి పేరు చెప్పుకుంటే తప్పేమిటి? తెలంగాణ తెచ్చిన మొనగాని పేరు చెప్పుకుంటే తప్పా? అని కేటీఆర్ ప్రశ్నించారు.

# బరాబర్ నా తండ్రి పేరు చెప్పుకుంటాను...

**హైదరాబాద్, డిసెంబర్ 26:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి వాడుతున్న భాష, ఆయన రాజకీయ ప్రయాణం , పాలనపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. శేరిలింగంపల్లికి చెందిన కొంత మంది నేతలు పార్టీలో చేరిన సందర్భంగా తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడారు. పేగులు మెడలో వేసుకోవడం, గుడ్లు పీకి గోటీలాడటం వంటి మాటలు ఒక ముఖ్యమంత్రికి తగునా అని ప్రశ్నించారు. తనకు కూడా ఉర్దూ, హిందీ, తెలుగు, ఇంగ్లీషులో పొల్లు పోకుండా తిట్టడం వచ్చని, కానీ ముఖ్యమంత్రి కుర్చీకి ఉన్న గౌరవాన్ని బట్టి సంయమనం పాటిస్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ సాధించిన నాయకుడు, తన తండ్రి అయిన కేసీఆర్‌ను తిడితే ఒక కొడుకుగా ఆవేశం రావడం సహజమని, రేవంత్ తీరు చూస్తే ఎడమ కాలి చెప్పుతో కొట్టాలనిపిస్తుందని, కానీ ప్రజాస్వామ్యంపై గౌరవంతో ఆగుతున్నామని మండిపడ్డారు.గతంలో రేవంత్ రోడ్ల మీద పెయింటింగ్స్ వేసుకునేవాడని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఏ వ్యక్తి అయినా కష్టపడి పైకి రావడం తప్పులేదని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం దొంగ పనులు, లంగా పనులు చేసి, ఓటుకు నోటు కేసులో బ్యాగులు మోస్తూ దొరికిపోయి జైలుకు వెళ్లారని విమర్శించారు. ఢిల్లీ పెద్దలకు పైసలు ఇచ్చి ముఖ్యమంత్రి పదవి తెచ్చుకున్నారని ఆరోపించారు. సీఎం పదవిలో ఉన్న వ్యక్తికి సంతోషం ఉండాలి కానీ, ప్రజలకు ఇచ్చిన హామీల గురించి అడిగితే ఏడుపు మొహం పెట్టి ఎదురుదాడి చేయడం విడ్డూరంగా ఉందన్నారు.అసెంబ్లీకి రావాలంటూ కేసీఆర్‌కు రేవంత్ సవాల్ విసరడంపై కేటీఆర్ స్పందిచారు. కేసీఆర్ గారు బయటకు వచ్చి కేవలం ఒక ప్రెస్ మీట్ పెడితేనే ముఖ్యమంత్రికి ముచ్చెమటలు పట్టి చలిజ్వరం వచ్చింది. ఇక ఆయన అసెంబ్లీకి వస్తే రేవంత్ రెడ్డికి గుండె ఆగి చస్తాడు అని ఘాటుగా వ్యాఖ్యానించారు. కనకపు సింహాసనంపై శునకాన్ని కూర్చోబెట్టినట్లుగా నేడు తెలంగాణ పరిస్థితి తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి తీరు మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తన విద్యాభ్యాసంపై రేవంత్ చేసిన విమర్శలను కూడా కేటీఆర్ తిప్పికొట్టారు. తాను గుంటూరులో ఇంటర్ చదివితే రేవంత్ కు ఎందుకు నొప్పని, తాను ప్రపంచమంతా చదువుకున్నానని చెప్పారు. తాను ఆంధ్రాలో చదివితే తప్పని అంటున్న రేవంత్, ఆంధ్రా నుంచి అల్లుణ్ణి తెచ్చుకోవచ్చు కానీ తప్పులేదా అని ప్రశ్నించారు. రేవంత్‌ను ఇకపై చిట్టి నాయుడు అనడమే కాకుండా భీమవరం బుల్లోడు అని పిలవాలన్నారు.

# శ్రీధర్ బాబు కృషితో పెంచికలపేట రోడ్డుకు మహర్దశ



**కమాన్ పూర్:**శ్రీధర్ బాబు కృషితోనే పెంచికలపేట ఎఫ్సిఐ కమాన్ పూర్ రోడ్డుకు మహర్దశ వచ్చిందని పెంచికలపేట కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం శుక్రవారం నిర్వహించారు.కమాన్ పూర్ శ్రీపాద రావు విగ్రహం నుండి పెంచికల్ పేట్ %డ% ఎఫ్ సి ఐ గేట్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం గురించి నిధులు రూ.9.90 కోట్ల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులను మంజూరు చేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి పెంచికల్ పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ తరుపున పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పెంచికల్ పేట్ గ్రామ ఉప సర్పంచ్ చొప్పరి శేఖర్, అనవేన వేణు దత్త ముదిరాజ్, మాజీ ఎంపీటీసీలింగాల రాజయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్ లింగాల కుమార్ యాదవ్,యూత్ కాంగ్రెస్ కమాన్ పూర్ మండల్ ప్రధాన కార్యదర్శి ఇరుగురాల రాజు, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రాజేందర్ యాదవ్,2వ వార్డు మెంబెర్ దొంతుల అఖిల్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సాగర్ల కొమురయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనవేన భూమయ్య, ఐలవేణి మల్లేష్, పల్లె కనుకయ్య, కర్రీ నవీన్, ఇటవేన అన్వేష్,అనవేన స్వామి,పిడుగు మల్లయ్య, వంగళ సంతోష్,కుంభం రవి, డబ్బేట రాజు,కుమ్మరి సాయి, రామిళ్ల మొగిలి,అనవేన ఓదెలు, కలవేన ప్రశాంత్, గడ్డం ధనుంజయ్ లు పాల్గొన్నారు గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మెరిట్ కోటాలో సీఎం అయిన రేవంత్ రెడ్డి: చామల కుమార్ రెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 26:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుద్ధి, జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి మెరిట్ కోటాలో సీఎం అయ్యారన్నారు. నువ్వు మేనేజ్‌మెంట్ కోటాలో రాజకీయాల్లోకి వచ్చావంటూ కేటిఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అదే కోటాలో వచ్చి సిరిసిల్ల ఎమ్మెల్యే అయి.. మంత్రి అయ్యావంటూ వ్యంగ్యంగా అన్నారు.రేవంత్ రెడ్డి ఇండిపెండెంట్‌గా జడ్పీటీసీ, ఎమ్మెల్యేగా గెలిచారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా గెలిచి.. ప్రస్తుతం సీఎం అయ్యారని వివరించారు. మెరిట్ కోటా,పేమెంట్ కోటా, మేనేజ్‌మెంట్ కోటా ఎవరిదో తెలంగాణ ప్రజలకు తెలుసునన్నారు. పీసీసీ అధ్యక్షుడుగా రేవంత్ రెడ్డి అయిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. ఎప్పుడు అధికారం తమకే ఉంటుందని బీఆర్ఎస్ హయాంలో నియంత పాలన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**బీఆర్ఎస్‌కు గుండు సున్నా..**

2023 అసెంబ్లీ ఎన్నికల్లో మిమ్మల్ని రేవంత్ రెడ్డి ఓడించి ఇంటికి పంపారని చెప్పారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి చేతిలో మీకు ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి ఛాలెంజ్ స్వీకరించాలంటూ కేటీఆర్‌ను ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఐరెన్ లెగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని అభివర్ణించారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి గుండు సున్నా వచ్చిందని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో తాను ఏదో పొడిచానని చెప్పుకున్న కేటీఆర్‌ను కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు ఓడగొట్టారని గుర్తు చేశారు.

**పిచ్చి ఆలోచనలు మానుకోవాలి కేటీఆర్..**

పిచ్చి ఆలోచనలు మానుకోవాలంటూ కేటిఆర్‌కు ఆయన హితవు పలికారు. నిర్మాణత్మక ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషించాలంటూ బిఆర్ఎస్ నేతలకు సూచించారు. కేసీఆర్‌ను అసెంబ్లీకి తీసుకుని రావాలంటూ కేటీఆర్‌కు తెలిపారు. కేసీఆర్ అసెంబ్లీకి రాకపోతే ప్రధాన ప్రతిపక్ష నేత హోదాను కేటీఆర్ తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. తద్వారా ప్రభుత్వానికి సలహాలు,సూచనలు ఇవ్వాలని కేటీఆర్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచించారు.తాను బూతులు మాట్లాడతానంటూ కేటీఆర్ అంటున్నారన్నారు. కట్టే, కొట్టే, తెచ్చే అనేది మీ కుటుంబానికి వర్తిస్తుందంటూ కేటీఆర్‌కు తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణ ప్రజలను మీరు వంచించ లేదా? అని కేటిఆర్‌ను సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్ ఉద్యమకారుడి అవతారం ఎత్తి, పిట్ట కథలు కట్టి, సీఎం పదవిని అధికారాన్ని చేపట్టి.. రాష్ట్రాన్ని అప్పుల చేసి మీ కుటుంబానికి సంపద తెచ్చారని విమర్శించారు.

**హైడ్రా వల్ల నగర ప్రజలు సంతోషం**

హైడ్రా చేస్తున్న పనుల పట్ల హైదరాబాద్ నగర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో నాలాలను కబ్జాలు చేసి ఇళ్ళు నిర్మించారని.. దాంతో వానాకాలం వస్తే ఇళ్లనీ మునిగి ప్రజలకు ఆస్తి నష్టం వాటిల్లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో కాలనీలు, పార్కులను కబ్జాలు చేసి దండుపాళ్యం ముఠాలా దోచుకున్నారని మండిపడ్డారు. మీరు కబ్జాలు చేసి దోచుకున్న వాటిని హైడ్రా కూల్చివేస్తుందని హెచ్చరించారు.ప్రజల కోసం హైడ్రా కూల్చివేతలు చేపడుతోందని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇళ్ళు ప్రజలకు ఇచ్చారా..? అని కేటీఆర్‌ను ఈ సందర్భంగా ఆయన నిలదీశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం అంటే నగదు ఇవ్వడం కాదని.. మహిళలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఇవ్వడం ద్వారా కోటి మంది మహిళలు కోటీశ్వరులు అవుతారని కేటీఆర్‌కు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సోదాహరణగా వివరించారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి ఎంపీ ఆర్.కృష్ణయ్య లేఖ



**హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న ఎంపిటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను బీసీలకు 42శాతం రిజర్వేషన్లతోనే నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డికి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య గురువారం లేఖ రాశారు. ఇందుకు సంబంధించిన వివరాలను బీసీ భవన్‌లో ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చేసిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో అమలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఇటీవల జరిగిన సర్పంచి ఎన్నికల్లో ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసిందన్నారు. రాబోయే ఎంపిటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు చేసిన తర్వాత నిర్వహించాలని కోరారు. అలా చేయకుండా ఎన్నికలకు వెళితే జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరఫున పెద్దఎత్తున బీసీ ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డిసి ప్రకారం స్థానిక సంస్థలలోని బీసీ రిజర్వేషన్ పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. బీసీలకు ఇచ్చిన హామీని సీఎం అమలు చేసి మాట నిలుపుకోవాలని, లేనిపక్షంలో బీసీల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు.. సంక్షేమ పథకాలు

# 37 వేల మందికి కట్..

**హైదరాబాద్, డిసెంబర్ 26:**తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసేందుకు సిద్ధమైంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అనర్హులను గుర్తించి తొలగించే దిశగా చర్యలు చేపట్టాలని నిర్ణయించింది.ముఖ్యంగా పేదలకు ఉద్దేశించిన పథకాల్లో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు కూడా లబ్ధిదారులుగా మారిన విషయం ఉన్నతాధికారుల పరిశీలనలో బయటపడింది. అర్హత లేని వారిని గుర్తించి లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది.ఇదే క్రమంలో మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముందని రేవంత్ సర్కార్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పేదలకు అందించే పథకాల్లో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు కూడా లబ్ధిదారులుగా ఉన్నట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. దీంతో వారిని గుర్తించి లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది..ప్రభుత్వ ఖజానా నుంచి ప్రతి నెలా జీతాలు తీసుకుంటున్న కొంతమంది ఉద్యోగులు నిరుపే దలకు అందాల్సిన పింఛన్లు, ఇండ్లు, చివరకు ఉపాధి హామీ కూలీ డబ్బులను కూడా పొందుతున్నట్టు అధికారిక లెక్కల్లో తేలింది. దీనికి సంబంధించి ప్రభుత్వం రూపొందించిన నివేదిక ప్రకారం.. దాదాపు 37 వేల మందికి పైగా ఉద్యోగులు వివిధ పథకాల్లో లబ్ది పొందుతున్నట్టు బయటపడింది. వీరిలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందితో పాటు రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఉన్నారు. ఈ జాబితాలో చిరుద్యోగులే కాదు.. ఉన్నత స్థాయి ఉద్యోగులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, వీరి పేర్లు లబ్దిదారుల జాబితాలోకి ఎలా వచ్చాయనేది ఇప్పుడు చర్చనీయాం శంగా మారింది.ప్రభుత్వం పేదలకోసం అందిస్తున్న పథకాల్లో ఏఏ పథకంలో ఎంతమంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు.. వారిలో ఎంతమంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, ఎంత మంది రెగ్యులర్ ఉద్యోగులు ఉన్నారనే వివరాలను ఉన్నతాధికారులు ఇప్పటికే సేకరించారు. ఆ డేటా ఆధారంగా ఉన్నతాధికారులు ప్రభుత్వానికి స్పష్టమైన సిఫార్సులు చేశారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్, మినిమమ్ టైమ్ స్కేల్, స్టేట్ స్కల్ కింద జీతాలు తీసుకుంటున్న రెగ్యులర్ ఉద్యోగులకు, టైమ్ స్కేల్ ఉద్యోగులకు.. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను తక్షణమే నిలిపివేయాలని నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. వీరు



నిబంధనల ప్రకారం అనర్హులని తేల్చిచెప్పారు.పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లు(47), ఎస్‌జీటీ అండ్ టీజీటీలు (71), పబ్లిక్ హెల్త్ మేనేజర్లు, లెక్చరర్లు, చివరకు సివిల్ అసిస్టెంట్ సర్జన్లు(5), జ్యుడీషియల్ మెజిస్ట్రేట్లు కూడా జాబితాలో ఉండడం గమనార్హం. వీరి పేర్లు లబ్ధిదారుల జాబితాలోకి ఎలా వచ్చాయనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ఉద్యోగులందరి ఆధార్ డేటా తీసుకున్న ప్రభుత్వం.. వాటిని ప్రభుత్వ పథకాలతో సరిపోల్చింది. దీంతో ఈ లెక్కలు బయటపడ్డాయి. ఇంకొన్ని స్కీములలో కూడా ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారని సెక్రటేరియెట్ వర్గాలు చెప్తున్నాయి. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'చేయూత' పథకంలోనే అత్యధికంగా ఉద్యోగులు లబ్ధి పొందుతున్నారు. అధికారుల నివేదిక ప్రకారం.. ఈ ఒక్క పథకంలోనే ఏకంగా 15,704 మంది ఉద్యోగుల వివరాలు లబ్ధిదారుల జాబితాతో సరిపోలాయి. వీరిలో అత్యధికంగా 8,273 మంది గౌరవ వేతనం తీసుకుంటున్న చిరుద్యోగులు ఉండగా, 3,202 మంది అవుట్‌సోర్సింగ్ సిబ్బంది, 2,939 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉన్నారు. విచిత్రమేమిటంటే.. ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయి జీతాలు తీసుకునే స్టేట్ స్కేల్ రెగ్యులర్ ఉద్యోగులు 478 మంది, గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఉద్యోగులు 338 మంది కూడా ఈ పథకం కింద డబ్బులు తీసుకుంటున్నట్టు తేలింది. ఇందులో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, జూనియర్ లెక్చరర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల వంటి అనేక రకాల ఉద్యోగులు ఉన్నారు. గ్రామాల్లో పనులు దొరక్క ఇబ్బంది పడే కూలీల కోసం ఉద్దేశించిన ఉపాధి హామీ పథకంలోనూ11,210 మంది ప్రభుత్వ ఉద్యోగులు లబ్ధి పొందుతున్నట్టు గుర్తించారు. ఇందులో సింహభాగం 7,077 మంది గౌరవ వేతనం తీసుకునే సిబ్బంది ఉన్నారు. అలాగే 2,214 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, 1,124 మంది అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఉపాధి హామీ డబ్బులు పొందుతున్నారు. ఆశ్చర్యకరంగా.. 351 మంది రెగ్యులర్ ఉద్యోగులు కూడా ఉపాధి హామీ కూలీ డబ్బులు తీసుకున్నవారి జాబితాలో ఉండటం విస్మయానికి గురిచేస్తోంది. ఇందిరమ్మ ఇండ్ల పథకంలోనూ ఉద్యోగులు భారీగానే లబ్ధి పొందారు. మొత్తం 9,135 మంది ఉద్యోగులు ఇండ్లు పొందినట్టు లేదా మంజూరు చేయించుకున్నట్టు డేటాలో తేలింది. వీరిలో 5,177 మంది హానరోరియం సిబ్బంది కాగా, 2,256 మంది కాంట్రాక్ట్, 1,371 మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారు. ఇక 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకం కింద 1,444 మంది ఉద్యోగులు లబ్ధి పొందుతుండగా, వారిలోనూ హానరోరియం (954), కాంట్రాక్ట్(328) సిబ్బందే అధికంగా ఉన్నారు. డేటా ఆధారంగా ఉన్నతాధికారులు ప్రభుత్వానికి స్పష్టమైన సిఫార్సులు చేశారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్, మినిమమ్ టైమ్ స్కేల్, స్టేట్ స్కేల్ కింద జీతాలు తీసుకుంటున్న రెగ్యులర్ ఉద్యోగులకు, టైమ్ స్కేల్ ఉద్యోగులకు.. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను "తక్షణమే నిలిపివేయాలి" అని నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. వీరు నిబంధనల ప్రకారం అనర్హులని తేల్చిచెప్పారు. అయితే కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సర్వీసులు, డైలీ వేజ్, హానరోరియం (గౌరవ వేతనం) తీసుకునే సిబ్బంది విషయంలో ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉందని అధికారులు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ ఆదాయ పరిమితి ఆధారంగా ఇస్తున్నందున.. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను కూడా అనర్హులుగా పరిగణించాలా? లేదా? అనే అంశంపై ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకోనుంది. ఒకవేళ సర్కారు కఠిన నిర్ణయం తీసుకుంటే మాత్రం.. దాదాపు 37 వేల మంది ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలన్నీ నిలిచిపోనున్నాయి

# ల్యాబ్ టెక్నిషియన్ల పోస్టులలో నకిలీలు

**హైదరాబాద్, డిసెంబర్ 26:**తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు చేపట్టిన ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతోంది. ముఖ్యంగా ఫేక్ ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్ల ద్వారా అనర్హులు వెయిటేజీ మార్కులు పొంది, అర్హులైన అభ్యర్థుల అవకాశాలను దెబ్బతీశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కి.. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ప్రభుత్వ ఉద్యోగాలను కొల్లగొట్టే ప్రయత్నం జరుగుతోందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతేడాది సెప్టెంబర్ 11న 1,284 ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్-2 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. మొత్తం 100 మార్కులలో 80 మార్కులు రాత పరీక్షకు.. మిగిలిన 20 మార్కులు ప్రభుత్వ సర్వీసులో ఉన్న వారికి వెయిటేజీగా కేటాయించారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేసే వారికి ప్రతి ఆరు నెలలకు 2.5 పాయింట్లు, ఇతర ప్రాంతాల్లో పనిచేసే వారికి 2 పాయింట్ల చొప్పున గరిష్టంగా 20 పాయింట్లు ఇస్తారు. అభ్యర్థి గతంలో ఖచ్చితంగా 'ల్యాబ్ టెక్నీషియన్' హోదాలోనే ప్రభుత్వ ఆస్పత్రులు లేదా



విభాగాల్లో పనిచేసి ఉండాలి. వేరే ఇతర హోదాల్లో పనిచేసిన వారికి ఈ వెయిటేజీ వర్తించదు.ఈ నెల 20 నుండి 22 వరకు జరిగిన కౌన్సెలింగ్ ప్రక్రియలో అసలు అక్రమాలు బయటపడ్డాయి. ఏడు జోన్ల పరిధిలో (చార్మినార్, జోగులాంబ, యాదాద్రి, రాజన్న, భద్రాద్రి, బాసర, కాళేశ్వరం) అభ్యర్థుల జాబితాను పరిశీలించిన బాధితులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలల్లో పనిచేసే కాంట్రాక్టు లెక్చరర్లు, ఆర్టీపీసీఆర్ సైంటిస్టులు, టీ-హబ్ మేనేజర్లు, ల్యాబ్ అటెండెంట్లు సైతం ల్యాబ్ టెక్నీషియన్లుగా తప్పుడు సర్వీస్ సర్టిఫికెట్లు సృష్టించినట్లు ఆరోపణలు వస్తున్నాయి.నోటిఫికేషన్‌లో సూచించిన ఫార్మాట్‌లో ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాల్సిన బాధ్యత ఉన్నత అధికారులదే. అయితే.. క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించకుండానే కొందరు అధికారులు ఈ ఫేక్ సర్టిఫికెట్లను జారీ చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.కోవిడ్ సమయంలో తాత్కాలికంగా పనిచేసిన వారు కూడా నిబంధనలకు విరుద్ధంగా సర్వీస్ మార్కులు పొందినట్లు అభ్యర్థులు ఆధారాలతో సహా నియామక బోర్డుకు ఫిర్యాదు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, వెంటనే జాబితాను ప్రక్షాళన చేసి అర్హులకు మాత్రమే నియామక పత్రాలు అందజేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.

# 6.5 కోట్లతో అంతర్జాతీయ స్థాయి అథ్లెటిక్ ట్రాక్...

**కరీంనగర్, డిసెంబర్ 26:**ఉత్తర తెలంగాణ క్రీడాకారుల చిరకాల స్వప్నం నెరవేరనుంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చొరవతో జమ్మికుంటలో రూ. 6.5 కోట్లతో అత్యాధునిక సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ ఏర్పాటుకు కేంద్రం అనుమతులు మంజూరు చేసింది. 'ఖేలో ఇండియా' పథకం కింద నిర్మించనున్న ఈ ట్రాక్, గ్రామీణ క్రీడాకారులకు ప్రపంచ స్థాయి శిక్షణ అవకాశాలను అందించి, ఉత్తర తెలంగాణను క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దనుందిఉత్తర తెలంగాణలోని క్రీడాకారుల చిరకాల స్వప్నం నెరవేరబోతోంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవ, కేంద్ర ప్రభుత్వ సానుకూల నిర్ణయంతో కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో అత్యాధునిక సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయి ఛాంపియన్లుగా తీర్చిదిద్దాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పంలో భాగంగా.. 'ఖేలో ఇండియా' పథకం కింద ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం పరిపాలనా పరమైన అనుమతులు మంజూరు చేసింది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కోసం కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ రూ. 6.5 కోట్లు కేటాయిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఈ అధునాతన ట్రాక్‌ను నిర్మించనున్నారు. వరల్డ్ అథ్లెటిక్స్ నిర్దేశించిన అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 400 మీటర్ల పొడవు, 4 లైన్లతో ఈ సింథటిక్ ట్రాక్ రూపుదిద్దుకోనుంది. సాధారణంగా మట్టి ట్రాక్‌లపై శిక్షణ పొందే గ్రామీణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు వెళ్లినప్పుడు అక్కడి సింథటిక్ ట్రాక్‌ల స్వభావాన్ని అర్థం చేసుకోలేక ఇబ్బంది పడుతుంటారు. ఇప్పుడు జమ్మికుంటలోనే ఇటువంటి సౌకర్యం అందుబాటులోకి రావడం వల్ల, క్రీడాకారులు తమ సొంత ప్రాంతంలోనే ప్రపంచ స్థాయి



ప్రమాణాలతో శిక్షణ పొందే అవకాశం లభిస్తుంది.ఈ ప్రాజెక్టు కేవలం జమ్మికుంటకే పరిమితం కాకుండా కరీంనగర్, హన్మకొండ, జగిత్యాల మరియు పెద్దపల్లి జిల్లాల సరిహద్దుల్లోని వేలాది మంది క్రీడాకారులకు వరం కానుంది. సింథటిక్ ట్రాక్‌తో పాటు లాంగ్ జంప్, హై జంప్ వంటి ఇతర అథ్లెటిక్స్ క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కూడా ఇక్కడ అభివృద్ధి చేసే అవకాశం ఉంది. ఈ ట్రాక్ నిర్మాణంపై బండి సంజయ్ హర్షం వ్యక్తం చేస్తూ, ఈ నిధులను సద్వినియోగం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు.కేంద్ర ప్రభుత్వ 'ఖేలో ఇండియా' పథకం ఉద్దేశ్యం క్రీడలను అట్టడుగు స్థాయికి తీసుకెళ్లడం. జమ్మికుంట వంటి ప్రాంతంలో ఇలాంటి ప్రాజెక్టు రావడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యం వెలుగులోకి వస్తుంది. త్వరలోనే ఈ ట్రాక్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి, ఏడాది లోపే క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ ఆధునిక ట్రాక్ అందుబాటులోకి వస్తే, ఉత్తర తెలంగాణ భవిష్యత్తులో దేశానికి మేటి అథ్లెట్లను అందించే క్రీడా కేంద్రంగా అవతరించడం ఖాయం.

# చెప్పు దెబ్బలు తిన్న కాంగ్రెస్ నేత....

**కామారెడ్డి:**కామారెడ్డి జిల్లా బాన్సువాడలో కాంగ్రెస్ నాయకుడి అరాచకం బయట పడింది. కాంగ్రెస్ నాయకుడు ఏనుగు రవీందర్ రెడ్డి ప్రధాన అనుచరుడు దేవేందర్ రెడ్డి ఒక వివాహితను నెల రోజులుగా లైంగికంగా వేధిస్తున్నాడు. దేవేందర్ రెడ్డి టార్చర్ను భరించలేక బాధితురాలు తన భర్తకు ఫిర్యాదు చేసింది. బాన్సువాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మహిళను వేధిస్తుండగా భర్త రెడ్ హ్యాండగా పట్టుకున్నాడు. ఆసుపత్రి నుండి నడిరోడ్డుపై చెప్పులతో కొడుతూ పోలీసులకు అప్పగించాడు. దీంతో పంచాయితీ బాన్సువాడ పోలీస్ స్టేషన్కు చేరింది. రంగంలోకి దిగిన కాంగ్రెస్ నేతలు బాధితురాలిని, ఆమె భర్తని బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నారు.

# కేవీపికాలనీలో కార్డెన్ సెర్చ్

**- 40వాహనాలు, 2 ఆటోలు సీజ్**

**- రౌడీషీటర్లకు ఎస్పీ వకుల్ జిందిల్ స్ట్రాంగ్ వార్నింగ్**

**గుంటూరు:**నగరంపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని కేవీపీ కాలనీలో శుక్రవారం వెస్ట్ డీఎస్పీ అరవింద్ బాబు నేతృత్వంలో కార్డెన్ సెర్చ్ జరిగింది. 500 గృహాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించి సరైన ధృవీకరణపత్రాలు లేని 40 ద్విచక్రవాహనాలు, 2 ఆటోలు సీజ్ చేశారు. ఎస్పీ వకుల్ జిందాల్ పాల్గొని రౌడీషీటర్లు, గంజాయి కారణంగా ఇబ్బందులు కలుగుతున్నాయా ? అని అడిగి తెలుసుకున్నారు. రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, లేని పక్షంలో చర్యలు తప్పవన్నారు. ఏ సమాచారం ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. నగరంపాలెం సీఐ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు పార్టీ నాయకుల ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి...

**సందర్భంగా ఘనంగా శత జయంతి ఉత్సవాలు**

**గ్రామ గ్రామాన శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించండి**

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి పిలుపు**

**రంగారెడ్డి జిల్లా స్కై న్యూ, డిసెంబర్ 26:-** రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల నియోజవర్గంలో సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి చేవెళ్ల మండల కేంద్రంలోని భూ పోరాట కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది మొయినాబాద్ మండల కేంద్రంలో, తోల్కట్ట కేతిరెడ్డిపల్లి గ్రామాలలో సిపిఐ జండాలతో ఆవిష్కరించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చేవెళ్ల మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే. రామస్వామి హాజరై సిపిఐ జండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా సిపిఐ పార్టీ తరఫున గెలిచిన వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. ప్రభు లింగం సిపిఐ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి మాట్లాడుతూ 100 సంవత్సరాల సుదీర్ఘమైన పోరాటమైన ఘనత సిపిఐదని ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి పార్టీ ఎర్రజెండా అని భూమి కోసం భక్తి కోసం నిరంతరం బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాటం చేసి పార్టీ ఎర్రజెండా అని వారు కొనియాడారు చేవెళ్ల నియోజవర్గం లోని మైనా బాద్ చేవెళ్ల షాబాద్ మండలాలలో ఘనంగా జెండాలు సిపిఐ నాయకులు ఆవిష్కరించారు జనవరి 18 న జరిగే శతాబ్ది ఉత్సవాలు ముగింపు సదస్సు ఖమ్మం పట్టణంలో భారీ బహిరంగ సభ జరుగుతుందని ఈ బహిరంగ సభకు దేశవ్యాప్తంగా ఉన్న సిపిఐ వామపక్ష నాయకులు కార్యకర్తలు దాదాపు 5 లక్షల మందితో పెద్ద బహిరంగ సభ ఉంటుందని ఈ బహిరంగ సభకు 40 దేశాల ప్రతినిధులు వస్తున్నారని ఈ కార్యక్రమానికి జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు పాల్గొంటారని వారు తెలియజేశారు ఈ సందర్భంలో మరో ముఖ్య అతిథులు ఎం ప్రభు లింగం సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలు ఇచ్చిన వాగ్దానాలు అమలుపరచాలని ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కేంద్రప్రభుత్వం కార్మికులకు ఇస్తున్న లేబర్ కోడ్ లను పరిశీలించాలని కనీస వేతనాలు ఇవ్వాలని



గ్రామ గ్రామాల్లో సిపిఐ పార్టీ బలోపేతం చేయాలని వారి సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో బి కే ఎం జిల్లా అధ్యక్షుడు జే.అంజయ్య రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గీతా కార్మికుల నాయకుడు ఎం సుధాకర్ గౌడ్ ఇన్సాప్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ వెంకటయ్య షాబాద్ మండల కార్యదర్శి పాలమాకుల శ్రీశైలం మాజీ కార్యదర్శి నక్క జంగయ్య సిపిఐ నాయకుడు షాబాద్ నరసయ్య యాదగిరి పెంటయ్య అంజిరెడ్డి వెంకటయ్య యాదమ్మ లలిత సుగుణమ్మ శంకర్పల్లి మండలం మహిళా సంఘం నాయకులను రాములమ్మ తదితరులు పాల్గొన్నారు

# దేశ స్వాతంత్ర పోరాటంలో సిపిఐ పాత్ర కీలకం...

**అలరించిన సిపిఐ కవత్**

**ఆకట్టుకున్న ప్రజానాట్యమండలి గేయాలు**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 26( స్కై న్యూస్)** 1926 డిసెంబర్ 26న బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేసి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనేందుకు సిపిఐ ఏర్పడిందని దేశభక్తి పేదరిక నిర్మూలన లక్ష్యాలతో నాటి నుండి నేటి వరకు పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ అన్నారు శుక్రవారం పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి పార్టీ జెండాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన సిపిఐ నాయకుల కార్యకర్తల కవాత్ ఆకట్టుకుంది. ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన గేయాలు డప్పు దరువులు చూపరులను ఆకట్టుకున్నాయి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం బాల నరసింహ మాట్లాడుతూ వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వంద మీటర్ల జెండాతో ముఖ్య నాయకులు ర్యాలీ నిర్వహించడం జరిగిందని వివరించారు. అసమానతలు లేని దోపిడీ లేని సమాజ స్థాపన కోసం ఏర్పడిన సిపిఐ 100 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న లేకున్నా పేద ప్రజల ప్రక్షాళ పోరాడిందని వివరించారు. సిపిఐ తర్వాత ఏర్పడిన అనేక పార్టీలు నేడు కనుమరుగయ్యాయని కమ్యూనిస్టు పార్టీ దేశభక్తిని సంతరించుకొని నిర్వహించిన పోరాటాల వల్ల పేద ప్రజల్లో చెరగని ముద్ర వేసుకుందని కొనియాడారు. అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి నిర్వహించిన పోరాటాలను తట్టుకోలేని పాలకులు స్వాతంత్ర ఉద్యమంలో పార్టీని నిషేధించిన అనేకమంది ఉరికంబాలను ఎక్కి ప్రాణాలను త్యాగం చేసి దేశానికి స్వాతంత్రం




తీసుకురావడం జరిగిందని తెలిపారు. సిపిఐ నిర్వహించిన పోరాటాల వల్ల నేడు ప్రజలలో ప్రశ్నించే తత్వం పెరిగిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో కూడా ఎన్నో పోరాటాలు నిర్వహించనున్నట్లు వివరించారు. శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జనవరి 18న ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించే ముగింపు బహిరంగ సభను విజయవంతం చేసేందుకు జిల్లా నుండి లక్షలాదిమంది తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆనంద్ జి కేశవులు గౌడ్ యేసయ్య వార్ల వెంకటయ్య చంద్రమౌళి తోపాటు సిపిఐ అనుబంధ సంఘాల అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఈనెల 27న ప్రభుత్వ పెన్షనర్ల సమావేశం

**జోగులాంబ గద్వాల, డిసెంబర్ 26 (స్కై న్యూస్):**జోగులాంబ గద్వాల జిల్లా పెన్షనర్స్ అందరికి మనవి ఈ నెల అంటే 27 నాడు మన సంఘ భవనము నందు పెన్షనర్స్ దినోత్సవం జరుపుకోవాలని నిర్ణహించడము జరిగినదనీ అధ్యక్షులు లక్ష్మీరెడ్డి ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఇట్టి పెన్షనర్స్ దినోత్సవంనకు మన స్థానిక శాసనసభ్యులు గౌరవనీయులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి , ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ మేనేజర్, యూనియన్ బ్యాంకు మేనేజర్ గాంధీ చౌక్ బ్రాంచ్, డిటిఓ జోగులాంబ గద్వాల గారు విచేయుచున్నారు. కావున జోగులాంబ గద్వాల జిల్లా అందరు పెన్షనర్స్ (సర్వీస్ /ఫ్యామిలీ )సకాలంలో విచ్చేసి కార్యక్రమంను జయ ప్రదము చేయగలరని మనవి సమయం ఉదయం 10-00 గంటలకు ప్రారంభం అవుతుంది. స్థలం :పెన్షనర్స్ భవనము, ఓల్డ్ హౌసింగ్ బోర్డు కాలనీ, జోగులాంబ గద్వాల.

## కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాదికి ఘన సన్మానం



**నారాయణపేట డిసెంబర్ 26: (స్కైన్యూస్)** కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా నియమితులైన నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందు నామాజీ ని బిజెపి నాయ కులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా బిజెపి అద్యక్షు డు సత్య యాదవ్,జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,జిల్లా కార్యదర్శి సుజాత కృష్ణ,మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ సత్య రఘు పాల్,పట్టణ బిజెపి అధ్యక్షు డు పోషల్ వినోద్,నాయకులు మిర్చి వెంకటయ్య,శ్యామ్ సుందర్ గౌడ్ ,గోపాల్ యాదవ్,నక్క సత్యనారా యణ,పాండు,హన్మత్ రావు,కృష్ణ,బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ధార్మిక చైతన్యం...





**ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 26 (స్కై న్యూస్)** ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టడం ద్వారా సమాజంలో ధార్మిక చైతన్యం శాంతి మరియు ప్రజల ఐక్యతను పెంపొందిస్తాయని ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి అన్నారు శనివారం జిల్లా కేంద్రంలోని సీతారామస్వామి ఆలయ ప్రాంగణంలో యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవ ప్రచార రథాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ హితం కోసం అనేక సంవత్సరాలుగా సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించే విధంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వాటి ద్వారా క్రమశిక్షణ సమాజం పట్ల అవగాహన పెంపొందుతుందని అన్నారు. నేడు నిర్వహించే కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు గ్రామ గ్రామం నుండి ప్రజలు తండోపతండాలుగా తరలిరావాలని కోరారు. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించే కళ్యాణం అంగరంగ వైభవంగా ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కనులారా తిలకించి లక్ష్మీనరసింహస్వామి కరుణాకటాక్షాలు పొందాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా పారిశుద్ధం తాగునీటి సమస్య భద్రతా సమస్యపై అధికారులతో చర్చించారు ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాస్ తో పాటు మాజీ కౌన్సిలర్ బాదం సునీత నరేందర్ 9 వ వార్డు ఇన్చార్జ్ మిడిదొడ్డి సురేష్ వ్యాపార వర్తక సంఘం నాయకులు అఖిల్ సుదర్శన్ మాజీ కౌన్సిలర్ లు జక్కా రాజ్ కుమార్ రెడ్డి కావలి శ్రీను ప్రచార రథం నిర్వాహకులు వేద పండితులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 26( స్కై న్యూస్)** పశు వైద్య సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నట్టల నివారణ మందులను పంపిణీ చేసేందుకు నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారులు డాక్టర్ కల్పన డాక్టర్ అశోక్ కోరారు శుక్రవారం మునిసిపాలిటీ పరిధిలోని ఎండబెట్ల గ్రామంలో మండల పరిధిలోని బొందలపల్లి గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరాలను వారు ప్రారంభించారు ఈ సందర్భంగా 8004 గొర్రెలకు మరియు773 మేకలకు ఉచితంగా మందులను పంపిణీ



చేయడం జరిగిందని వివరించారు. నక్కల నివారణ మందులను వేయడం ద్వారా జీవాలలో అంతర పరాన్న జీవులు నిర్మూలించబడి జీవాల యొక్క బరువు పెరగడంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ఉత్పాదకత పెంచేందుకు ప్రతి రైతు తమ జీవాలకు నట్టల నివారణ మందులను వేయించాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రజాప్రతినిధులు పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## క్రీడలు మానసిక శారీరక దేదత్వాన్ని పెంచుతాయి....

**కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందు నామాజీ**




**నారాయణపేట డిసెంబర్ 26: (స్కైన్యూస్)** క్రీడలు మానసిక,శారీరక దర్ఢత్వాన్ని పెంచుతాయని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్,జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ ఎస్ ఎస్ కే సమాజ్ సి ఎం సి సభ్యుడు నందు నామాజీ అన్నారు.శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్ ఎస్ కే సమాజ్ ఆధ్వర్యంలో 5వ దూల్ పెట్ ప్రైమరీ లీగ్ క్రికెట్ టోర్నీ ఆయనతో పాటు సమాజ్ పెద్దలు నారాయణరావు నగరి,నాగురావు కమలాపూర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా నందు నామాజి మాట్లాడుతు క్రీడలు నిత్య జీవితంలో భాగం కావాలని అన్నారు.క్రీడలతో మనిషి జీవితం ఆహ్లాదంగా వుంటుందని మానసిక ప్రశాంతత,శరీర దారుఢ్యం సమకూరుతాయని అన్నారు.పోటీలో ఒకే జట్టు విజయం సాధిస్తుందని ఒడినవారు కుంగి పోకుండా గెలుపు కోసం పట్టుదలతో కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ కే సమాజ్ ఎంప్లాయిస్ అద్యక్షుడు లక్ష్మన్,విద్యార్థి విభాగం అధికారులు సత్యనారాయణ,నిర్వాహకులు ప్రవీణ్ నామాజి,నారాయణరావు,చేతన్,అర్జున్,హన్మంతు రావు,గోపాల్ రావు, ఐ టి ఐ కాలేజీ ప్రిన్సిపాల్ తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెన్నకేశవస్వామి గుడిలో అయ్యప్ప పూజ...



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 26 (స్కై న్యూస్):** కాప్రా సర్కిల్ పరిధిలోని చెన్నకేశవస్వామి దేవాలయంలో ఘనంగా అయ్యప్ప పడిపూజ నిర్వహించడం జరిగిందని మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యక్షులు విట్టల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ కమిటీ సభ్యులు కలిసి పెద్ద ఎత్తున పడిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈ పూజ కార్యక్రమానికి మహిళలు స్థానిక నాయకులు పెద్ద ఎత్తున హాజరై ఆతిథ్యం స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ పజ్జూరీ పావని మణిపాల్ రెడ్డి హాజరు అయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా పాజ్జురి పావని మణిపాల్ రెడ్డి మాట్లాడుతూ కాప్రాలో అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆమె దేవుని కోరారన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు స్థానిక మహిళలు పెద్ద ఎత్తున హాజరైనారు.

## ఆలయ అర్చకుని పై దాడి చేసిన నిందుతున్ని వెంటనే అరెస్ట్ చెయ్యాలి...



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 26( స్కై న్యూస్):**పాలెం అభయ ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు ఖానాపురం సురేష్ శర్మ పై అకారణంగా దాడి చేసిన వెంకటేశ్వర రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్య క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు వక్కలంక శ్రీనివాస్ డిమాండ్ చేశారుఆలయ స్థలదాత కుటుంబ సభ్యుడు వెంకటేశ్వరరెడ్డిచే దాడికి గురైన సురేష్ శర్మను శుక్రవారం పరామర్శించడానికి పాలెం గ్రామానికి విచ్చేసిన సమాఖ్య ప్రతినిధులు బోర్పట్ల విరాట్ స్వరూపాచార్యులు,రాయప్రోలు సుబ్రహ్మణ్యం ఒక ప్రకటన చేస్తూ గురువారం జరిగిన హేయమైన సంఘటనకు వెంటనే స్పందించి విచారణ చేపట్టి కేసు నమోదు చేసిన నాగర్ కర్నూల్ %ఋూ% శ్రీనివాస్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలియచేసారు.సురేష శర్మపై దాడి చేసిన నిందితున్ని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్ర స్థాయిలో నిరసన చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ కార్యదర్శి దుర్గి శ్రీకాంత్, వావిలాల రాజశేఖరశర్మ, అరవిందు శర్మ, మురళీధర్ రావు, రాజశేఖర్ శర్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర నూతన చట్టాల పై పునరాలోచన చేసి సవరించాలి

**సీఐటీయూ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో నిరసన**




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26 (స్కై న్యూస్):** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలు ఎంజీఎన్ఆర్ఈజీఏ, నూతన విద్యుత్ చట్టం, నాలుగు లేబర్ కోడ్స్, శాంతి ఒప్పందం వంటి ప్రజా వ్యతిరేక చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీఐటీయూ కాప్రా సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.సీఐటీయూ కాప్రా సర్కిల్ కమిటీ కన్వీనర్ పి. గణేష్ నేతృత్వంలో కమలానగర్ సీఐటీయూ కార్యాలయం నుంచి ఈసీఐఎల్ ఎక్స్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం ఈసీఐఎల్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పి. గణేష్ మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ పూర్తిగా కార్మిక వ్యతిరేకమని, వీటి వల్ల ఉపాధి అవకాశాలు తగ్గి 12 గంటల పనిగంటలు విధించే ప్రమాదం ఉందన్నారు. అలాగే ఎంజీఎన్ఆర్ఈజీఏ నూతన విధానం వల్ల గ్రామీణ కార్మికులకు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.మేడ్చల్ జిల్లా సీఐటీయూ మాజీ అధ్యక్షుడు కోమటి రవి మాట్లాడుతూ నూతన విద్యుత్ చట్టం ద్వారా ఉచిత విద్యుత్తును రద్దు చేసి విద్యుత్తు రంగాన్ని ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. శాంతి ఒప్పందం వల్ల అణు విద్యుత్తు రంగంలో ప్రజా భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బీవీ సత్యనారాయణ, ఉన్నికృష్ణ, వెంకట్, మణికంఠ, సంతోష్, షరీఫ్, సఫియా, శ్రీనివాస్, శ్రీనివాసరావు, దుర్గయ్య, శివన్నారాయణ, యాదగిరిరావు, కొండల్ రెడ్డి, రవిశంకర్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జీ.ఓ 252 ను సవరించాలని డిమాండ్ చేస్తూ చలో కలెక్టరేట్...

**కలెక్టరెట్ ముందు ఆందోళన. కల్లోజి శ్రీనివాస్**




**కొత్తగూడెం డిసెంబర్ 26 (స్కై న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జీ.ఓ 252 ను సవరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 27 అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ కార్యాలయాల ముందు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు అధ్వర్యంలో ధర్నా నిర్వహించాలని రాష్ట్ర పిలుపులో భాగంగా 27 న చలో కలెక్టరేట్ కు జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం జీఓ ను సవరించాలని తాము కోరుకుంటున్నామని, ఒకవేళ తాత్సారం చేస్తే రాజ్యాంగం కల్పించిన హక్కుగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ప్రకటించారు. శనివారం జరిగే కలెక్టరేట్ ముందు ఆందోళన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు, డెస్క్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్ లు, ఫోటో గ్రాఫర్ లు పాల్గొని విజయవంతం చేయాలనీ జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ కోరారు.

## గద్వాల జిల్లాల్లో 11శాతం తగ్గిన క్రైమ్ రేట్

**సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి**
**శాంతి భద్రతల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు**
**వార్షిక మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు**




**జోగులాంబ గద్వాల, డిసెంబర్ 26(స్కై న్యూస్):**గద్వాల జిల్లాలో గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది క్రైమ్ రేట్ తగిందని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు తెలిపారు. సైబర్ నేరాలను తగ్గించేందుకు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వ హించిన వార్షిక మీడియా సమావేశంలో 2025 సంవత్సరానికి సంబంధించిన జిల్లా పోలీస్ వార్షిక నివేదికను ఆయన విడుదల చేశారు. నేరాల నియంత్రణ, ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీస్ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటోందన్నారు. 2024 సంవత్సరంతో పోలిస్తే 2025లో (నవంబర్ వరకు) జిల్లాలో నేరాలు 11 శాతం తగ్గాయని వెల్లడించారు. 2024లో ఇదే కాలానికి మొత్తం 2703 కేసులు నమోదు కాగా, 2025లో ఇప్ప టివరకు 2410 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఈ విధంగా మొత్తం 11శాతం కేసులు తగాయిని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శంకర్, డీఎస్పీ వై.మొగయలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు లైసెన్స్ రిజిస్ట్రేషన్ మేళా..

**నారాయణపేట డిసెంబర్ 26:( స్కైన్యూస్)**నారాయణపేట జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకుల (ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు) కోసం ఎఫ్ఎస్ఎస్ఏఐ, లైసెన్స్, రిజిస్ట్రేషన్ మేళా ఈనెల 27 నిర్వహించ నున్నట్లు నారాయణపేట జిల్లా ఆహార తనిఖీ అధికారి వి. మౌనిక తెలిపారు.ఈ మేళా నారాయణపేట జిల్లా,సింగారం చౌరస్తా, జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం నందు, ఉదయం 11.00 గంటల నుంచి నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రతా కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహిం చబడుతోందనీ తెలిపారు.ఆహార వ్యాపార నిర్వాహ కులు ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకొని ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు పొందడం లేదా రెన్యువల్ చేసుకోవాలని ఆమె సూచించారు. ఇతర వివరాల కొరకు మొబైల్ నంబర్ 7702718878 సంప్రదించాలని కోరారు.

## బేతేల్ గోస్పర్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 26 (స్కై న్యూస్):** మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలో క్రిస్టమస్ సందర్భంగా బేతల్ గోస్పెల్ చర్చ్ లో క్రిస్మస్ ఉత్సవాలు పాస్టర్ సురపనేని ప్రభు ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయని మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, ముఖ్యఅతిథిగా కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా వేణుగోపాల చారి మాట్లాడుతూ**

ఏసుక్రీస్తు జననం సర్వ మానవాళి పాపాలను కడగడానికి దేవుని రూపంలో జన్మించిన యేసుక్రీస్తు అని, సర్వ జీవులను కూడా ప్రేమతో చూడాలని అన్నారు ఆయన ఈ ప్రపంచానికే ఆదర్శం అని అన్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేట్ కొత్త రామారావు మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి తరపున, మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తరపున బిఆర్ఎస్ పార్టీ తరపున క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బేతల్ చర్చి పెద్దలు రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించినారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూరపనేని అనుప్, నాదెండ్ల భాస్కరరావు, శంకర్ రావు, మరియు వివిధ కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మొదట సారిగా వార్డు మెంబర్స్ ను సన్మానించిన ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్న చింతకుంట డిసెంబర్ 26 (స్కై న్యూస్):** చిన్న చింతకుంట మండల కేంద్రమునకు చెందిన మొదటిసారిగా వార్డ్ మెంబర్ లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే జి, మధుసూదన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే ఎస్ స్వర్ణ సుధాకర్ రెడ్డి. ఈ సందర్భంగా వార్డు మెంబర్స్ ను గూర్చి వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికులు,ప్రజల వేతనాలు పెరగకుండా అడ్డుకునే చర్యలు

**జోగులాంబ గద్వాల, డిసెంబర్ 26 (స్కై న్యూస్):** మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి,కేంద్రం తీసుకొచ్చిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిత మిషన్ పథకం వల్ల ప్రజలు, కార్మికుల వేతనాలు పెరగకుండా కేంద్రం అడ్డుకునే చర్యలకు పాల్పడుతున్నదని సీఐటీయు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఉప్పేర్ నరసింహ, వివి నరసింహ తెలిపారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో, అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలనే నిబంధన ఉండేదని, దీనివల్ల ధరలు పెరిగి ద్రవ్యోల్బణం ఏర్పడినప్పుడు కూలీలు వేతనాలు కూడా పెంచుకునే హక్కు ఉండేదని అన్నారు.కానీ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త పథకంలో అటువంటి హామీ ఏమీ లేదని అన్నారు. దేశంలో ఒకవైపు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే గ్రామీణ కూలీల వేతనాలు ఏ విదంగా తగ్గిస్తారని ప్రశ్నించారు.గతంలో




ఉన్న చట్టంలో 100 రోజులు నిర్విరామంగా పని నడిపే నిబంధన ఉండేదని కానీ కొత్త పథకంలో వ్యవసాయ సీజన్ లో 60 రోజుల పాటు పనిని బంద్ చేయాలనే నిబంధన తీసుకోచ్చారని, దీనివల్ల భూస్వాములకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన వేతనాల కంటే రాష్ట్రాలలో కూలీలకు ఎక్కువ వేతనాలు ఇవ్వవచ్చనే నిబంధన గతంలో ఉండేదని ఇప్పుడు దానిని రద్దు చేశారని విమర్శించారు. ఇప్పటికే ఉపాధికి ఆధార్ లింకు, కొలతలను బట్టి వేతనాలు, రెండు పూటలా హాజరు,కేవైసీ వంటి నిబంధనలు పెట్టి ప్రజలు, కార్మికులను ఉపాధికి దూరం చేసే ప్రయత్నం చేశారని, ఇప్పుడు వచ్చిన కొత్త పథకం ద్వారా పూర్తిగా బయోమెట్రిక్ జిపి ట్రాక్ ను చట్టబద్ధం చేసి చట్టాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వాల విధానాల వల్ల, వాతావరణ అననుకూల పరిస్థితుల వల్ల వ్యవసాయ సంక్షోభం ఏర్పడిందని, ఇటువంటి పరిస్థితులలో గ్రామీణ పేదలకు కొద్దో గొప్పో ఉపయోగపడే గ్రామీణ ఉపాధి చట్టాన్ని కూడా రద్దుచేసి పేదల కడుపు కొట్టవద్దని సూచించారు. కావున తక్షణమే గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి, పని దినాలను 200 రోజులకు పెంచి, కనీస వేతనం 600 రూపాయలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నరేష్, బాబన్న, రామకృష్ణ, మల్లేష్, వీరేష్, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

# అమరుల పోరాట స్ఫూర్తితో విరోచిత పోరాటాలు...







**సిపిఐ పోరాటాలతోనే ఎన్నో చట్టాలు ఆమలు**
**రాజకీయ పబ్బం కోసమే మతోన్మాదుల కుట్రలు**

**నాగర్ కర్నూల్ 26 (స్కైన్యూస్)** పేదరిక నిర్మూలన సమ సమాజ స్థాపన కోసం ఏర్పడిన సిపిఐ ఆధ్వర్యంలో 100 సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి ఎన్నో విజయాలు సాధించడం జరిగిందని అమరుల పోరాట స్ఫూర్తితో విరోచిత పోరాటాలకు నాయకులు కార్యకర్తలు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నరసింహ కోరారు శుక్రవారం సిపిఐ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సమీపంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కోసం 4800 మంది కమ్యూనిస్టులు తమ ప్రాణాలను త్యాగం చేశారని రజాకారులకు వ్యతిరేకంగా దేశ స్వాతంత్రానికి నిర్వహించిన పోరాటంలో కీలక పాత్ర పోషించారని వివరించారు. అమరుల స్ఫూర్తితో 100 సంవత్సరాలుగా కులాలకు మతాలకు అతీతంగా పేద బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిర్వహించిన పోరాటాలలో ఎన్నో విజయాలు సాధించడం జరిగిందని వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎన్నో పోరాటాలు నిర్వహించి చట్టాలను సాధించడం జరిగింది. వివరించారు. అధికారంలో ఉన్న లేకున్నా అవినీతి అక్రమాలపై నిర్వహించిన పోరాటాలతో పేద ప్రజలు కమ్యూనిస్టు పార్టీని ఆదరిస్తున్నారని గుర్తు చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం కోసం దేశభక్తి పేరుతో విచ్ఛిన్నకర శక్తులను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. వంద సంవత్సరాల సందర్భంగా జనవరి 18న ఖమ్మం జిల్లా కేంద్రంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు లక్షలాదిమంది నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని కోరారు అనంతరం ప్రజాకారులకు వ్యతిరేకంగా పోరాడిన కుటుంబ సభ్యులను సన్మానించారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు ఆనంద్ జి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఛాయాదేవి రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య కేశవులు గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రమౌళి విధేయుడు ఇందిరమ్మ సీనియర్ నాయకులు హుసేనయ్య రామచంద్రయ్య జిల్లా నాయకులు మారేడు శివశంకర్ కృష్ణాజి సూర్య శంకర్ గౌడ్ లక్ష్మీపతి రవీందర్ మహిళా జిల్లా అధ్యక్షురాలు వెంకటమ్మ నాయకులు చూడు శ్రీనివాసులు ఆంజనేయులు నరేష్ ప్రేమ్ కుమార్ గోపి చారి రామస్వామి బాల పేరు సత్యం శివశంకర్ భూపతి కుర్మయ్య లతోపాటు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కౌకుంట్ల ఆత్మీయ సమ్మేళనం లో ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి...

**దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో చిన్న చింతకుంట,** కౌకుంట్ల, దేవరకద్ర మండలాల సర్పంచులు, ఉపసర్పంచ్ లు, వార్డ్ మెంబర్లతో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి, ఉమ్మడి పాలమూరు జిల్లాలో కొడంగల్ తర్వాత దేవరకద్ర నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సర్పంచులను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ ఎన్నికల ఫలితాలే రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో పునరావృతం అవుతాయి, రాష్ట్రంలో మరోసారి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు.నూతనంగా ఎన్నికైన సర్పంచులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, కష్టపడి పని చేసి ప్రజల మన్ననలు పొంది, పార్టీకి మంచి పేరు తీసుకురావాలి తెలిపారు.మూడు విడతలుగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో దేవరకద్ర నియోజకవర్గంలో 134 సీట్ల గాను కాంగ్రెస్ పార్టీ 93 స్థానాలు 70% సీట్లు గెలుచుకున్నాం అన్నారు. బిఆర్ఎస్, బిజెపి లను ప్రజలు తిరస్కరించారు అన్నారు.బిఆర్ఎస్, బిజెపి కలిసి పోటీ చేసిన ఒంటరి పోరాటం చేసి ఓడిపోయిన సర్పంచులు ఎవరు అధైర్య పడవద్దు, అండగా ఉంటా అని తెలిపారు.సర్పంచులుగా గెలిచిన వ్యక్తులు మీ ప్రాంతాల్లోని సమస్యలను ఎప్పటికప్పుడు నోట్ చేసుకుని తీసుకురండి, సమస్యలను పరిష్కరిద్దాం అన్నారు.గెలిచిన సర్పంచ్ లు అధికారులతో సమన్వయంతో పనిచేస్తూ, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు.ముఖ్యమంత్రి గ్రామాల అభివృద్ధికి చిన్న గ్రామపంచాయతీలకు 5లక్షలు, మేజర్ గ్రామపంచాయతీ కి 10 లక్షల నిధులు ఇస్తామని ప్రకటించారు తెలిపారు. ప్రభుత్వం పై బిఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలి – బిఆర్ఎస్ రాష్ట్రాన్ని ఆర్థికంగా విధ్వంసం చేసిన, ఆర్థిక వ్యవస్థ ను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం అన్నారు.దేవరకద్ర నియోజకవర్గంలో 224 కోట్ల ఋణమాఫీ జరిగింది, 46000 కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందుతోంది అన్నారు.రైతులకు ఇచ్చిన మాట మేరకు 500 బోనస్ ఇవ్వడం జరిగింది, సంక్రాంతి కి రైతు భరోసా ఇస్తున్నం తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు జిల్లా ను అభివృద్ధి చేయాలన్న కృత నిశ్చయంతో ఉన్నారు తెలిపారు. పాలమూరు ముద్దు బిడ్డ ముఖ్యమంత్రి అడిగిందే తడవుగా కురుమూర్తి దేవస్థానం వద్ద ఎలివేటేడ్ కారిడార్, దేవరకద్రను మున్సిపాలిటీ గుర్తించడం తో పాటు నియోజకవర్గానికి డిగ్రీ కాలేజీ, జూనియర్ కాలేజీ, కోర్ట్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఏ టి సి మంజూరు చేశారు అన్నారు.దేవరకద్ర లో 100 పడకల ఆస్పత్రి కి, కొత్తకోట లో 30 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేసుకున్నాం తెలిపారు.పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేసాము అన్నారు.ఏప్రిల్ లో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నాం తెలిపారు.పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు అన్నారు.గెలిచిన సర్పంచులు గ్రామంలో మౌలిక సదుపాయాలు, సీసీ రోడ్లు, డ్రయినేజీలు, మంచినీటి సదుపాయాలు గ్రామానికి కావాల్సిన వాటిపై దృష్టి సారించి గ్రామస్తులకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తే మరోసారి ప్రజలే పట్టం కడతారు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే స్వర్ణ సుధాకర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ రెడ్డి , మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచులు, ఉపసర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కృషి..

**బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి**

**జమ్మికుంట:**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, 'ఖేలో ఇండియా' ద్వారా క్రీడలు గ్రామ స్థాయికి చేర్చాలనే మాటలకు, జమ్మికుంటే ప్రత్యక్ష ఉదాహరణ అని బీజేపీ సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి, అన్నారు. మట్ట పవన్ రెడ్డి, ఇల్లందకుంట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 4 లైన్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణం కోసం రూ. 6.50 కోట్ల నిధులను జమ్మికుంట పట్టణానికి ఖేలో ఇండియా పథకం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ద్వారా విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో కూడా అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు అందించాలన్న కేంద్ర ప్రభుత్వ దూరదృష్టి వల్ల ఈ ప్రాజెక్టు సాకారం అవుతోందనీ ఈ నిధుల మంజూరు ద్వారా జమ్మికుంట మరియు పరిసర ప్రాంతాల యువతకు ఉత్తమమైన శిక్షణా అవకాశాలు, అథ్లెటిక్ రంగంలో మెరుగైన భవిష్యత్తు కోసం గ్రామీణ ప్రతిభను గుర్తించి, ప్రపంచ స్థాయిలో నిలబెట్టాలన్న క్రీడా విజన్‌కి ఇది మరో ఉదాహరణ అని తెలిపారు. మోడీ ప్రభుత్వ అభివృద్ధి లక్ష్యాల్లో క్రీడలు కూడా ముఖ్యమైన భాగమని ఈ నిర్ణయం మరోసారి రుజువు చేసిందని. జమ్మికుంట పరిసర ప్రాంత యువ క్రీడాకారులు రాబోయే రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పతాకాలు ఎగరేవారనే సంపూర్ణ నమ్మకం మాకు ఉందనీ మట్ట పవన్ రెడ్డి, పేర్కొన్నారు.

# భారత్ గడ్డపై సిపిఐ కు 100 ఏండ్లు....

**కొత్తగూడెం డిసెంబర్ 26 (స్కై న్యూస్ ):**భద్రాద్రి కొత్తగూడెం లో జరిగిన భారత గడ్డపై ఎర్ర జెండాకు 100 ఏండ్లు భారత కమ్యూనిస్టు పార్టీ శతవసంతాల సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష ఆధ్వర్యంలో ఓల్డ్ బస్ డిపో దగ్గర నుండి పోస్ట్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది, ఈ సందర్భంగా ఓల్డ్ కామ్రేడ్ మెరుగు నరసయ్య ని కలవడం జరిగినది అనారోగ్య కారణం వల్ల బయటికి రాలేకపోతూ, యూనియన్ కొమరయ్య హాయంలో 15 సంవత్సరాల వయసులో నుండీ పార్టీ లో తిరుగుతూ సాంబశివరావు తో సాబీర్ పాషా తో పార్టీ పనుల్లో చురుగ్గా పాల్గొంటూ ఇంతకాలం పార్టీకి పనిచేసిన మెరుగు నరసయ్య గత రెండు సంవత్సరాల నుండి అనారోగ్య కారణంతో నడవలేక ఇంటి దగ్గరే ఉంటూ అతని సతీమణి మెరుగు అనసూయ ని మహిళా సమాఖ్య లో చేర్చి సిపిఐ పార్టీ బలోపితానికి సేవలు



అందించమని పంపించిన మంచి మనసున్న మా కామ్రేడ్ నరసయ్య ని కలిసి శాలువాతో సత్కరించడం జరిగినది, ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మునిగడప పద్మ, ఆర్గనైజ్ సెక్రటరీ కరిష రత్నకుమారి, షాహిన్, ఎస్ విజయలక్ష్మి,ఎం



విజయలక్ష్మి,పి ధనలక్ష్మి, భూలక్ష్మి, బానోత్ శాంతి, కైసర్, భాగ్య, భారతి, విజయలక్ష్మి, సత్తమ్మ, భారతి,అనూష,నిర్మల, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు

# మానవుని జీవన మార్గం భగవద్గీత పీఠాధిపతుల సూచన



**నారాయణపేట డిసెంబర్ 26: (స్కై న్యూస్ )** మానవుని జీవనానికి భగవద్గీత మార్గం చూపెదని పక్షిమట విరక్త మఠం నేరాడుగాం పీఠాధిపతి సిద్ధ పంచమ లింగస్వామి,నారాయణపేట శక్తి పీఠం అధిపతి శాంటానందా పురోహిత,అనంతగిరి జిల్లా వి ఎచ్ పి. ప్రధాన కార్యదర్శి శ్రీ లతారెడ్డి పేర్కొన్నారు. నారాయణపేట పట్టణంలో సెప్టెంబర్ 22 నుంచి 90 రోజులుగా శ్రీమద్భగవద్గీత ప్రవచనపారాయణ నిరాటంకంగా జరిగింది.ముగింపు సభకు పీఠాధి పతులు పాల్గొని ప్రవచనం చేశారు.భగవద్గీత పారాయణం జీవన మార్గం అని అది తెలుసుకుంటే జీవనం సవ్యంగా సాగుతుందని అన్నారు.నిర్వహణ కమిటీ అధ్యక్ష కన్వీనర్లు. దేవీ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 22 నుండి నారాయణపేట మహంకాళి మందిరంలో ప్రముఖ ప్రవచనకర్త దామరగిద్ద రవీంద్రనాథ్ పారాయణాన్ని విశ్వబ్రాహ్మణ సంఘం నారాయణపేట మహంకాళి గణేష్ సభ కమిటీ, వంశీ యువత అసోసియేషన్ గోపాలపేట సంయుక్త నిర్వహణలో ప్రారంభించబడి విజయవంతంగా ముగించుకొని ముగింపు సభను బ్రహ్మాండంగా ఒక పెద్ద ఆధ్యాత్మిక మహాసభగ నిర్వహింపబడింది. ఈ సభకు పక్షిమద్ది విరక్త మఠం నేరేడుగా యొక్క పీఠాధిపతి శ్రీ శ్రీ పంచమ సిద్ధ లింగస్వామి, శక్తిపీఠం వ్యవస్థాపకు లు శ్రీశ్రీశ్రీ ఊటుకూరు శాంతానంద్ పురోహిత్ మహారాజ్ ఆశ ప్రసంగములతో పాటు విశ్వహిందూ పరిషత్ అనంతగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలత రెడ్డి ఉత్తేజ పూరిత ప్రసంగంతో, పాలమూరు స్వరలహరి కల్చరల్ అకాడమీ వారి కీర్తనలతో పాటు స్థానిక గాన ఘంటసాల కార్యక్రమ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు శ్రీ బాలాజీ గౌడ్ భక్తి పాటలు 90 రోజుల కార్యక్రమంతో పాటు ఈరోజు కూడా భక్తులను ఆధ్యాత్మిక సముద్రంలో ఊకలాడించింది. తిరుమల తిరుపతి దేవస్థా నము ప్రచారకర్త శ్రీ ధన్వాడ శ్రీశైలం గారు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో దాదాపు 1000 మంది భగవత్ భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. ఈప్రత్యేక కార్యక్రమంలో విశ్వమాన మానవత సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అల్లూరి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి కే జయచంద్ర మోహన్, ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించ డమే కాకుండా భక్తులకు ఆరోగ్యమే మహాభాగ్యం అని మహా సంపదమై ఆరోగ్య చిట్కాలను కూడా తమ ఉపన్యాసాలలో మరి భగవద్గీతలోని అన్నింటి కీ సమాధానం దొరుకు తుందని తెలియజేసినారు. ఇంక ఈ కార్యక్ర మంలో ఆర్ఎస్ఎస్ జేష్ఠ కార్యకర్త శ్రీ జీకే అన్నతో పాటు పరివార సభ్యులు,చెన్న కేశవ్ యాదవ్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాంతానంద్ పురోహిత, నేరేడుగా%శీ% పక్షి మాద్రి విరక్తి మట్ పీఠాధిపతి శ్రీ లింగేశ్వర స్వామి రోజుల పారాయణం గావించిన దామరగిద్ద రవీంద్రనాథ్ ను వారి ప్రావీణ్యతను ప్రశంసిం చి శాలువాలతో పూల మాలలతో సన్మానించి సత్కరించారు.ఇటీవల పదోన్నతి ద్వారా కేంద్ర ప్రభుత్వం నియమింప రఘువీర్ యాదవ్ ను కూడా కమిటీ గురువు ప్రత్యేకంగా సన్మానించారు.ఆ తదుపరి భగవత్ భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది.

# 100 సంవత్సరాలు ప్రజల గుండెల్లో..

**మరో వందేళ్లయినా ప్రజాక్షేత్రంలోనే**

**ఈ దేశంలో శతవసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ**

**సమ సమాజం, సమానత్వమే ఏకైక ఏజెండా**

**జనవరి 18న ఖమ్మంలో 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**

**జిల్లాలో ఘనంగా సిపిఐ శతవసంత వేడుక**

**కొత్తగూడెం కేంద్రంలో భారీ ర్యాలీ, జెండా ఆవిష్కరణలు**







**కొత్తగూడెం డిసెంబర్ 26( స్కై న్యూస్)::** ఈ దేశంలో శత వసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని, తొలినాళ్ల నుండి ఇప్పటి వరకు పేదలు, బడుగు, బలహీన వర్గాలు కోసం పోరాటాలు సాగించిందని, రానున్న మరో వందేళ్లు కూడా ఇదే స్పూర్తితో ప్రజా క్షేత్రంలో మనగలమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి కావడంతో జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంకాల్లో ఎర్రజెండాలు ఎగురవేసి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్, పోస్టాఫీస్ సెంటర్లో సాబీర్ పాషా అరుణ పతాకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం జిల్లా కేంద్రంలో వేలాది మందితో భారీ ర్యాలీ జరిగింది. ఓల్డ్ డిపో సెంటర్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ సూపర్బజార్, బస్టాండ్ మీదుగా పోస్టాఫీస్ సెంటరు చేరుకుంది. ఆ సెంటర్లో ఉన్న డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం హామీల వర్కర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎర్రజెండాను ఎగురవేశారు.అనంతరం పాషా మాట్లాడుతూ 1925లో కాన్పూరులో ఆవిర్భవించిన సిపిఐ నేటితో శంత వసంతాలు పూర్తి చేసుకుందన్నారు. భారతజాతీయ స్వతంత్రోద్యమంలో సైతం తనదైన పాత్రపోషించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిందని, భరతమాతను బానిస సంకెళ్ల నుండి విముక్తి చేసేందుకు సిపిఐకి చెందిన ఎందరో యువ కిషోరాలు రక్తతర్పణం చేశారని, చెల్లా చెదురుగా ఉన్న అస్థానాలను భారతదేశంలో విలీనం చేసేందుకు అలుపెరగని పోరాటాలు చేసిందన్నారు. పెత్తందారీ, జమిందారీ విధానాలను రూపు మాపేందుకు కమ్యూనిస్టు పార్టీ చేసిన త్యాగాలు అజరామరమని అన్నారు. నాటి నుండి నేటి వరకు పేదలు, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఎర్రజెండా నిలుస్తోందని, పీడత ప్రజల విముక్తి కోసం పుట్టుకొచ్చున్న సిపిఐ వారి పక్షాన నిరంతరం పోరాడుతోందని, లక్షలాది ఎకరాల భూములను పేదలకు వంచిందని తెలిపారు. అంతరాలు లేని సమాజమే సిపిఐ ధ్యేయమని, సంపదన కొందరి చేతుల్లో నిక్షిప్తమై ఉండటం కాదని, ఆ నంద అందరికీ సమానంగా పంచబడాలనేదే సిపిఐ ఏకైక లక్ష్యమని, సమానత్వం, సమ సమాజ స్థావనకు ఎంతటి త్యాగాలకైనా వెనకడుగు వేసేది లేదన్నారు. దేశంలో మతం పోకడలకు అడ్డుకట్ట వేసేందుకు సిపిఐ ముందుకు సాగుతుందని, మతం, కులం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ లబ్ధిపొందేందుకు చూస్తున్న ఛాందన వాదులకు త్వరలోనే బుద్ధి చెబుతామన్నారు. పాలకులు ప్రజలకిచ్చిన హామీలను నిలుపుకోవాలని, లేదంటే ప్రజాగ్రహానికి గురుకాక తప్పదన్నారు. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ ఒంటరి పోరాటం చేసి విజయతీరాలకు చేరిందని, సిపిఐని నిలువరించాలని ప్రయత్నించిన వారికి నిరాశే మిగిలిందని చెప్పారు. ఎర్రజెండా వనై పోయిందని కారుకూతలు కూసే వారికి గ్రామపంచాయితీ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టని, సిపిఐని లేకుండా చేద్దామని చూసిన అనేక పార్టీలు కాల గర్భంలో కలిసిపోయాయని గుర్తుచేశారు. అధికారం, పదవులు ఉన్నా లేకున్నా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని, ప్రజలను నమ్మించి మోసంచేసే పాలకులను నిలదీస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతటి ఉద్యమానికైనా, త్యాగానికైనా వెనుకాడబోమని చెప్పారు. జనవరి 18న ఖమ్మం కేంద్రంగా జరిగే సిపిఐ శతవసంత ఉత్సవాల ముగింపు సభ 5 లక్షల మందితో జరగనుందని, ఆ సభకు ప్రపంచ దేశాల నుండి అనేక మంది తరలివస్తున్నట్లు చెప్పారు. సభకు జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ప్రజలను తరలించేందుకు నాయకులు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, దుర్గరాశి వెంకన్న, వాసిరెడ్డి మురళీ, జి వీరస్వామి, కందుల భాస్కర్, ఫయూమ్, జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, ధీటి లక్ష్మీపతి, గెద్దాడ నగేష్, మునిగడప వెంకన్న, నెరేళ్ల రమేష్, మ్యూనిగడప పద్మ, పోలమూరి శ్రీను, రత్నకుమారి, మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, నూతన సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొగిలిద్ద అభివృద్ధి బాధ్యత నాదే...





**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్, డిసెంబర్ 26:–** రంగారెడ్డి జిల్లాలోని షాద్ నగర్ నియోజకవర్గంలోని అత్యంత చారిత్రాత్మక గ్రామమైన మొగలిగిద్ద అభివృద్ధి తన బాధ్యతని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ఫరూక్ నగర్ మండలం మొగలిగిద్ద గ్రామ నూతన సర్పంచ్ బుగ్గ కృష్ణ, ఉప సర్పంచ్ రాము తదితర వార్డు సభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వగృహంలో శు క్రవారం వాటిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి సహకరించి చేదోడు వాదోడుగా నిలవాలని ఆయనను కోరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ సర్పంచ్ బుగ్గ కృష్ణ ఉపసర్పంచ్ రాములు అదేవిధంగా వార్డు సభ్యులను తదితరులను ఆప్యాయంగా పలకరించి వారిని సత్కరించారు ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఓటమి చెందిన విషయం విధితమే బుగ్గ కృష్ణ సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలుపొందడం పట్ల ఎమ్మెల్యే శంకర్ బుగ్గ కృష్ణలు ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సన్మానించారు ఎన్నికల సమయంలోనే రాజకీయాలు పార్టీలు ఉంటాయని ఆ తర్వాత అభివృద్ధి విషయంలో రాజకీయాలు ఒకతీతంగా అందరూ కలిసిమెలిసి గ్రామాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు ఎవరు గెలిచినా ఎవరు ఓడిన మొగలిగిద్ద గ్రామ అభివృద్ధి తన బాధ్యత అని అక్కడి ప్రజలు తనవారేనని గెలుపు ఓటములతో తనకు సంబంధం లేదని అన్నారు. మొగలిగిద్ద గ్రామ అభివృద్ధి కోసం దాదాపు 63 కోట్ల రూపాయలకు పైగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ గ్రామాన్ని సందర్శించి నిధులు ఇచ్చారని, గ్రామ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తూ ముఖ్యమంత్రి సూచించిన విధంగా గ్రామంలో అభివృద్ధి జరుగుతుందని ఇందులో ఎలాంటి సందేహం లేదని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో సర్పంచ్ బుగ్గ కృష్ణ ఉపసర్పంచ్ రాము తదితర వార్డు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# స్వయం ఉపాధి కోర్సుల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ఫెమినా మహిళ సేవ మండలి ఆధ్వర్యంలో 200 మందికి సర్టిఫికెట్ల జారీ**







**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ డిసెంబర్ 26:–** రంగారెడ్డి జిల్లాలోని ఫరూఖ్ నగర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో సయ్యద్ సుల్తాన్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఫెమినా మహిళా సేవ మండలి నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫెమినా మహిళా సేవా మండలి అధ్యక్షురాలు ఆలియా సుల్తానా ఆధ్వర్యంలో ఫ్యాషన్ డిజైనింగ్ , బోటిక్ వంటి ఓరియంటెడ్ ఇన్కమ్ జెనరేట్ కోర్సులలో శిక్షణ పొందిన 200 మంది మహిళలకు సర్టిఫికెట్లను అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన మైనారిటీ మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ మహిళల కోసం ఆలియా సుల్తానా సేవలు ఎంతో అభినందనీయమన్నారు తన వంతుగా పది మందికి సేవ చేయాలని ఆలోచన రావడం గొప్ప విషయమని, పేద మహిళల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఏళ్ల తరబడి ఆమె చేస్తున్న కృషి ఎంతో గొప్పది అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి ధైర్యంగా ఉండాలంటే వారికి స్వయం ఉపాధి పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఫెమినా మహిళా మండలి ఏర్పాటు చేసి ఆమె అందిస్తున్న సేవలు మహిళలను మానసికంగా దృఢంగా ఉండేలా చేస్తున్నాయన్నారు సుమారు 25 ఏళ్ల క్రితం ఆలియా సుల్తానాను తాను మహిళల కోసం తన వంతుగా ఏదైనా సహాయం చేయాలా అని అడిగినప్పుడు 5 కుట్టుమిషన్లు కావాలని చెప్పిందని వెంటనే అప్పట్లోనే 25 వేల రూపాయలను అందించడం జరిగిందనీ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఇలాంటి స్వయం ఉపాధి కోర్సులు నేర్చుకోవడం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటారన్నారు మీరంతా ఓటేస్తేనే నేను ఎమ్మెల్యేగా గెలిచానని, మీకు రాని ఎమ్మెల్యే జీతం నాకు వస్తుందన్నారు. ఎమ్మెల్యేగా తనకు వచ్చిన జీతంతో కనీసం చాయ్ కూడా తాగలేదు అన్నారు. ప్రతి పైసా పేద ప్రజల అవసరాలకు, సమాజ సేవకు వినియోగిస్తున్నానని తెలిపారు ప్రతి ఒక్కరూ ఇతరులకు సహాయపడే లక్షణాలు అలవర్చుకోవాలని తెలిపారు మైనార్టీ వెల్ఫేర్ ద్వారా మహిళల కోసం కమ్యూనిటీ హాల్ ఏర్పాటు జరగనుందని తెలిపారు అంజుమన్ కమ్యూనిటీ హాల్ కోసం కోటి రూపాయల నిధులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఎంతో కష్టపడి స్వయం ఉపాధి కోసం నేర్చుకున్న మహిళలకు జాబ్ వర్క్ అందించేందుకు కృషి చేస్తానని, ఆ దిశగా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారిస్తామన్నారు మహిళల జీవితాల్లో మార్పు తేవాలనే ధ్యేయంతో ప్రారంభించిన ఓరియెంటెడ్ ఇన్కమ్ జనరేటెడ్ సిస్టం ద్వారా ఇప్పటివరకు 25 వేల మంది మహిళలు తన వద్ద శిక్షణ పొందారని ఫెమినా మహిళా మండలి అధ్యక్షురాలు ఆలియా సుల్తానా తెలిపారు. పేద మధ్య తరగతి మహిళలకు ఓరియంటెడ్ కోర్సులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. 150 రకాల ఓరియంటెడ్ కోర్సులు అందించడం జరుగుతుందని, షాద్ నగర్ ప్రాంతంలోనే సుమారు 300 మంది బ్యూటీ పార్లర్, 2000 మంది బోటిక్ కోర్సులను పూర్తి చేసి పనులు చేసుకున్నారన్నారు. ఇందులో భాగంగానే నేడు వందమంది మహిళలు బోటిక్, వంద మంది మహిళలు టైలరింగ్ కోర్సులు పూర్తిచేసినందుకు ఎమ్మెల్యే చేతి మీదుగా సర్టిఫికెట్లు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సబియా సుల్తానా, కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘు నాయక్, చెంది తిరుపతి రెడ్డి, కృష్ణారెడ్డి, చల్లా శ్రీకాంత్ రెడ్డి, ఎండి ఇబ్రాహీం తదితరులు పాల్గొన్నారు

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు..

**మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్**

**జమ్మికుంట:**జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగ శ్రీకాంత్, ఆధ్వర్యంలో మచ్చలేని మనిషి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, వర్ధంతి సందర్భంగా, శుక్రవారం యూత్ కాంగ్రెస్ నాయకులందరూ కలిసి వారి చిత్రపటానికి పూలమాల వేసి, మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుడిగె శ్రీకాంత్, మాట్లాడుతూ, దేశం ఒక గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందనీ, మాజీ ఆర్థిక శాఖ మంత్రిగా, మాజీ ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్, దేశానికి చేసిన సేవలు దేశం ఏ నాటికి మరిచిపోదనీ తెలిపారు. 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా అనేక గొప్ప చట్టాలను తీసుకొచ్చి పెనుమార్పులు చేశారని, సమాచార హక్కు చట్టం. విద్యా హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, లోక్ పాల్ బిల్లు, జాతీయ ఉపాధి హామీ పథకం వంటి అనేక చట్టాలను అమలు చేసిన ఘనత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కే దక్కుతుందని యువజన కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. క్రమశిక్షణకు మారు పేరు, నమ్మిన సిద్ధాంతాన్ని జీవితకాలం ఆచరించిన గొప్ప మనిషి మన్మోహన్ సింగ్ అని తెలిపారు.అనంతరం, యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించి ఇటీవల జరిగిన స్థానిక సంస్థల్లో సర్పంచులుగా, వార్డు మెంబర్లుగా ప్రజా ఆశీర్వాదంతో ఎన్నికైన యువతకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా, పల్లెలు అభివృద్ధి చెందడం కోసం సరియైన ప్రణాళికను ఏర్పరిచే యువ నాయకత్వాన్ని, ప్రోత్సహించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# మానవాళికి సవాలుగా సునామీలు

సరిగ్గా రెండు దశాబ్దాల కిందట భయంకరమైన అలలు లక్షల మందిని పొట్టన పెట్టుకున్నాయి. 2004 డిసెంబరు 26న ఇండొనేసియాలోని సుమత్రా తీరంలో ఒక్కసారిగా భారీ కుదుపు. 9.3 తీవ్రతతో హిందూ మహా సముద్ర గర్భంలో వచ్చిన భూకంపం ప్రళయాన్ని తలపించింది. దాని ఉద్ధృతితో ఒక్కసారిగా విరుచుకు పడిన సునామీ పెను విషాదాన్ని మిగిల్చింది. ఆ భూకంపం ధాటికి 23 వేల 'హిరోషిమా' తరహా అణుబాంబులు పేలినంత శక్తి విడుదలైనట్లు శాస్త్రవేత్తలు గుర్తించారంటే అది ఎంత తీవ్రమైనదో అర్థం చేసుకోవచ్చు. భూకంప కేంద్రం నుంచి సముద్రంలో మొదలైన రాకాసి అలలు సునామీలా దూసుకొచ్చి... భారత్ సహా 14 దేశాల్లో భారీ ప్రాణ, ఆస్తి నష్టాన్ని మిగిల్చాయి. సునామీలు అరుదుగా సంభవిస్తాయి. వస్తే మాత్రం మానవాళికి అమితంగా నష్టం చేకూరుస్తాయి. క్షణాల్లో ప్రాణాలను కలర్ లిస్తాయి. ఊరూవాడ మొత్తాన్ని ఏకం చేస్తాయి. భారీగా ప్రాణనష్టం, ఆస్తినష్టానికి కారణ భూతాలు అవుతాయి. క్రీ.పూ. 426 ఆరంభంలో గ్రీకు చరిత్రకారుడు తుసైదిదేస్ తన పుస్తకం పెలిపొంనేసియన్ యుద్ధ చరిత్రలో సునామి కలుగచేసే కారణముల గురించి చర్చించి, అవి భూకంపం వల్లే సంభవిస్తాయని చెప్పాడు. ప్రపంచవ్యాప్తంగా వందేళ్లలో 58 సునామీలు సంభవించాయి. రెండున్నర లక్షల మంది మృత్యువాత పడ్డారు. 2004లో వచ్చిన సునామీతో సుమారు 2,40,000 మంది వరకు అసువులు బాసారు. మరో 48,000 మంది కనిపించకుండాపోయిన విషయం విదితమే. ఈ సునామీ 14దేశాల వారిని ప్రభావితం చేసింది. అంతకు ముందు 1960 మేలోనూ, 1945 నవంబర్‌లోనూ సునామీలు సంభవించాయి. జపాన్‌కు చెందిన గోహి అనే రైతు 1985లో సముద్రం వెనక్కి వెళ్లడాన్ని గుర్తించాడు. శబ్ద తరంగాల్లో మార్పును గమనించాడు. దీంతో సునామీ రాబోతుందని గుర్తించాడు. ప్రజలకు హెచ్చరిక చేయడానికి తన వరిపొలం మొత్తాన్ని తగుల బెట్టాడు. ఈ మంటల ద్వారా ప్రజలు రానున్న ఉపద్రవాన్ని గుర్తిస్తారని భావించి రైతు ప్రజల ప్రాణ రక్షణకు పూనుకున్నాడు. ఇలా ఆయన ప్రేరణతో 'వరల్డ్ సునామ్ అవేర్నెస్ వచ్చింది. అప్పటి వరకు సునామీ పై ముందస్తు సమాచారం అందించే కేంద్రం ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేదు. దీంతో భారత ప్రభుత్వం కూడా తేరుకుని సునామీ హెచ్చరిక కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఆ మేరకు అప్పటికే ఇంకాయిస్ ద్వారా మహా సముద్ర సమాచార సేవలు అందుతుండడంతో దీనికి అనుబంధంగానే సునామీ హెచ్చరిక కేంద్రం నెలకొల్పింది. 2005 నుంచి 2007 వరకు ఆపరేషన్ ప్రక్రియ కొనసాగింది. 2007లో పూర్తి స్థాయిలో "ఇండియన్ సునామీ ఎర్లీ వార్నింగ్ సిస్టం" కేంద్రంగా అవతరించింది. మత్స్యకారులకు ఉపయోగకర సేవల కోసం హైదరాబాద్ లో 1999లో ప్రగతినగర్ సమీపంలో పొటెన్షియల్ ఫిషింగ్ జోన్ ఎఫెడ్) గా ఇంకాయిస్ ఆవిర్భవించింది. సునామీకి ముందు మొదట సముద్రంలో భూమి కంపిస్తుంది. అలా భూప్రకంపనలు జరిగిన 5, 6 నిమిషాలకు ఇంకాయిస్‌కు సమాచారం అందుతుంది. సముద్ర భూభాగంలో అమర్చిన సిస్మో మీటర్ల



ఆధారంగా శాటిలైట్ ద్వారా భూకంపనలు జరిగిన సమాచారం ఇంకాయిస్ కు చేరుతుంది. ఆ తర్వాత భూకంపం ప్రభావంతో సునామీ ఉత్పన్నమయ్యే అవకాశం ఉందా? లేదా? అనే దానిపై దృష్టి సారిస్తారు. సముద్ర జలాలకు కొద్ది కి.మీ దూరంలో ఏర్పాటుచేసిన 'సునామీ బోయ్ నెట్వర్క్' పరికరాల ఆధారంగా కెరటాల ఎత్తు, వాయు దిశను పరిశీలించి సునామీని గుర్తిస్తారు. సునామీ అన్న పదం జపనీస్ భాషకు చెందింది. హార్బర్ కెరటం అని దీని అర్థం. సునామీలు ఏర్పడినప్పుడు రాకాసి అలలు100 అడుగుల ఎత్తు వరకు వెళతాయి. పసిఫిక్ మహా సముద్రంలో రింగ్ ఆఫ్ ఫైర్ కారణంగానే 80 శాతానికి పైగా సునామీలు సంభవిస్తున్నాయి.సునామీ అలలు గంటకి 805 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. ఒక జెట్ విమానం స్పీడ్ ఇది సమానం. ప్రపంచంలో జపాన్ తర్వాత అమెరికాలోని హవాయి, అలస్కా, వాషింగ్టన్, ఒరెగాన్, కాలిఫోర్నియాకు సునామీ ముప్పు ఎక్కువ. అందులో హవాయి దీవులకి ఉన్న ముప్పు మరెక్కడా లేదు. ప్రతీ ఏడాది అక్కడ సునామీ సంభవిస్తుంది. ప్రతీ ఏడేళ్లకి తీవ్రమైన సునామీ ముంచేస్తుంది. హిందూ మహాసముద్రంతో అనుబంధంగా ఉన్న 28 దేశాలకు సునామీ హెచ్చరికలు మన హైదరాబాద్ నుంచే వెళ్తుంటాయని చాలా మందికి తెలియని విషయం. సముద్రాల్లో ఏర్పడే భూప్రకంపనల నుంచి సునామీ రాక.. సముద్రపు అలల ఎత్తు.. వేగం.. వాటి తీవ్రత ఏమేర ఉంటుందో నిమిషాల్లో భారత్ తో పాటు ఆయా దేశాలకు చేరవేసే 'విజ్ఞాన వాహిని' భాగ్యనగర సొంతమనే విషయం గర్వకారణం. నగర కీర్తి కెరటంగా 'ఇంకాయిస్' (భారత జాతీయ మహా సముద్ర సమాచార సేవా కేంద్రం) పరిఢ విల్లుతోంది. ప్రపంచంలో మూడు దేశాల్లో సునామీ హెచ్చరిక కేంద్రాలు ఉంటే అందులో హైదరాబాద్ లోని ఇంకాయిస్ ఒకటి. మిగతా రెండు ఇండోనేషియా, ఆస్ట్రేలియా దేశాల్లో ఉన్నాయి. సముద్రంలో చేపలు ఎక్కువగా లభ్యమయ్యే ప్రాంతాలను గుర్తించి వారికి చేరవేసే కేంద్రంగా మాత్రమే ఉండేది. ఆ తర్వాత కొద్ది కాలానికి "ఓషియన్ స్టేట్ పోర్కాస్ట్ సేవలను" ప్రారంభించింది. సముద్ర భాగంలో వాయు దిశ, అలల వేగం, వాటి ఎత్తు, ఉష్ణోగ్రత వివరాలను అందించే సేవలకు అంకురార్పణ చేసింది. సునామీ, సముద్ర విపత్తులపై ఇంకాయిస్ విస్తృతమైన అవగాహన కల్పిస్తోంది. ముఖ్యంగా తీర ప్రాంతాల్లో సునామీ మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నారు. సునామీ వచ్చే సమయంలో సంకేతాలు ఏవిధంగా ఉంటాయి, ప్రకృతి పరంగా జరిగే మార్పులు, ప్రమాదం నుంచి బయట పడేందుకు అనుసరించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తోంది. ఆయా ఆధునిక పరికరాల సునామీ రాకను గుర్తించడమే కాకుండా తీరాన్ని ఎంత సమయంలో చేరుకుంటుంది. ఎంత ఎత్తులో కెరటాలు వస్తాయి, దాని తీవ్రత ఏమేర ఉంటుందో ఇంకాయిస్ అంచనా వేస్తుంది. అలా సేకరించిన సమాచారాన్ని జిల్లా స్థాయిలో ఉండే డిస్ట్రిక్ ఎమర్జెన్సీ సెంటర్లు, రాష్ట్ర స్థాయిలో ఉండే ఎస్ఈఓసీ (స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్), జాతీయ స్థాయిలో ఉండే ఎన్ డీ ఎంపి (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ), ఎంహెచ్ఎ (మినిస్ట్రీ ఆఫ్ హెరీం సైన్సెస్) లకు వెబ్సైట్, మెయిల్, ఎస్ఎంఎస్ ల ద్వారా కేవలం పది నిమిషాల లోపే చేరవేస్తుంది. మూడు స్థాయిల్లో ఇంకాయిన్ సమాచారం అందిస్తుంది. వార్నింగ్, అలర్ట్ వాచ్ స్థాయిల్లో సందేశం పంపుతుంది.

# గర్వించదగ్గ అమరుడు ఉద్దంసింగ్

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన వారెందరో... అయితే అమర వీరుడు ఉద్ధం సింగ్ ఆత్మార్పణం ఒక ప్రత్యేకం. కళ్ళముందే అగణిత ప్రాణాలను కిరాతకంగా తుపాకీ గుళ్ళకు బలి చేసిన శ్వేత జాతి అధికారిని హతమార్చి పగ తీర్చుకున్న సందర్భం. దేశ చరిత్రలో చెరిగి పోలేని దేశభక్తికి పరాకాష్టగా నిలిచిన ముఖ్య ఘట్టం. జలియన్ వాలా బాగ్ మారణ కాండలో ప్రాణాలతో బయట పడిన యువకుడు తాను చేసిన ప్రతిజ్ఞను నెరవేర్చడానికి, పగ తీర్చకోవడానికి ఏళ్ళ తరబడి నిరీక్షించి, లక్ష్య సాధనలో దేశాన్ని వదిలి, విదేశానికి శ్రమకోర్చి వెళ్ళి, సమయం కోసం వేచి ఉండి, నరరూప రాక్షసుడైన డయ్యర్ ను హత మార్చి, ఉరి తాడును ముద్దాడిన దేశం గర్వించదగ్గ అమరుడు ఉద్దమ్ సింగ్ సాహసోపేత నేపథ్యం అనన్య సామాన్యం, అపూర్వం, అసమానం. ఈ చారిత్రక నేపథ్యం గురించి తెలుసు కోవాలంటే వంద ఏళ్లు వెనకకు వెళ్లాల్సిందే.బెంగాల్ నానాటికీ పెచ్చరిల్లుతున్న విప్లవోద్యమం, భారత ప్రజల్లో నానాటికీ రగులు తున్న అసంతృప్తి (ముఖ్యంగా బాంబే మిల్ వర్కర్స్ లో), మొద లైన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని బ్రిటిష్ ప్రభుత్వం 1918లో ఆంగ్లేయ న్యాయమూర్తి యైన సిడ్నీ రౌలట్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. దీనినే రౌలట్ కమిటీ అంటారు. రౌలట్ కమిటీ ప్రతిపాదనను అనుసరించి ర బ్రిటీష్ ప్రభుత్వం 1915లో ఏర్పాటు చేయబడ్డ భారతీయ రక్షణ చట్టానికి అదనంగా రౌలట్ చట్టాన్ని ప్రతిపాదించింది. ఈ చట్టం అణిచి వేయడానికి వైస్రాయ్ లకు విశేష అధికారాలని కట్ట బెట్టారు. ప్రెస్ నోళ్ళను కట్టేయడానికీ, విచారణ లేకుండా రాజకీయ నాయకులను నిర్బంధించడం, తిరుగుబాటు దారునిగా అనుమానితులైన వ్యక్తులను వారంటు లేకుండా అరెస్టు చేయడం మొదలైన నిరంకుశమైన అధికారాలు ఇందులో ఉన్నాయి. ఈ చట్టం పై దేశంలో సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్త మయ్యాయి. జలియన్ వాలాబాగ్ దురంతం భారత స్వాతంత్ర్య సంగ్రామ సమయంలో జరిగిన అత్యంత దురదృష్టమైన సంఘటన. 1919, ఏప్రిల్ 13న పంజాబ్ రాష్ట్రంలోని అమృత్సర్ లోగల స్వర్ణ దేవాలయం పక్కనే ఉన్న జలియన్ వాలాబాగ్ తోటలో దాదాపు 20 వేలమంది ప్రజలు సమావేశ మైనారు. అది వైశాఖ మాసం, సిక్కులకు ఆధ్యాత్మిక నూతన సంవత్సరం. వారు అక్కడ సమావేశ మవడానికి ముఖ్య కారణం, ప్రముఖ నేతలు ఆంగ్లేయ పాలనకు వ్యతిరేకిస్తూ చేస్తున్న ఉపన్యాసాలను వినడం, అనేక విమర్శలకు గురైన రౌలట్ చట్టం క్రింద సత్యపాల్, సైఫుద్దీన్ కిచ్లూలను అక్రమంగా నిర్బందించడాన్ని



వ్యతిరేకించడం ఏప్రిల్ 13, 1919 న బ్రిటీష్ సైని కులు జనరల్ డయ్యర్ సారథ్యంలో ఈ తోటలో సమావేశమైన నిరాయుధులైన స్త్రీ, పురుషులు, పిల్లలపైన విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ కాల్పులు పది నిమిషాలపాటు కొనసాగాయి. ఇరుకైన సందుల కారణంగా వాహ లోపలికి రాలేక పోయాయి. జలియన్ వాలా బాగ్ (పార్కు) అన్ని ప్రక్కలా ఇండ్లతోను, పెద్ద భవనాల తోను చుట్టబడి ఉంది. ఉన్న కొద్దిపాటి ఇరుకైన సందుల దారుల్లో చాలావాటికి తాళాలు వేసి ఉన్నాయి. కాల్పుల కారణం వందలమంది మరణిం చారు. 1650 రౌండ్ల కాల్పులు జరిగాయి. అప్పటి ఆంగ్ల ప్రభుత్వ లెక్కల ప్రకారం 379 (337 పురుషులు, 41 మంది మహిళలు, 6 వారాల పసికందు) మరణించారు. కానీ ఇతర గణాంకాల ప్రకారం అక్కడ 1000 కి పైగా మరణించారు. 2000 మందికి పైగా గాయ పడ్డారు. అక్కడ స్మారక చిహ్నంపైన వ్రాసిన సమాచారం ప్రకారం అక్కడి బావిలోంచి 120 శవాలను నగరంలో కర్ఫ్యూ ఉన్నందున గాయపడిన వారిని ఆసుపత్రులకు తీసికొని వెళ్ళడం సాధ్యం కాలేదు.పంజాబ్ అమృత్ సర్ లోని 1919 ఏప్రిల్ 13 మైన జలియన్ భాగ్ లో చాలా శాంతియుతంగా వేల మంది సామాన్య పౌరులు సమావేశం పోలీసులతో చుట్టు ముట్టి విచ్చలవిడిగా కాల్పులు జరిపి వేల మంది మరణానికి కారణం అయ్యాడు జనరల్ డైయర్. షేర్ సింగ్ (ఉధం సింగ్) 1899 డిసెంబర్ 26 న పంజాబ్ లో సంగ్రూర్ జిల్లా సునం అనే గ్రామం లో కాంబోజి సిక్ కుటుంబంలో జన్మించారు. తండ్రి తెహల్ సింగ్ పొరుగు గ్రామమైన ఉపాల్ లో జమ్ము రైల్వే క్రాసింగ్ కాపలా దారుగా జీవనం సాగించేవారు. ఉద్ధం సింగ్ తల్లి 1901లో తండ్రి 1లో చనిపోయారు. షేర్ సింగ్ (ఉధం సింగ్ ) వారి తల్లి తండ్రులు చనిపోయాక అన్న ముక్తా సింగ్ తో కలిసి అమృత్ సర్ లో సెంట్రల్ ఖల్సా అనాథ ఆశ్రమంలో చేరారు. అక్కడ సిక్కులకి మతపరమైన దీక్ష చేసి అక్కడ వారి చేత ఉద్ధం సింగ్ అనే పేరుని స్వీకరించారు. మెట్రిక్యు లేషన్ చదువు 1918లో పూర్తి చేసి 1919లో ఆ అనాథ ఆశ్రమం నుండి బయటకి వచ్చాడు. జలియన్ వాలా బాగ్ సంఘటనలో యువకుడైన సింగ్ కూడా ఉన్నాడు. అమానుష దాడి తన కళ్ళ ముందే జరగడంతో హత్యాకాండకు సూత్రధారి అయిన డైయరు, జెనరల్ మైకెల్ ఒడ్వాయర్ ను హత మార్చడానికి ప్రతీకారాన్ని తీర్చు కోవటానికి ప్రతిన బూనాడు. భగత్ సింగ్ విప్లవ భావాలకి ఆకర్షితుడై 1927 న భగత్ సింగ్ ఆదేశాల మేరకు విదేశాలనుండి తుపాకులు తెస్తు పోలీసులకు దొరికి 1931 వరకు జైలు జీవితం గడిపాడు. విప్లవ వీరుడు భగత్ సింగ్ ను ఉరి తీయడం సింగ్ ను కలచి వేసింది. జైలు నుండి విడుదల అయిన తరువాత చదువు పేరుతో పేరు మార్చుకుని, పోలీసుల నిఘా నుండి తప్పించు కుని కాశ్మీర్, జర్మనీ మీదగా లండన్ చేరాడు. డైయ్యర్ ని హత్య చేయడానికి పగబట్టి 9 సంవత్సరాలు ఎదురు చూసి 21 సంవత్స రాల తరువాత మార్చ్ 1940 మార్చి 13 న లండన్ కాక్స్ టన్ హాల్ లో డయర్ ని అందరు చూస్తుండ గానే తుపాకీతో కాల్చి హత్య చేసి ప్రతీకారం తీర్చుకుని పోలీసులకి స్వచ్చందంగా పట్టుబడి తను చంపిన కారణాన్ని నిర్భ యంగా చెప్పాడు. దీంతో జూన్ 4, 1940 న, ఓల్డ్ బెయిలీలోని సెంట్రల్ క్రిమినల్ కోర్టులో, జస్టిస్ అట్కిన్సన్ మరణశిక్ష విధించాడు. జూలై 31, 1940 న, ఉధమ్ సింగ్ ను లండన్ లోని ,పెంటన్ విల్లే జైలులో ఉరి తీశారు.

## అయిదు తరాల అపురూప సమ్మేళనం

**ఒక్క వేదికపైకి చేరిన 200 మంది**

**కొంతం కిష్టయ్య కుటుంబ వారసులు ఆదర్శం**

**హైదరాబాద్:** ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోయి విలువలు ప్రశ్నార్థకమవుతున్న ప్రస్తుతతరుణంలో ఇదొక అపురూప సన్నివేశం. ఒకే కుటుంబానికి చెందిన దాదాపు 200 మంది ఒక వేదికపై కలుసుకుని ఆనందానుభూతిని పొందిన సందర్భమిది. పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన కొంతం కిష్టయ్య, అమ్మాయి దంపతుల వారసులు గురువారం హైదరాబాద్ కొండాపూర్ లోని అపర్ణా సెరేన్ కమ్యూనిటీ లో కలుసుకున్నారు. 80 ఏళ్ల వృద్ధులు మొదలుకొని ఆరు నెలల శిశువుల వరకు అయిదు తరాల వారు ఇందులో పాలు పంచుకున్నారు. సామాన్య నేపథ్యం నుంచి మొదలైన ఒక కుటుంబం, కేవలం చదువునే ఆయుధంగా మలుచుకుని ఐదు తరాల సంబరాన్ని జరుపుకోవడం అందరినీ ఆకట్టుకుంటోంది. ఒకప్పుడు ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్న ఈ కుటుంబం, నేడు సమాజంలో పదిమందిని నడిపించే నాయకత్వ స్థానాలకు ఎదగడం విశేషం.ఈ అపురూప కలయికలో నాటి కష్టాలను తలుచుకుంటూ, నేటి విజయాలను చూసి ఆ కుటుంబ సభ్యులు భావోద్వేగానికి లోనయ్యారు. తమ మూలాలను మరువకుండా, విద్య ద్వారా తలరాతను మార్చుకోవచ్చని నిరూపించిన ఈ ఐదు తరాల ప్రయాణం నేటి సమాజానికి ఒక గొప్ప స్ఫూర్తి. పెద్దల ఆశీస్సులు, పిల్లల ప్రగతి కలగలిసిన ఈ వేడుక ఒక అద్భుత దృశ్యంగా నిలిచింది.ఈ సందర్భంగా కుటుంబ వృక్షాన్ని చిత్రరూపకంగా ప్రదర్శించారు.తర్వాత ప్రతి కుటుంబానికి చెందిన వారు పరిచయం చేసుకున్నారు. ఆటపాటలు, చిన్నారుల కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మంథని ఫ్యామిలీ గ్రూప్ వాట్సాప్ బృందం ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసి విజయవంతం చేసింది. రాష్ట్రంలోని అనేక జిల్లాల నుంచి అనేక వ్యయ ప్రయాసలకోర్చి, చలిని కూడా లెక్క చేయకుండా అంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. కుటుంబ పెద్దల విలువలు, సభ్యులందరి ఫొటోలు, పరిచయాలతో ప్రత్యేక పుస్తకాన్ని ప్రచురించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. విదేశాల్లో ఉంటున్న కుటుంబ సభ్యులు ఆన్లైన్ లో పాల్గొన్నారు. ఇలాంటి వేడుకలు ప్రస్తుతం అత్యంత అవసరమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.

## క్యాట్‌లో నాన్ ఇంజనీరింగ్ విద్యార్థులే టాప్

**హైదరాబాద్ :** దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతిష్ఠాత్మక ఐఐఎంలు, మేనేజ్‌మెంట్ సంస్థల్లో ఎంబీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన కామన్ అడ్మిషన్ టెస్టు (క్యాట్) 2025 ప్రవేశ పరీక్ష ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. క్యాట్ ఫలితాల్లో మొత్తం 12 మంది 100 పర్సంటైల్ స్కోర్ సాధించారు. అయితే ఇందులో తెలుగు రాష్ట్రాల నుంచి ఒక్కరు కూడా వంద శాతం స్కోర్ సాధించ లేకపోవడం గమనార్హం. గత ఏడాది 100 పర్సంటైల్ స్కోర్ పొందిన 14 మందిలో తెలంగాణ విద్యార్థులు ఇద్దరు, ఏపీ అభ్యర్థి ఒకరు చోటు దక్కించుకున్నారు. 100 పర్సంటైల్ సాధించిన 12 మందిలో ఇద్దరు అమ్మాయిలున్నారు. అలాగే ఈ 12 మందిలో ఏకంగా 9 మంది ఇంజనీరింగ్ బ్యాక్‌గ్రౌండ్ లేనివారే కావడం విశేషం. టాపర్లలో ముగ్గురు మాత్రమే ఇంజినీరింగ్ అభ్యర్థులు ఉన్నారు. గతానికి భిన్నంగా ఈసారి నాన్ ఇంజినీరింగ్ అభ్యర్థులు ఎక్కువ మంది టాపర్లుగా నిలవడం విశేషం. ఆ తర్వాత ర్యాంకుల్లో అంటే 99.99 పర్సంటైల్ సాధించిన వారు 26 మంది ఉన్నారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ నుంచి ఒక్కరు మాత్రమే ర్యాంకు సాధించారు.కాగా ఈ ఏడాది నవంబరు 30వ తేదీన క్యాట్ 2025 పరీక్ష దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన సంగతి తెలిసిదే. ఈ పరీక్ష ఫలితాలను ఐఐఎం కోజికోడ్ తాజాగా విడుదల చేసింది. మొత్తం 2.95 లక్షల మంది అభ్యర్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోగా.. ఇందులో 2.58 లక్షల మంది పరీక్షకు హాజరయ్యారు. ఇందులో 97 వేల మంది అమ్మాయిలు, 1.61 లక్షల మంది అబ్బాయిలు ఉన్నారు. టాపర్ల పేర్లను త్వరలోనే వెల్లడించనున్నారు. క్యాట్ స్కోర్ ఆధారంగా ఆయా ఐఐఎంలు ఇంటర్వ్యూ నిర్వహించి సీట్లు కేటాయిస్తాయి. 96 ఆపై పర్సంటైల్ వచ్చిన వారికి ఓపెన్ కేటగిరీలో అంటే రిజర్వేషన్ లేకున్నా ఐఐఎంల్లో సీటు కేటాయించనున్నారు. రిజర్వేషన్ ఉన్న వారికి 90కిపైగా పర్సంటైల్ దక్కినవారికే సీట్లు కేటాయించనున్నారు. మొత్తం 22 ఐఐఎంలతో పాటు దేశ వ్యాప్తంగా 93 ఇతర విద్యా సంస్థలు క్యాట్ స్కోర్ ఆధారంగా సీట్లను కేటాయిస్తాయి

## కేసీఆర్ వల్లే నీటి కష్టాలు

**హైదరాబాద్ :** కృష్ణా జలాల విషయంలో చంద్రబాబుతో కుమ్మక్కై తెలంగాణకు కేసీఆర్ ద్రోహం చేశారని బండి సంజయ్ ఆరోపించారు. ఆయన నుంచి ముడుపులు అందుకున్నారని ఆరోపించారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా కేసీఆర్‌కు సానుభూతి రావాలని చెప్పి భూతులు తిడుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష బాగాలేదని అంటున్నారు. మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్‌లో మాట్లాడిన బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపుతున్నాయి. కోస్గీ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్ తెలంగాణలో దుమారాన్ని రేపుతున్నాయి. ఆయన కేసీఆర్, కేసీఆర్ కుటుంబంపై వాడిన భాష అభ్యంతరకరంగా ఉందని అన్ని పార్టీల నేతలు కామెంట్స్ చేస్తున్నారు. ముఖ్యంగా బీజేపీ నేతలు తీవ్రంగా తప్పుపడుతున్నారు. బండి సంజయ్ మాట్లాడుత... రేవంత్ రెడ్డి భాష సరిగా లేదని అన్నారు. గతంలో కేసీఆర్ కూడా ఇలాంటి భాష మాట్లాడి వ్యతిరేకత తెచ్చుకున్నారని అన్నారు. అప్పట్లో కూడా ఆయన భాషపై తాను అభ్యంతరం వ్యక్తం చేశానని అన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా భాషను సరి చేసుకోవాలని సూచించారు. కృష్ణా జలాలపై మాట్లాడే అర్హత కేసీఆర్‌కు లేదన్నారు బండి సంజయ్. తెలంగాణకు కృష్ణా జలాల విషయంలో అన్యాయం జరిగిందని కేసీఆర్ వల్లే అన్నారు. చంద్రబాబుతో కలిసి తీరని ద్రోహం చేశారని అన్నారు. 570 టీఎంసీలు రావాల్సి ఉంటే 299 టీఎంసీలకే అంగీకరించి గొంతుకోశారని అన్నారు. దీని కోసం చంద్రబాబు నుంచి ముడుపు తీసుకున్నారని మండిపడ్డారు. ఇప్పుడు మరోసారి ప్రజలను మోసం చేయడానికి కృష్ణా జలాలను ఎంచుకున్నారని ఆరోపించారు.తెలంగాణలో కాంగ్రెస్ పరిస్థితి రోజు రోజుకు దిగజారిపోతుందని బండి సంజయ్ అభిప్రాయపడ్డారు. దీంతో నేతలంతా తీవ్ర నిరాశలో ఉన్నారని అన్నారు. పడిపోతున్న తన పార్టీని, బీఆర్ఎస్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రేవంత్ రెడ్డి బూతులు తిడుతున్నారని అన్నారు. దీని వల్ల కేసీఆర్‌కు సానుభూతి వస్తుందని అన్నారు. అందుకే రెండు పార్టీలు కుమ్మక్కై ఇలాంటి నాటకాలు ఆడుతున్నాయని అన్నారు.

## మీపార్టీని బొంద పెడతాం

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి అహంకారంతో మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోస్గిలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ, 2028లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయమని అన్నారు. నీటి ద్రోహంపై సమాధానం చెప్పలేక ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు.నదీ జలాల హక్కులను కాపాడటం చేతకాని అసమర్థుడు అహంకారంతో మాట్లాడుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాలమూరు ప్రాజెక్టు గొంతుకోసి సొంత జిల్లానే మోసం చేస్తున్నాడని ఆరోపించారు. అది చాలదన్నట్లుగా కేసీఆర్‌పై ఏది పడితే అది మాట్లాడుతున్నారని అన్నారు. సభ్యత, సంస్కారం లేని నీచమైన రేవంత్ రెడ్డి ప్రవర్తనను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు.ప్రజలు ఛీకొడుతున్నా ఇంకా మారవా అని ఎద్దేవా చేశారు. శాసనసభతో పాటు జనసభలోనూ కాంగ్రెస్ పార్టీ జలద్రోహాన్ని ఎండగడతామని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో వందేళ్ల వరకు కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, సందర్భం వచ్చినప్పుడు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట :** సిద్దిపేట పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతు అందరికీ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు. ప్రతి ఏడాది ఆనవాయితీగా క్రిస్మస్ వేడుకల్లో ఇక్కడ పాల్గొంటునాను. ఈ పవిత్ర మాసంలో ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది క్రిస్టియన్ లు ఈ పండగ జరుపుకుంటున్నారు. ఏసు ప్రభువు ఎంతో మంచి సందేశాన్ని ప్రపంచానికి అందించారు. ప్రేమా భావాన్ని, సేవాతత్పరతను, క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు.. యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా ఉండాలి కెసిఆర్ గత ప్రభుత్వంలో క్రిస్మస్ సందర్భంగా రెండు రోజుల పాటు సెలవులు ఇచ్చారు. కెసిఆర్ అన్ని మతాలను గౌరవించారు. క్రిస్మస్ కిట్టు, బతుకమ్మ చీరెలు, రంజన్ తోఫా ను కెసిఆర్ అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రిస్మస్ కిట్టు అందించడం లేదు, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.



# ఖాళీ కడుపుతో వెల్లుల్లి తింటే.. ఇన్ని ప్రయోజనాలా!

వెల్లుల్లి ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుందని చాలా మందికి తెలుసు కానీ.. ఇక్కడ అందరికీ ఉన్న డౌట్ ఏమిటంటే.. వెల్లుల్లిని ఏ సమయంలో తినాలి.. ఖాళీ కడుపుతో వెల్లుల్లి తినడం సరైనదేనా అని?.. కాబట్టి ఇప్పుడు మనం వెల్లుల్లి ఖాళీ కడుపుతో తినడం సరైదేనా? వెల్లుల్లి ఇది లేకుంటే వంటకాలకు టేస్టే ఉండదు. ఇది కేవలం రుచికి మాత్రమే కాదు.. మన శరీరానికి ఔషదంగా కూడా పనిచేస్తుంది. ఇందులో ఉండే యాంటీ బాక్టీరియల్, క్రిమినాశక లక్షణాలు మనను అనేక వ్యాధుల నుంచి రక్షిస్తాయి. దీని ప్రధాన ప్రయోజనం అల్లిసిన్ అనే సమ్మేళనం వల్ల వస్తుంది. వెల్లుల్లిలో భాస్వరం, జింక్, పొటాషియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో విటమిన్ సి, విటమిన్ కె , ఫోలేట్ , నియాసిన్, థియామిన్ కూడా ఉన్నాయి. అయితే దీన్ని ఖాళీ కడుపుతో తినడం సరైనదా.. కాదా అని చాలా మందికి సందేహాలు ఉన్నాయి. అయితే దీన్ని ఖాళీ కడపుతో తినొచ్చని నిపుణులు అంటున్నారు. రోగనిరోధక శక్తి: వెల్లుల్లి శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. వెల్లుల్లిలోని అల్లిసిన్ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. అలాగే, ఇది జలుబు, ఫ్లూ వంటి సమస్యలను దూరం చేస్తుంది.గుండె ఆరోగ్యం: ఉదయం ఖాళీ కడుపుతో వెల్లుల్లి తినడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు సమతుల్యం అవుతాయి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను నిర్వహించేందుకు సహాయపడుతుంది. ఇది రక్తపోటును సైతం నియంత్రించి గుండె ఆరోగ్యానికి మెరుగుపరుస్తుంది. బరువు తగ్గడం: బరువు తగ్గాలనుకునే వారికి వెల్లుల్లి ఒక మంచి ఎంపిక.. ఇది జీవక్రియను సక్రియం చేస్తుంది, ఇది మన శరీరంలోని కొవ్వును వేగంగా కరిగించడానికి సహాయపడుతుంది. పచ్చి వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్లా త్వరగా బరువు తగ్గవచ్చు. జీర్ణక్రియ: ఖాళీ కడుపుతో వెల్లుల్లి తినడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. అలాగే గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. దీన్ని తినడం వల్ల కడుపు తేలికగా అనిపిస్తుంది. చర్మం,జుట్టుకు ప్రయోజనాలు: వెల్లుల్లి చర్మంతో పాటు జుట్టుకు కూడా ప్రయోజకరంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని స్పష్టంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. దీని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. అదే సమయంలో, ఇది జుట్టును బలపరుస్తుంది, జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. ఉదయం పళ్ళు తోముకున్న తర్వాత వెల్లుల్లి రెబ్బ తొక్క తీసి తేలికగా నమలవచ్చు. లేకపోతే, నీటిలో నానబెట్టుకొని కూడా తినవచ్చు. ఒక వేళ పచ్చి వెల్లుల్లి తినడం మీకు కష్టంగా అనిపిస్తే, దాని మెత్తగా దంచి గోరువెచ్చని నీటిలో వేసుకొని తాగవచ్చు. అయితే ఇక్కడ మీరు గుర్తుంచుకోవలసి విషయం ఏమిటంటే మీకు ఏవైనా అలెర్జీ సమస్యలు ఉంటే, మీరు దానిని తినకుండా జాగ్రత్త వహించాలి. అలాగే, దీనిని తక్కువ పరిమాణంలో తీసుకోవడం చాలా ముఖ్యం.

# వాము నీటితో వంద లాభాలు



చలికాలంలో పెరిగే జలుబు, దగ్గు, శ్వాసకోశ సమస్యలకు వాము నీరు దివ్యౌషధం. భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ సూచించిన ఈ చిట్కాను ఇంట్లో సులభంగా తయారు చేసుకోవచ్చు. ఇది శ్వాసను మెరుగుపరచడంతో పాటు జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అయితే కొన్ని జాగ్రత్తలు తప్పక పాటించాలి. చలి పెరగడం, కాలుష్యం కోరలు చాచడంతో ప్రస్తుతం ప్రతి ఇంట్లో జలుబు, దగ్గు, శ్వాసకోశ సమస్యలు సర్వసాధారణం అయిపోయాయి. ఇలాంటి సమయంలో ఇంగ్లీష్ మందుల కంటే మన వంటింట్లో లభించే దేశీ చిట్కాలు అద్భుతంగా పనిచేస్తాయి. ముఖ్యంగా భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ సూచించిన వాము నీరు చలికాలపు అనారోగ్యాలకు రామబాణంలా పనిచేస్తుంది. వాము నీరు ఎలా తయారు చేయాలి?వాము నీటి తయారీ చాలా సులభం. దీన్ని ఇంట్లోనే 5 నిమిషాల్లో సిద్ధం చేసుకోవచ్చు..ఒక కప్పు నీటిని తీసుకుని బాగా మరిగించండి.మరిగే నీటిలో ఒక టీస్పూన్ వాము వేయండి.వాములోని ఔషధ గుణాలు నీటిలోకి దిగేలా 5 నుండి 10 నిమిషాల పాటు తక్కువ మంట మీద మరిగించండి.ఆ తర్వాత నీటిని వడకట్టి, గోరువెచ్చగా ఉన్నప్పుడు తాగాలి. శ్వాసకోశ క్లీనర్: వాములోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు శ్వాసనాళాల్లో పేరుకుపోయిన శ్లేష్మాన్ని కరిగించి, శ్వాస తీసుకోవడం సులభతరం చేస్తాయి. జీర్ణక్రియకు ప్రాణం: ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగడం వల్ల గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు దూరమై జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రోగనిరోధక శక్తి: ఆయుర్వేదం ప్రకారం వాము నీరు శరీరంలోని విషతుల్యాలను బయటకు పంపి, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది.వాము నీరు ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ కొన్ని జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి: అతిగా వద్దు: వాము స్వభావం వేడి కాబట్టి అతిగా తాగితే కడుపులో మంట లేదా ఎసిడిటీ రావచ్చు. రోజుకు 1 లేదా 2 సార్లు మాత్రమే తీసుకోవడం ఉత్తమం.

# మునగ వీరికి విషంతో సమానమే!



మునగ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఆరోగ్యానికి మేలు చేసే విటమిన్లు, ఖనిజాలు,యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల వివిధ ప్రయోజనాలను పొందవచ్చు. మునగ సాధారణంగా దాదాపు అన్ని సీజన్లలో లభిస్తుంది. మునగ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఆరోగ్యానికి మేలు చేసే విటమిన్లు, ఖనిజాలు,యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల వివిధ ప్రయోజనాలను పొందవచ్చు. మునగ సాధారణంగా దాదాపు అన్ని సీజన్లలో లభిస్తుంది. దీని రుచి, ఆరోగ్య ప్రయోజనాల కారణంగా వివిధ కూరలు, సూప్‌లు, సాంప్రదాయ వంటకాలలో ఉపయోగిస్తుంటారు. మునగ కాయలేకాదు దీని ఆకుల్లో కూడ సహజంగా లభించే ప్రోటీన్ పుష్కలంగా ఉంటాయి. మునగ కాయ జీర్ణక్రియ, రోగనిరోధక శక్తి, వాపుకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. దీని ఔషధ గుణాల కారణంగా వంటల్లో విస్తృతంగా వినియోగిస్తుంటారు. కానీ మునగతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొంతమంది ఆరోగ్యానికి ఇది అస్సలు మంచిది కాదు. ఇలాంటి వారు మునగ వంటకాలు తినడం కోరి సమస్యలను కొని తెచ్చుకోవడమే. మునగ వంటకాలు తినాలా? వద్దా? అనేది ఆయా వ్యక్తుల ఆరోగ్య పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది. గర్భిణీలు మునగ తినకపోవడమే మంచిది. ఎందుకంటే ఇది శరీరంలో వేడిని ఉత్పత్తి చేస్తుంది. ఇది గర్భధారణ సమయంలో అసౌకర్యం, సమస్యలకు దారితీస్తుంది. అలాగే పీరియడ్స్ సమయంలో అధిక రక్తస్రావంతో ఇబ్బంది పడే స్త్రీలు కూడా మునగ తినకుండా ఉండాలి. దీనిలోని వేడి లక్షణాలు రక్తస్రావాన్ని మరింత పెంచుతాయి. అంతేకాకుండా శరీరంలో బలహీనత, అసౌకర్యాన్ని కూడా కలిగిస్తాయి.మునగ సహజంగానే రక్తపోటును తగ్గిస్తుంది. అయితే ఇప్పటికే తక్కువ రక్తపోటుతో బాధపడుతున్న వ్యక్తులు ఈ కూరగాయను తినకూడదు. ఎందుకంటే ఇది పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు.తలతిరగడం, అలసట వంటి లక్షణాలతో బాధపడే వారు కూడా మునగ కాయల వినియోగాన్ని పరిమితం చేయాలి. దీర్ఘకాలిక జీర్ణ సమస్యలతో బాధపడేవారు మునగ ఎక్కువగా తినకూడదు. వీటిని పరిమితంగా తీసుకోవాలి లేదంటే పూర్తిగా మానేయాలి. ఎందుకంటే ఇందులో ఫైబర్, శక్తి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది కొంతమందిలో ఉబ్బరం, ఆమ్లత్వం, కడుపులో అసౌకర్యాన్ని కలిగిస్తుంది. కాబట్టి మునగ తినేటప్పుడు కొంచెం జాగ్రత్తగా ఉండటం మంచిది.

# రోగనిరోధక శక్తిని పెంచే అంజీర్



చలికాలంలో అంజీర్ పండ్లు అద్భుతమైన ఔషధంగా పనిచేస్తాయి. ఆయుర్వేదం, ఆధునిక వైద్యం రెండూ గుర్తించిన ఈ సూపర్ ఫుడ్ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఎముకల బలం, మలబద్ధక నివారణ, గుండె ఆరోగ్యం, మధుమేహ నియంత్రణ, రక్తహీనత దూరం, బరువు తగ్గడానికి తోడ్పడుతుంది. చలికాలం వచ్చిందంటే చాలు.. బాడీలో ఇమ్యూనిటీ తగ్గి రకరకాల ఇన్ఫెక్షన్లు చుట్టుముడుతుంటాయి. ఈ సమయంలో ప్రకృతి మనకు ప్రసాదించిన అద్భుతమైన వరం అంజీర్. ఆయుర్వేదం, ఆధునిక వైద్యం రెండూ సూపర్‌ఫుడ్‌గా గుర్తించిన అంజీర్ పండ్లు.. చలికాలంలో ఔషధంగా పనిచేస్తాయని పరిశోధనలు చెబుతున్నాయి. అంజీర్ పండ్లు కాల్షియానికి కేరాఫ్ అడ్రస్. వయసు పెరిగే కొద్దీ వచ్చే ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధుల నుండి ఇది రక్షణ కల్పిస్తుంది. ముఖ్యంగా చలికాలంలో వేధించే కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం పొందాలంటే అంజీర్ తప్పనిసరి.చలికాలంలో నీరు తక్కువగా తాగడం వల్ల చాలామంది మలబద్ధకంతో బాధపడుతుంటారు. అంజీర్‌లో ఉండే అధిక ఫైబర్ కంటెంట్ సహజ విరేచనకారిలా పనిచేసి, పేగులను శుభ్రపరుస్తుంది. రక్తంలోని చెడు కొవ్వు (ట్రైగ్లిజరైడ్స్) స్థాయిలను తగ్గించడంలో అంజీర్ కీలక పాత్ర పోషిస్తుంది. దీనిలోని పొటాషియం రక్తపోటును నియంత్రిస్తూ, గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది.అంజీర్ తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో ఉండే క్లోరోజెనిక్ ఆమ్లం శరీరంలో ఇన్సులిన్ స్థాయిలను మెరుగుపరుస్తుంది. ఇది టైప్-2 డయాబెటిస్ బాధితులకు మేలు చేస్తుంది.శరీరంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉండి, త్వరగా అలసిపోయేవారికి అంజీర్ ఒక వరం. దీనిలోని ఐరన్ కంటెంట్ రక్తాన్ని వృద్ధి చేసి శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. విటమిన్ సి, ఇ, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే అంజీర్ పండ్లు.. జలుబు, దగ్గు వంటి వైరల్ ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని కాపాడతాయి. చర్మం పొడిబారకుండా కాంతివంతంగా ఉండేలా చేస్తాయి. శీతాకాలంలో బరువు పెరగకుండా ఉండాలంటే అంజీర్‌ను స్నాక్‌గా తీసుకోవచ్చు. ఇది తిన్న తర్వాత ఆకలి త్వరగా వేయదు, దీనివల్ల జీవక్రియ వేగవంతమవుతుంది. నిపుణుల సూచన ప్రకారం.. రెండు అంజీర్ పండ్లను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం ఖాళీ కడుపుతో ఆ పండ్లను తిని, ఆ నీటిని కూడా తాగాలి. ఇలా చేయడం వల్ల పోషకాలు శరీరానికి పూర్తిస్థాయిలో అందుతాయి.

# బిజినెస్

## వడ్డీ రేటు 7.15 శాతానికి తగ్గిస్తూ ఎల్ఐసీహెచ్ఎఫ్ఎల్ నిర్ణయం




ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గృహ రుణ గ్రహీతలకు శుభవార్తను అందించింది. గృహ రుణాలపై వడ్డీ రేట్లను 7.15 శాతానికి తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇటీవల ఆర్బీఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎల్ఐసీహెచ్ఎఫ్ఎల్ ఈ ప్రయోజనాన్ని వినియోగదారులకు అందిస్తోంది. ఈ తగ్గింపు నిర్ణయం నేటి నుంచి అమలులోకి వస్తుందని సంస్థ తెలిపింది.ఈ మేరకు ఎల్ఐసీహెచ్ఎఫ్ఎల్ ఎండీ అండ్ సీఈవో త్రిభువన్ అధికారి మాట్లాడుతూ, ఈ సంవత్సరం ఆర్బీఐ 125 బేసిస్ పాయింట్ల రెపో రేటును తగ్గించిందని తెలిపారు. ఇది గృహ రుణాలు తీసుకునే వారికి కొంత భారం తగ్గిస్తుందని ఆయన అన్నారు. 2026లోకి అడుగుపెట్టనున్న ఈ సమయంలో వడ్డీ రేట్ల తగ్గింపు గృహ రుణాల డిమాండ్‌కు ఊతమిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఆర్బీఐ ఇటీవల రెపో రేటు తగ్గించిన తరువాత పలు బ్యాంకులు ఇప్పటికే వడ్డీ రేట్లను తగ్గిస్తూ నిర్ణయాలు తీసుకున్నాయి. ఈ క్రమంలో ఎల్ఐసీహెచ్ఎఫ్ఎల్ కూడా రుణ గ్రహీతలకు ఊరట కలిగిస్తూ నిర్ణయం తీసుకుంది. సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు ఈ నిర్ణయం తోడ్పడుతుందని ఎల్ఐసీహెచ్ఎఫ్ఎల్ ఒక ప్రకటనలో పేర్కొంది.

## న్యూజిలాండ్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం



అమెరికాతో ఆలస్యమవుతున్నా, పలు దేశాలతో వరుసపెట్టి వాణిజ్య ఒప్పందాలను మనదేశం కుదుర్చుకుంటోంది. జులైలో బ్రిటన్, ఈ నెల మొదట్లో ఒమన్‌తో సంతకాలు చేయగా, తాజాగా న్యూజిలాండ్‌తో ఒప్పంద సంప్రదింపులను మనదేశం పూర్తి చేసింది. భారత, న్యూజిలాండ్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి (ఎఫ్‌టీఏ) సంబంధించిన సంప్రదింపులు కొలిక్కి వచ్చాయని భారత ప్రధాని నరేంద్ర మోదీ, న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్ సోమవారం ప్రకటించారు. 2026 ప్రథమార్ధంలో సంతకాలు జరగనున్న ఈ ఎఫ్‌టీఏ కింద వచ్చే 15 ఏళ్లలో భారత్‌లో 20 బి. డాలర్ల (సుమారు రూ.1.8 లక్షల కోట్ల) పెట్టుబడులను న్యూజిలాండ్ పెట్టనుంది. ఇరుదేశాల మధ్య వస్తు, సేవల ద్వైపాక్షిక వాణిజ్యం 2024లో2.4 బిలియన్ డాలర్ల (సుమారు రూ.21,600 కోట్ల) మేర జరిగింది. ఇందులో వస్తువుల వాటా 1.3 బి.డా. (సుమారు రూ.11,700 కోట్లు). ఎఫ్‌టీఏ కుదిరాక, అయిదేళ్లలో ద్వైపాక్షిక వాణిజ్యం రెట్టింపై 5 బిలియన్ డాలర్ల (సుమారు రూ.45,000 కోట్ల)కు చేరే అవకాశం ఉంది. ఉన్ని, బొగ్గు, కలప, వైన్, అవకాడో, బ్లూబెర్రీ వంటి 95% వస్తువులపై మనదేశం టారిఫ్‌ల రద్దు/తగ్గింపు చేస్తుంది. అయితే మన రైతులు, పరిశ్రమ ప్రయోజనాలను కాపాడడానికి డెయిరీ ఉత్పత్తులు, చక్కెర, సుగంధ ద్రవ్యాలు, నూనెలు, రబ్బరు దిగుమతులపై మాత్రం ఎటువంటి మినహాయింపులూ ఇవ్వలేదు.

# కీలక రంగాల ఉత్పత్తి పడక



భారత పారిశ్రామికోత్పత్తి రంగంలో అత్యంత కీలకమైన ఎనిమిది ప్రాధాన్యత రంగాలు పడకేశాయి. ఈ ఏడాది నవంబర్‌లో ఈ మౌలిక వసతుల రంగాల ఉత్పత్తి ఏకంగా 1.8 శాతానికి మందగించినట్టు సోమవారం కేంద్ర ప్రభుత్వ గణంకాలు వెల్లడించాయి. సిమెంట్, ముడి చమురు, సహజ వాయువు, ఎరువులు, విద్యుత్, బొగ్గు, స్టీల్, రిఫైనరీ తదితర ప్రధాన రంగాలు గతేడాది ఇదే నెలలో 5.8 శాతం వృద్ధిని కనబర్చగా.. గడిచిన నెలలో ఏకంగా 1.8 శాతానికి పడిపోవడం ఆర్థిక వ్యవస్థలోని మందగమనాన్ని సూచిస్తోంది. మొత్తం పారిశ్రామిక ఉత్పత్తి సూచీలో వీటి వాటా 40.27 శాతంగా ఉంది. వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. 2025 నవంబర్‌లో బొగ్గు ఉత్పత్తి పెరుగుదల 2.1 శాతానికి పరిమితమయ్యింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి నవంబర్ కాలంలో ఇది 1.4 శాతం వృద్ధితో సరిపెట్టుకుంది. గడిచిన నెలలో చమురు ఉత్పత్తి 3.2 శాతానికి పడిపోయింది. సహజ వాయువు ఉత్పత్తి 2.5 శాతానికి, పెట్రోలియం రిఫైనరీ 0.9 శాతానికి పరిమితమయ్యాయి. ఎరువులు 5.6 శాతం, స్టీల్ 6.1 శాతం, సిమెంట్ 14.5 శాతం చొప్పున వృద్ధిని నమోదు చేశాయి. విద్యుత్ రంగం ఉత్పత్తి 2.2 శాతానికి పడిపోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి నవంబర్ కాలంలో ఎనిమిది ప్రాధాన్యత రంగాల ఉత్పత్తి 2.4 శాతానికి క్షీణించింది. గతేడాది ఇదే కాలంలో 4.4 శాతం వృద్ధి నమోదయ్యింది. దీంతో పోల్చితే ప్రాధాన్యత రంగాల ఉత్పత్తి సగానికి కుంచించింది. మందగమనం వల్ల అధిక ధరలు, నిరుద్యోగం, ప్రజల ఆదాయాలు తగ్గడం తదితర పరిణామాలు వస్తు డిమాండ్‌ను దెబ్బతీస్తున్నాయి. దీంతో కొనుగోళ్లు తగ్గుతున్నాయి. ఈ ప్రభావం కీలక మౌలిక వసతుల రంగాల ఉత్పత్తిపై ప్రభావం చూపుతుతున్నాయని తెలుస్తోంది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పరిశ్రమలు, ఉపాధి మరింత దెబ్బతినే అవకాశాలున్నాయి. మరోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్ త్రైమాసికంలో జవృద్ధి రేటు 7.8 శాతంగా, సెప్టెంబర్ త్రైమాసికంలో ఏకంగా 8.2 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. సాధారణంగా దేశ జీడీపీలో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ వాటా 27 శాతంగా ఉంది. పారిశ్రామిక ఉత్పత్తి ప్రభావం మిగితా రంగాలపై ప్రత్యక్షంగా కనబడుతుంది. అలాంటి పారిశ్రామికోత్పత్తి పేలవమైన ప్రదర్శన కనబర్చినప్పటికీ జీడీపీ పరుగులు పెడుతోన్నట్టు మోడీ సర్కార్ గణంకాలను ప్రకటించడం అనేక అనుమానాలకు తావిస్తోందని నిపుణులు విశ్లేషిస్తోన్నారు.

# ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ట్రేడింగ్‌ను స్వల్ప నష్టాలతో, దాదాపు ఫ్లాట్‌గా ప్రారంభించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వస్తున్న మిశ్రమ సంకేతాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తుండటంతో సూచీలు పెద్దగా కదలికలు లేకుండా కనిపిస్తున్నాయి. ప్రారంభ సెషన్‌లో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ సుమారు 88 పాయింట్లు కోల్పోగా, జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 23 పాయింట్ల స్వల్ప నష్టంతో కొనసాగుతోంది. సెన్సెక్స్ 30 ప్యాక్‌లోని కంపెనీల పనితీరును గమనిస్తే, కొన్ని భారీ సంస్థలు లాభాల బాటలో పయనిస్తూ మార్కెట్‌కు మద్దతు ఇస్తున్నాయి. ముఖ్యంగా బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్, టాటా స్టీల్ వంటి షేర్లు కొనుగోళ్ల మద్దతుతో రాణిస్తున్నాయి. వీటితో పాటు లార్సెన్ అండ్ టూబ్రో, టైటన్ కంపెనీ షేర్లు కూడా సానుకూల ధోరణిని ప్రదర్శిస్తూ ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. రంగాల వారీగా చూస్తే మెటల్, పవర్ రంగాలు కొంత మెరుగ్గా పనిచేస్తున్నాయి. మరోవైపు, ఐటీ రంగ షేర్లలో అమ్మకాల ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తోంది, ఇది మార్కెట్ సూచీలను కిందికి లాగుతోంది. ప్రముఖ ఐటీ దిగ్గజాలైన ఇన్ఫోసిస్, టీసీఎస్, టెక్ మహీంద్రా వంటి సంస్థలు నష్టాల్లో ట్రేడవుతుండటం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తోంది. వీటితో పాటు ఏషియన్ పెయింట్స్ షేర్లు కూడా నష్టాల బాట పట్టడంతో, ఐటీ మరియు కన్స్యూమర్ గూడ్స్ రంగాల్లో బలహీనత కనిపిస్తోంది. గ్లోబల్ ఐటీ ఖర్చులపై నెలకొన్న అనిశ్చితి ఈ ప్రభావానికి కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులను విశ్లేషిస్తే, ఇన్వెస్టర్లు పెద్దగా రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడటం లేదని అర్థమవుతోంది. ద్రవ్యోల్బణం, అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ పరిణామాలు మార్కెట్ గమనాన్ని నిర్దేశిస్తున్నాయి. రానున్న గంటల్లో మరిన్ని కంపెనీల త్రైమాసిక ఫలితాలు మరియు విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడుల సరళిని బట్టి మార్కెట్ ఏదో ఒక దిశలో పయనించే అవకాశం ఉంది. ప్రస్తుతానికి మార్కెట్ స్వల్ప శ్రేణిలోనే కదలాడుతూ స్థిరపడేందుకు ప్రయత్నిస్తోంది.

# మా దేశంలో స్వేచ్ఛగా తిరగలేను.. బుల్లెట్ ప్రూఫ్ కారులోనే ప్రయాణిస్తా!





స్వదేశంలో ఎవరైనా స్వేచ్ఛగా తిరుగుతారు. పుట్టిపెరిగిన చోటులో తమ భద్రత గురించి పెద్దగా ఆందోళన చెందరు. కానీ, తాలిబన్ రాజ్యం నడుస్తున్న అఫ్గనిస్థాన్‌లో మాత్రం ఎక్కడి నుంచి ఏ బాంబ్ మీద పడుతోందో తెలియదు. అందుకే.. తమకు బుల్లెట్ ప్రూఫ్ కార్లే దిక్కు అంటున్నాడు రషీద్ ఖాన్ ఇటీవల ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ కెవిన్ పీటర్సన్‌తో ఒక ఇంటర్వ్యూలో తమ దేశంలోని పరిస్థితుల గురించి సంచలన విషయాలు వెల్లడించాడీ కెప్టెన్. ప్రపంచంలోనే అత్యుత్తమ స్పిన్నర్లలో ఒకడైన రషీద్ ఖాన్ అఫ్గనిస్థాన్‌లో భద్రతపై ఆందోళన వ్యక్తం చేశాడు. 'కేపీదస్విచ్' అనే ఇంటర్వ్యూలో పీటర్సన్ మీ దేశంలో క్రికెట్‌కు ఆదరణ ఎక్కువా?,అఫ్గనిస్థాన్‌లో మీ జీవితం ఎలా ఉంటుంది? కాబూల్ వీధుల్లో జాలీగా తిరుగుతారా? అని అని పీటర్సన్ అడిగిన ప్రశ్నకు రషీద్ కూల్‌గా బదులిచ్చాడు. 'నో ఛాన్స్. నేను మా దేశంలో స్వేచ్ఛగా తిరగలేను. మీ అందరిలా సాధారణ కారు ఉపయోగించలేను. బయటకు వెళ్లాల్సి వస్తే కచ్చితంగా బుల్లెట్ ప్రూఫ్ కారు ఉండాల్సిందే. ప్రతిసారి నేను నా ఈ కారులోనే ప్రయాణిస్తాను' అని తెలిపాడు. నన్ను లక్ష్యంగా చేసుకొని కాల్పులు జరుపుతారని కాదు. ఒకవేళ ఎప్పుడైనా ప్రమాదం పొంచి ఉన్న స్థలలో ఉండే అవకాశముంది. అందుకే.. తుపాకీ గుళ్లను తట్టుకునేలా కారును డిజైన్ చేయించుకున్నాను. మీకు ఇది కాస్త వింతగా అనిపించవచ్చు. కానీ, నాలానే మాదేశంలో చాలామంది తమ భద్రతకు బుల్లెట్ ప్రూఫ్ కార్లలో ప్రయాణిస్తుంటారు. చెప్పాలంటే మా దేశంలో ఇది చాలా సాధారణ విషయం' అని రషీద్ పేర్కొన్నాడు. వరల్డ్ నంబర్ 1 బౌలర్‌గా అఫ్గనిస్థాన్ పేరును విశ్వవ్యాప్తం చేసిన రషీద్.. ఎక్కువగా దుబాయ్‌లోనే నివసిస్తుంటాడు. ఇక క్రికెట్ విషయానికొస్తే.. 'భారత్‌లో మాదిరిగానే మాదేశంలోనూ ఈ ఆట అంటే క్రేజ్. అంతర్జాతీయ మ్యాచ్ జరగాలనే గానీ జనం స్టేడియంలో నిండిపోతారు. వాళ్లను నియంత్రించలేం' అని వివరించాడు రషీద్. మిస్టరీ స్పిన్నర్ రషీద్ టీ20ల్లో అత్యంత ప్రమాదకరమైన బౌలర్. అందుకే అతడిపై ఫ్రాంచైజీ జట్లు కోట్లాది రూపాయలు కుమ్మరిస్తున్నాయి. ఐపీఎల్‌తో పాటు బీబీఎల్, ది హండ్రెడ్ లీగ్‌లో ఆడుతున్న రషీద్.. ప్రస్తుతం ఆదేశ టీ20 జట్టు కెప్టెన్. నిరుడు సెమీస్ ఆడిన అఫ్గన్ టీమ్‌ను.. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభమయ్యే పొట్టి కప్‌లో టైటిల్ లక్ష్యంగా ముందుకు నడిపిస్తున్నాడు రషీద్. నిరుడు అక్టోబర్ పెళ్లి చేసుకున్న ఈ స్టార్ ఆల్‌రౌండర్ ఇటీవలే రెండోసారి మనువాడిన విషయం తెలిసిందే.

## క్రికెట్ దిగ్గజానికి 'ఆన్‌లైన్ భద్రత'.. భారత తొలి క్రీడాకారుడిగా గవాస్కర్..!



భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ పోరాటం ఫలించింది. ఆన్‌లైన్‌లో కొందరు తన పేరును, ఫొటోలను దుర్వినియోగం చేస్తున్నారని హైకోర్టును ఆశ్రయించిన లెజెండరీ ఆటగాడికి రక్షణ లభించింది. గవాస్కర్ ప్రతిష్టకు భంగం కలిగించేలా పెట్టిన పోస్టులను వెంటనే తొలగించాలని ఢిల్లీ హైకోర్టు తీర్పునిచ్చింది. ఇకపై ఈ మాజీ క్రికెటర్ పేరును, ఫొటోలను, వీడియోలను వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించడాన్ని సహించబోమని కోర్టు స్పష్టం చేసింది. దాంతో.. కోర్టు నుంచి ఆన్‌లైన్ భద్రత పొందిన మొట్టమొదటి భారత క్రీడాకారుడిగా గవాస్కర్ గుర్తింపు సాధించాడు. నిత్యం క్రీడా విశ్లేషణలతో వార్తల్లో నిలిచే గవాస్కర్ ఈమధ్య టీమిండియా వైఫల్యానికి హెడ్‌కోచ్ గౌతం గంభీర్ ను నిందిస్తూ తీవ్ర విమర్శలు చేశాడు. అలానే కొందరు ఆటగాళ్ల ప్రదర్శనను ఎండగట్టాడు కూడా. అయితే.. గౌతీపై, కొందరు ఆటగాళ్లపై అతడు చేయని కొన్ని కామెంట్లను అతడికి ఆపాదిస్తూ కొందరు ఎక్స్, మెటా, గూగుల్‌లో పోస్ట్‌లు పెట్టారు.

# స్పోర్ట్స్

## రవీంద్ర జడేజా కీలక నిర్ణయం




టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కీలక నిర్ణయం తీసుకున్నాడు. దేశవాళీ వన్డే టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీ-2025లో భాగమయ్యేందుకు సిద్ధమయ్యాడు. సొంత జట్టు సౌరాష్ట్ర తరపున జడ్డూ రెండు మ్యాచ్‌లు ఆడనున్నాడు. ఈ విషయాన్ని సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అధికారి ఒకరు ధ్రువీకరించారు. కర్ణాటకలోని ఆలూర్‌లో జనవరి 6, 8న జరిగే మ్యాచ్‌లలో సౌరాష్ట్ర జట్టుకు జడేజా ప్రాతినిథ్యం వహిస్తాడని టైమ్స్ ఆఫ్ ఇండియాతో పేర్కొన్నాడు. కాగా టీ20 ప్రపంచకప్-2024లో టీమిండియా చాంపియన్‌గా నిలిచిన తర్వాత రవీంద్ర జడేజా అంతర్జాతీయ పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే.


### ఆసీస్ టూర్‌కు ఎంపిక చేయలేదు

ఈ క్రమంలో ప్రస్తుతం వన్డే, టెస్టుల్లో కొనసాగుతున్న జడ్డూను.. ఇటీవల ఆస్ట్రేలియా పర్యటన నుంచి సెలక్టర్లు తప్పించారు. వన్డే జట్టులో అతడికి స్థానం కల్పించలేదు. దీంతో వన్డే వరల్డ్‌కప్-2027 ప్రణాళికల్లో జడ్డూ లేడా అన్న సందేహాలు నెలకొన్నాయి. ఈ విషయంపై చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ నాడు స్పందిస్తూ.. "మా ప్రణాళికల్లో అతడు భాగమే. చాంపియన్స్ ట్రోఫీ జట్టులోనూ అతడు ఉన్నాడు. నాడు పిచ్ పరిస్థితులకు అనుగుణంగా అదనపు స్పిన్నర్లకు జట్టులో చోటిచ్చాం. అయితే, ఆసీస్‌టూర్‌లో జట్టు సమతూకంగా ఉండేలా చూసుకోవాలి. కాబట్టి వాషీ, కుల్దీప్‌లతో మేము ముందుకు వెళున్నాం. ఒక్కోసారి ఆటగాళ్ల మధ్య తీవ్రమైన పోటీ ఉన్నపుడు ఇలాంటి నిర్ణయాలు తప్పవు. ముఖ్యంగా ఆస్ట్రేలియాలో పిచ్ పరిస్థితులకు తగ్గట్లే జట్టును ఎంపిక చేశాము" అని జడ్డూను తప్పించడానికి గల కారణాన్ని వెల్లడించాడు.

### సఫారీలతో సిరీస్‌లో సత్తా చాటిన జడ్డూ

అయితే, ఈ టూర్ తర్వాత స్వదేశంలో ఇటీవల సౌతాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌కు జడేజాను ఆడించింది యాజమాన్యం. తొలి వన్డేలో 20 బంతుల్లోనే 32 పరుగులు చేసిన జడ్డూ.. రెండో వన్డేలో 24 పరుగులతో అజేయంగా నిలిచాడు. అయితే, ఈ సిరీస్‌లో ఈ స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్.. కేవలం ఒకే ఒక్క వికెట్ తీయగలిగాడు. కాగా టీమిండియా తరఫున విధుల్లో లేని సమయంలో ఆటగాళ్లంతా దేశీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ ఇటీవలే కచ్చితమైన ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. గాయం, ఫిట్‌నెస్ సమస్యలు ఉన్నవాళ్లకు మాత్రమే ఈ నిబంధనల నుంచి మినహాయింపు ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే టీమిండియా దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి కూడా తమ జట్లు ముంబై, ఢిల్లీ తరఫున బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. ఇక కేఎల్ రాహుల్, రిషభ్ పంత్, శుబ్‌మన్ గిల్, అర్ష్‌దీప్ సింగ్, అభిషేక్ శర్మ తదితరులు కూడా తమ జట్ల తరఫున ఆడేందుకు సిద్ధం కాగా.. తాజాగా జడ్డూ కూడా ఈ జాబితాలో చేరిపోయాడు. కాగా లిస్-ఎ క్రికెట్‌లో లెఫ్టాండర్ జడేజా 260 మ్యాచ్‌లు ఆడి.. 3911 పరుగులు చేయడంతో పాటు 293 వికెట్లు కూడా పడగొట్టాడు. కాగా విజయ్ హజారే ట్రోఫీలో పాల్గొన్న తర్వాత.. టీమిండియా స్టార్లు.. న్యూజిలాండ్‌తో సిరీస్‌తో బిజీ అవుతారు.






# ఇంట్రెస్టింగ్ పోస్టర్‌తో ఆసక్తి రేపుతున్న రవి బాబు..

## ఈ సారి ఏ కాన్సెప్ట్‌తో వస్తున్నాడో..!

క్రియేటివ్ డైరెక్టర్ రవిబాబు మరోసారి ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచే ప్రకటన చేశారు. ఇటీవల ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన 'ఏనుగు తొండం ఘటికాచలం' సినిమా థియేటర్లకు కాకుండా నేరుగా ఈటీవీ విన్ ఓటీటీలో విడుదలైన విషయం తెలిసిందే. ఆ సినిమా తర్వాత ఇప్పుడు రవిబాబు తన కొత్త ప్రాజెక్ట్‌ను అధికారికంగా అనౌన్స్ చేస్తూ ఆసక్తికరమైన అప్డేట్ ఇచ్చారు. తాజాగా ఈ కొత్త సినిమాకు సంబంధించిన కాన్సెప్ట్ పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఆ పోస్టర్ చూడగానే ఇది సాధారణ సినిమాకాదు, పూర్తిగా భిన్నమైన కథతో రూపొందుతున్న సినిమా అనే ఫీలింగ్ కలుగుతోంది. వింతగా, మిస్టీరియస్‌గా ఉన్న పోస్టర్ సినిమా క్రైమ్ థ్రిల్లర్ జానర్‌లో ఉండబోతుందని స్పష్టమైన సంకేతాలు ఇస్తోంది. రవిబాబు స్టైల్‌కు తగ్గట్టుగా ఈ సినిమా కూడా కొత్త ఆలోచనలతో ప్రేక్షకులను ఆశ్చర్యపరచనుందనే అంచనాలు మొదలయ్యాయి. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను రేపు ఉదయం 10:30 గంటలకు వెల్లడించనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. సినిమా టైటిల్‌తో పాటు నటీనటులు, సాంకేతిక బృందం వివరాలను ఒకేసారి బయటపెట్టనున్నారు. దీంతో రవిబాబు అభిమానులతో పాటు సినీ వర్గాల్లో కూడా ఈ అప్డేట్ కోసం ఆసక్తి నెలకొంది. ఈ ప్రాజెక్ట్‌ను ఫ్లయింగ్ ఫ్రాగ్స్ సంస్థ, సురేష్ ప్రొడక్షన్స్ కలిసి నిర్మిస్తున్నాయి. ఈ రెండు ప్రతిష్టాత్మక బ్యానర్లు ఒకే ప్రాజెక్ట్ కోసం చేతులు కలపడం సినిమాపై మరింత నమ్మకాన్ని పెంచుతోంది. కంటెంట్‌కు పెద్దపీట వేసే ఈ బ్యానర్ల నుంచి ఒక నాణ్యమైన సినిమా రాబోతుందనే టాక్ వినిపిస్తోంది. ఇప్పటివరకు డిఫరెంట్ కాన్సెప్ట్స్, వినూత్న కథలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రవిబాబు, ఈసారి కూడా అదే స్థాయిలో ఒక కొత్త క్రైమ్ కథను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారని తెలుస్తోంది. రేపు రాబోయే అధికారిక ప్రకటనతో ఈ సినిమాపై ఉన్న ఉత్కంఠ మరింత పెరగడం ఖాయం.

# క్రిస్టోఫర్ నోలన్ 'విజువల్ మ్యాజిక్'.. గూస్ బంప్స్ తెప్పిస్తున్న 'ది ఒడిస్సీ' ట్రైలర్!




'ఓపెన్‌హైమర్'తో ఆస్కార్‌ను కొల్లగొట్టిన గ్లోబల్ లెజెండరీ డైరెక్టర్ క్రిస్టోఫర్ నోలన్ తన తదుపరి విజువల్ వండర్ 'ది ఒడిస్సీ'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. గ్రీకు పురాణాల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 17న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. హోమర్ రాసిన పురాతన గ్రీకు మహాకావ్యం 'ది ఒడిస్సీ' ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. ట్రోజన్ యుద్ధం ముగిసిన తర్వాత 'ఒడిస్సియస్' తన స్వస్థలమైన ఇథాకాకు చేరుకోవడానికి పదేళ్లపాటు సముద్రంలో ఎదుర్కొన్న సాహసోపేతమైన ప్రయాణం, గ్రీకు దేవతలు, రాక్షసులతో చేసిన పోరాటాన్ని నోలన్ తన స్టైల్‌లో చూపించబోతున్నారు. ఇందులో ఒడిస్సియస్‌గా మ్యాట్ డామన్ నటిస్తుండగా, ఇతర ప్రధాన పాత్రల్లో టామ్ హాలండ్ (కుమారుడు టెలిమాకస్‌గా), యాన్ హాత్వే (భార్య పెనెలోప్ గా) కనిపిస్తున్నారు. ఇంకా జెండయా, రాబర్ట్ ప్యాటిన్సన్ వంటి స్టార్లు ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు.

# సంక్రాంతి బరిలో శర్వానంద్.. 'నారీ నారీ నడుమ మురారి' టీజర్ రిలీజ్




టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా, 'సామజవరగమన' ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కుతున్న హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'నారీ నారీ నడుమ మురారి'. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. టీజర్ ప్రారంభమే చాలా ఆసక్తికరంగా ఉంది. శర్వానంద్ హీరోయిన్ సాక్షి వైద్యను ప్రేమించి, పెళ్లికి సిద్ధమవుతాడు. అంతా సవ్యంగా సాగుతోంది అనుకున్న తరుణంలో.. అతని ఆఫీస్‌లోకి కొత్త టీమ్ లీడర్‌గా సంయుక్త మీనన్ ఎంట్రీ ఇస్తుంది. అయితే ఆమె మరెవరో కాదు, హీరోకి ఎక్స్ గర్ల్‌ఫ్రెండ్. అయితే తన పెళ్లి ఆగిపోకుండా ఉండటానికి హీరో పడే పాట్లు, ఇద్దరమ్మాయిల మధ్య చిక్కుకుని అతను పడే ఇబ్బందులు నవ్వులు పూయిస్తున్నాయి. శర్వానంద్ కామెడీ టైమింగ్, ముఖ్యంగా సత్య మరియు సునీల్‌తో కలిసి చేసే హంగామా సినిమాపై అంచనాలను పెంచేసింది. ఏకే ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర ఈ సినిమాను నిర్మిస్తున్నారు.

# దుల్కర్ సల్మాన్ సినిమాలో దసరా యాక్టర్.. ఇంతకీ రోల్ ఏంటో మరి?



మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అభిమానులు, మూవీ లవర్స్‌ను ఎంటర్‌టైన్ చేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు. ఈ స్టార్ యాక్టర్ రీసెంట్‌గా కొత్త తెలుగు సినిమాను ప్రకటించగా.. DQ41 (వర్కింగ్ టైటిల్)తో వస్తోంది. రవి నేలకుడిటి డైరెక్టర్‌గా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని వన్ ఆఫ్ ది టాలీవుడ్ లీడింగ్ బ్యానర్ ఎస్ఎల్‌వీ సినిమాస్ తెరకెక్కిస్తోంది. తాజాగా ఈ చిత్రంలో మరో టాలెంటెడ్ యాక్టర్ జాయిన్ అయ్యాడు. రీసెంట్‌గా ది గర్ల్ ఫ్రెండ్ మూవీతో మంచి సక్సెస్ అందుకున్నాడు కన్నడ యాక్టర్ దీక్షిత్‌శెట్టి. దీక్షిత్‌శెట్టి పుట్టినరోజు (డిసెంబర్ 22) సందర్భంగా మేకర్స్ DQ41 అనౌన్స్‌మెంట్ చేశారు. అయితే ఇందులో దీక్షిత్‌శెట్టి ఎలాంటిపాత్రలో కనిపిస్తాడనేది సస్పెన్స్‌లో పెట్టేశారు. ఈ చిత్రంలో పొడుగుకాళ్ల సుందరి పూజాహెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని ఇటీవలే ప్రకటించారు మేకర్స్. కాగా మేకర్స్ ఇప్పుడు మరో క్రేజీ అనౌన్స్‌మెంట్ చేశారు. బాహుబలి స్టార్ రమ్యకృష్ణ ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తోంది. బాహుబలి ఫ్రాంచైజీలో శివగామి లాంటి పవర్ ఫుల్ రోల్‌తో గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేసింది రమ్యకృష్ణ. ఇంతకీ రమ్యకృష్ణ ఈ ప్రాజెక్టులో ఎలాంటి పాత్రలో కనిపించబోతున్నారన్నది మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. DQ41 షూటింగ్ దశలో ఉంది.

# చిరు - బాబీ సినిమాపై క్రేజీ రూమర్స్.. 'మెగా 158'పై పెరుగుతున్న హైప్



మెగాస్టార్ చిరంజీవి వరుస సినిమాలతో అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. సంక్రాంతికి 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా విడుదలకు రెడీ అవుతుండగా, వెంటనే దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో మరో భారీ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రస్తుతం ఈ సినిమాను 'మెగా 158' అనే వర్కింగ్ టైటిల్స్‌తో పిలుస్తుండగా, 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరు - బాబీ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి తాజాగా సోషల్ మీడియాలో ఓ క్రేజీ న్యూస్ వైరల్ అవుతోంది. అదేంటంటే ఈ సినిమాలో మెగాస్టార్‌తో పాటు మరో స్టార్ హీరో కీలక పాత్రలో కనిపించబోతున్నారనే టాక్. ఇప్పటికే తమిళ స్టార్ హీరో కార్తీ పేరు వినిపించగా, ఆ తర్వాత మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ కూడా ఈ సినిమాలో భాగం అవుతారనే వార్తలు ఊపందుకున్నాయి. లేటెస్ట్ సమాచారం ప్రకారం, మోహన్‌లాల్ ఈ ప్రత్యేక పాత్రకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఇది నిజమైతే చిరంజీవి %-% మోహన్‌లాల్ లాంటి ఇద్దరు దిగ్గజ నటులను ఒకే ఫ్రేమ్‌లో చూడటం అభిమానులకు నిజంగా పండుగే అవుతుంది. ఇక కథ విషయానికి వస్తే 'మెగా 158' లో చిరంజీవి తండ్రి పాత్రలో కనిపించబోతున్నారని టాక్. ఆయన కూతురిగా ఓ యంగ్ అప్‌కమింగ్ హీరోయిన్‌ను ఎంపిక చేసే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆ హీరోయిన్ ఎవరన్నదానిపై ప్రస్తుతం ఆసక్తి నెలకొంది. అలాగే బాలీవుడ్ డైరెక్టర్ కమ్ యాక్టర్ అనురాగ్ కశ్యప్ కూడా ఈ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్నట్లు గత కొంతకాలంగా వార్తలు వినిపిస్తున్నాయి. స్టార్ కాస్టింగ్‌తో పాటు టాప్ టెక్నీషియన్స్ కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగమవుతున్నారని సమాచారం. బాబీ ఈసారి తన రెగ్యులర్ టీమ్‌కు భిన్నంగా కొత్త టాలెంట్‌ను రంగంలోకి దించుతున్నారని తెలుస్తోంది. మాలీవుడ్ టాప్ సినిమాటోగ్రాఫర్ నిమిష్ రవి ఈ సినిమాకు డీఓపీగా వ్యవహరించనున్నారు. ఇప్పటికే ఆయన 'కురుప్', 'కింగ్ ఆఫ్ కోతా', 'లక్కీ భాస్కర్', 'లోకా: చాప్టర్ 1' వంటి సినిమాలకు పని చేసి ప్రశంసలు అందుకున్నారు. మ్యూజిక్ విషయంలో కూడా రెగ్యులర్ కంపోజర్ కాకుండా, మెగాస్టార్ ఇమేజ్‌కు తగ్గట్టు కొత్త తరహా సౌండ్ ఇచ్చే సంగీత దర్శకుడిని ఎంపిక చేయనున్నారని టాక్. రస్టిక్ మాస్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ సినిమాను %ఖుఎచీ% ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె. నారాయణ, లోహిత్ భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు. వచ్చే ఏడాది ప్రారంభంలో ఈ సినిమాను సెట్స్‌పైకి తీసుకెళ్లేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు

# సోషల్ మీడియాపై ఆర్మీ కొత్త రూల్స్

భారత సైన్యం తన సోషల్ మీడియా వినియోగంపై కీలకమైన మార్పులు చేసింది. ఇకపై సైనికులు, అధికారులు ఇన్‌స్టాగ్రామ్‌ను వీక్షించడానికి, పర్యవేక్షించడానికి మాత్రమే ఉపయోగించుకోవచ్చని స్పష్టం చేసింది. అయితే, దానిలో ఎలాంటి పోస్టులు పెట్టడం, లైక్‌లు కొట్టడం లేదా కామెంట్లు చేయడం వంటి కార్యకలాపాలపై నిషేధం యథావిధిగా కొనసాగుతుందని సైనిక వర్గాలు తెలిపాయి. ఈ కొత్త ఆదేశాలను ఆర్మీలోని అన్ని యూనిట్లకు, విభాగాలకు పంపించారు. సోషల్ మీడియాలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంచుకోవడానికి, సమాచారాన్ని సేకరించడానికి సైనికులకు ఇది వీలు కల్పిస్తుంది. అంతేకాకుండా తప్పుడు లేదా నకిలీ పోస్టులను గుర్తిస్తే, వాటిని సీనియర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం కూడా కల్పించారు. ఇటీవలే ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఈ విషయంపై మాట్లాడుతూ, నేటి ఆధునిక ప్రపంచంలో సైనికులకు స్మార్ట్‌ఫోన్ ఒక అత్యవసరమని అన్నారు. "దూరంగా విధులు నిర్వర్తించే సైనికుడు తన పిల్లల ఫీజులు కట్టాలన్నా, కుటుంబ సభ్యుల బాగోగులు తెలుసుకోవాలన్నా ఫోన్ తప్పనిసరి. అందుకే మేము వాటిని కాదనలేం" అని ఆయన వివరించారు. అదే సమయంలో సోషల్ మీడియా వినియోగంపై స్పందిస్తూ, "ప్రతిస్పందించడానికి, ప్రతిచర్యకు చాలా తేడా ఉంది. వెంటనే జవాబు ఇవ్వడం ప్రతిచర్య. ఆలోచించి, విశ్లేషించి సమాధానం ఇవ్వడం ప్రతిస్పందన. మా సైనికులు



ప్రతిచర్యలో పాల్గొనవద్దు. అందుకే సోషల్ మీడియాను కేవలం చూడటానికి అనుమతిస్తున్నాం. రిటైర్ అయ్యాక రిప్లై ఇవ్వండి" అని జనరల్ ద్వివేది అన్నారు. గతంలో భద్రతా కారణాల దృష్ట్యా, ముఖ్యంగా విదేశీ ఏజెన్సీలు పన్నే 'హనీ ట్రాప్' ఉచ్చులను నివారించడానికి, సోషల్ మీడియాపై సైన్యం కఠిన ఆంక్షలు విధించింది. 2020లో ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌తో సహా 89 యాప్‌లను డిలీట్ చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. తాజా మార్పులతో పూర్తి నిషేధం నుంచి నియంత్రిత వినియోగం వైపు సైన్యం అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది.

# ఆటగాళ్ల ఎంపికలో బంధుప్రీతికి ఆనాడే అంతం

ఆటగాళ్ల ఎంపికలో బంధుప్రీతి 2014 లోనే అంతమైందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఇప్పుడు కష్టపడేతత్వం, నైపుణ్యం ఉన్న పేద పిల్లలు కూడా ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని అన్నారు. యువతలో క్రీడా సంస్కృతి, నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే లక్ష్యంతో ఢిల్లీలో నిర్వహించిన 'సంసద్ ఖేల్ మహోత్సవ్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా వేలాది ప్రతిభావంతులైన క్రీడాకారులను దేశం గుర్తిస్తున్నదని ప్రధాని చెప్పారు. 2014 కు ముందు క్రీడాకారుల ఎంపికలో అవినీతి, అక్రమాలు ఉండేవని, ఆ విధానానికి ముగింపు పలికి దశాబ్దమైందని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మెరుగయ్యాయని తెలిపారు. ప్రస్తుతం పేద కుటుంబాల పిల్లలు కూడా ప్రతిభ, కష్టపడే తత్వంతో క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని చెప్పారు. 2014 కు ముందు క్రీడల కోసం దేశ బడ్జెట్‌లో రూ.1200 కోట్లు కేటాయిస్తే.. ఆ తర్వాతి కాలంలో రూ.3 వేల కోట్ల కంటే ఎక్కువ కేటాయిస్తున్నట్లు ప్రధాని తెలిపారు. ప్రత్యేక పథకాల ద్వారా అర్హులైన అథ్లెట్లకు నెలకు రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు వెల్లడించారు.



# భారత్, అమెరికా ఒక్కటి కావడం చైనాకు ఇష్టం లేదు

**న్యూయార్క్:** వాస్తవాధీన రేఖ(ఎల్ఏసీ) వద్ద ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడాన్ని అనుకూలంగా మార్చుకోవాలని, ఈ పరిణామాన్ని స్వలాభం కోసం వాడుకోవాలని చైనా భావిస్తున్నట్లు అమెరికాకు చెందిన 'డిపార్టుమెంట్ ఆఫ్ వార్' వెల్లడించింది. ఈ మేరకు అమెరికా కాంగ్రెస్‌కు వార్షిక నివేదిక సమర్పించింది. భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను స్థిరీకరించుకోవాలన్నదే చైనా ప్రయత్నమని నివేదికలో ఉద్ఘాటించింది. భారత్‌అమెరికా మధ్య సంబంధాలు బలపడడం, రెండు సన్నిహితంగా కలిసి పనిచేయడం చైనాకు ఎంత మాత్రం ఇష్టం లేదని స్పష్టం చేసింది. ఎల్ఏసీ వద్ద సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని, స్నేహపూర్వక సంబంధాలు పునరుద్ధరించుకోవాలని భారత్, చైనాలు ఒప్పందానికి వచ్చిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా నేరుగా విమానాలు నడపడం, వీసాలు జారీ చేయడం వంటి అంశాలపై నిర్ణయానికి వచ్చాయి. మొత్తానికి భారత్, చైనా సంబంధాలు పూర్వస్థితికి రావడానికి పరిస్థితులు చాలావరకు మెరుగయ్యాయి. భారత్‌తో వాణిజ్యానికి చైనా ప్రాధాన్యం ఇస్తోంది. భారత ప్రధాని మోదీ, చైనా అధినేత జిన్‌పింగ్ పలుమార్లు భేటీ అయ్యారు. 2020 జూన్‌లో గల్వాన్ లోయ ఘర్షణ తర్వాత భారత్, చైనా సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. సరిహద్దుల్లో ఇరుదేశాల సైన్యం మోహరించింది. ఇరుపక్షాల మధ్య చర్చల అనంతరం ఉద్రిక్తతలు తగ్గిపోవడం మొదలైంది.



ఈ పరిణామాలను యూఎస్ డిపార్టుమెంట్ ఆఫ్ వార్ తన నివేదికలో విశ్లేషించింది. భారత్‌తో సంబంధాలకు చైనా అమితమైన ఉత్సాహం చూపిస్తోందని.. అదే సమయంలో చైనా చర్యలు, ఉద్దేశాలను భారత్ పూర్తిగా విశ్వసించడం లేదని స్పష్టంచేసింది. 2049 నాటికి ప్రపంచంలో అగ్రరాజ్యంగా ఎదగాలన్నదే చైనా జాతీయ వ్యూహమని వివరించింది. చైనా వ్యూహంలో తైవాన్‌తోపాటు భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్ కూడా ఉన్నాయని తెలియజేసింది.

## బంగ్లా రాజకీయాల్లో కీలక పరిణామం.. అవామీ లీగ్ పార్టీపై యూనస్ ప్రభుత్వం నిషేధం



బంగ్లాదేశ్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. మరో నెల రోజుల్లో ఎన్నికలు జరగనున్న వేళ మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజాగ్రహానికి జడిసి దేశం విడిచి పారిపోయిన పదవీచ్యుత ప్రధాన మంత్రి షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీపై నిషేధం విధించింది. ప్రభుత్వ నిర్ణయంతో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం అవామీ లీగ్‌పార్టీ కోల్పోయింది. మాజీ ప్రధాని ఖాలిదా జియా కుమారుడు, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తాత్కాలిక చైర్మన్ తారిక్ రెహమాన్ దాదాపు 17 ఏండ్ల తర్వాత స్వదేశానికి తిరిగొచ్చిన వేళ ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది. మాజీ ప్రధాని ఖాలిదా జియా కుమారుడు, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తాత్కాలిక చైర్మన్ తారిక్ రెహమాన్ ఎట్టకేలకు స్వదేశంలో అడుగుపెట్టారు. దాదాపు 17 ఏండ్ల తర్వాత ఇవాళ ఢాకా చేరుకున్నారు. ఈ సందర్భంగా రెహమాన్, అతని కుటుంబ సభ్యులకు ఢాకా విమానాశ్రయంలో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ మద్దతుదారులు ఘనంగా స్వాగతం పలికారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో బంగ్లాదేశ్‌లో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో ప్రధాని రేసులో తారిక్ ముందు వరుసలో ఉన్నారు.

# ప్రళయం పోస్ట్‌పోన్.. యుగాంతం ఇప్పట్లో లేనట్లే!



ప్రళయాన్ని మానవమాత్రులైనా అంచనా వేయగలరా?.. అదేం సినిమానా? పోస్ట్‌పోన్ కావడానికి అనుకుంటున్నారా?. లక్షల మందిని మోసం చేసిన ఓ వ్యక్తి మాటల గురించే ఇక్కడ చెప్పబోతున్నాం. డిసెంబర్ 25వ తేదీన పెద్ద ప్రళయం పుట్టుకొస్తుందని.. దాని ప్రభావంతో యుగాంతం తప్పదని ప్రచారం చేసిన ఆ వ్యక్తి ఇప్పుడేమో మాట మార్చేశారు మరి!.. ఘనాకు చెందిన మత గురువు ఎబో లెక్క తప్పింది. క్రిస్మస్ నాడే మహా జలప్రళయం మొదలుకాబోతోందని హెచ్చరికలు జారీ చేసిన ఇతగాడు.. ఇప్పుడు అబ్బే దేవుడు కొంతకాలం దానిని వాయిదా వేశాడంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు. తనను తాను దైవ దూతగా ప్రకటించుకున్న నోహా.. ఈ ప్రళయం పేరు చెప్పుకునే లెక్కలేనంత విరాళాలు సేకరించడం ఈ ఎపిసోడ్‌లో కొసమెరుపు. 30 ఏళ్ల ఎబో.. ఈ ఏడాది ఆగస్టులో "జరిగేది.. జరగక మానదు" అంటూ ఓ వీడియో పోస్ట్ చేశాడు. ఈ క్రిస్మస్ తేదీన ప్రపంచమంతా జోరు వాన మొదలవుతుందని.. అది మూడేళ్లపాటు ఆగకుండా కురిసి ప్రపంచం మునిగిపోతుందని, అయితే ఆ జల ప్రళయంలో మూడేళ్లపాటు తట్టుకోగలిగే పడవలను నిర్మించే బాధ్యత దేవుడు తనకు(నోహానని చెబుతూ) అప్పగించాడని అనుచరుల్ని నమ్మబలికాడు. ఆ అనుచరులు ఆ ప్రచారం విస్తృతంగా జరపడంతో.. ఎబోకి ఎబో జీసస్‌గా, ఎబో నోహాగా పేరు దక్కింది. ఈ మాటలు నమ్మిన లక్షల మంది తమ వద్ద ఉన్నవాటిని అమ్మేసి డబ్బులు ఇచ్చారు. తీరా.. ఆ తారీఖు వచ్చేసరికి.. ఆ యుగాంతం వాయిదా పడిందని చెబుతున్నాడు. దేవుడు మానవాళికి ఇంకొంత సమయం ఇచ్చాడని.. అలాగే మరింత మందిని రక్షించేలా ఆర్క్ ప్రాజెక్టు(భారీ పడవల నిర్మాణం) విస్తరించాలని ఆదేశించాడని చెబుతున్నాడు. అయితే ఎబో డూమ్స్‌డే హెచ్చరికలపై పలువురు మండిపడుతున్నారు. బైబిల్ ప్రకారం.. ప్రళయం ఏనాడో వచ్చిందని, మరొకటి వచ్చే ప్రసక్తే లేదని.. మత విశ్వాసాలను అడ్డుపెట్టుకుని జనాలను మోసం చేయడం సరికాదని ఎబోకు హితవు పలుకుతున్నారు. ఇంకోవైపు.. జనాల నుంచి సేకరించిన సొమ్ముతో ఎబో విలాసాలు అనుభవిస్తున్నాడంటూ పలువురు మండిపడుతున్నారు.

## చారిత్రాత్మక విజయం

**హైదరాబాద్:** నిషేధిత మావోయిస్ట్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఒడిశాలోని కంధమాల్ జిల్లాలో జరిగిన భారీ ఎన్ కౌంటర్‌లో ఒడిశా ఇన్‌ఛార్జ్ గణేష్ ఉయికే (69) సహా ఆరుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. గురువారం ఉదయం కంధమాల్–గంజాం జిల్లా సరిహద్దులోని దట్టమైన రాంపా అటవీ ప్రాంతంలో ఒడిశా పోలీసుల స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ (ఎస్ఓజి), సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) మరియు బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బిఎస్ఎఫ్)లతో కూడిన ఉమ్మడి భద్రతా దళంతో జరిగిన ఎన్‌కౌంటర్‌గణేష్ ఉయికేతో పాటు ఇద్దరు మహిళా మావోయిస్టులు సహా మొత్తం నలుగురి మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

మరోవైపు ఈ ఎన్‌కౌంటర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పందించారు. గణేష్ ఉయికే మృతిని ధృవీకరించిరిన అమిత్‌షా 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలిస్తాం అంటూ హోం మంత్రి ట్వీట్ చేశారు. "నక్సల్ రహిత భారత్ దిశగా ఒక ముఖ్యమైన మైలురాయి"గా హోంమంత్రి అభివర్ణించారు. అటు ఇది మన దళాలకు చారిత్రాత్మక విజయం. రూ. 1.1 కోట్ల రివార్డు ఉన్న నాయకుడి నిర్మూలనతో ఈ ప్రాంతంలోని మావోయిస్టుల నడ్డి విరిచినట్టేనని ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్న ఒక సీనియర్ అధికారి తెలిపారు. కాగా ఈ ఆపరేషన్ భారత ప్రభుత్వాన్ని మార్చి 2026 నాటికి మావోయిస్టు రహిత దేశాన్ని చేయాలనే తన లక్ష్యానికి దగ్గరి చేస్తోంది. ఈ ఏడాది మే నెలలో జనరల్ సెక్రటరీ బసవరాజ్,నవంబర్‌లో కమాండర్ హిడ్మాలను మట్టు బెట్టడంతో కేంద్ర కమిటీ కుప్పకూలింది. అటు అగ్ర మావోయిస్టు నాయకులతోపాటు లొంగిపోతున్నవారి సంఖ్య కూడా పెరుగుతోంది

**జిరామ్ ఘాటి మాస్టర్ మైండ్**

2013లో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన జిరామ్ ఘాటి మారణకాండ వెనుక గణేష్ ఉయికే ప్రధాన సూత్రధారి. ఈ ఘటనలో అనేక మంది సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరణించారు. అంతేకాదు అనేక హై ప్రొఫైల్ మావోయిస్టు దాడులలో ఆయనదే కీలక పాత్రం నమ్ముతారు. గతమూడేళ్లుగా గణేష్ ఒడిశాలోని కంధమాల్ ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహిస్తూ, గెరిల్లా కార్యకలాపాలను సమన్వయం చేస్తూ, మావోయిస్టు నెట్‌వర్క్‌లను బలోపేతం చేస్తున్నాడు.

## చెప్పేది వినండి..


కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై చర్చ జరుగుతున్న వేళ, ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో తన నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను ఎప్పుడూ ప్రసంగాలకు పరిమితం కాలేదని, పార్టీ కోసం, పార్టీ అప్పగించిన ప్రతి పనిని చేశానని అన్నారు. "వేదిక మీదకు వచ్చి ప్రసంగం చేసి నా పని అయిపోయిందని ఇంటికి వెళ్లలేదు. కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో చేశాను" అని ఆయన స్పష్టం చేశారు. తాను ఏ పదవిలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ కార్యకర్తగానే ఉండటానికి ఇష్టపడతానని డి.కె.శివకుమార్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, ఏ పదవిలో ఉన్నప్పటికీ మొదట పార్టీ కార్యకర్తనే అని గుర్తుంచుకోవాలని అన్నారు. తాను కార్యకర్తగా, పార్టీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ జెండా ఏర్పాటు చేశానని, పోస్టర్లు అతికించానని, చెత్తను ఊడ్చానని ఆయన పేర్కొన్నారు. పార్టీ ఏం చెబితే అది చేశానని అన్నారు. మీరు పార్టీకి చేసిన పనికి ప్రతిఫలంగా ఏం ఆశిస్తున్నారని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, తాను చెప్పేది వినాలని, ప్రతి ప్రశ్నకు తాను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. పార్టీలోని అంతర్గత విషయాలను రాష్ట్రస్థాయిలోనే పరిష్కరించుకోవాలని ఖర్గే చెప్పారని, అగ్ర నాయకులు తమకు అలాంటి మార్గనిర్దేశనం చేస్తూనే ఉంటారని అన్నారు. మరోసారి ఢిల్లీకి వెళ్లే ఆలోచన తనకు లేదని, పార్టీ అధిష్ఠానం నుంచి పిలుపు వస్తే మాత్రం వెళతానని ఆయన తెలిపారు. ఖర్గేతో ఎలాంటి రాజకీయ అంశాలు చర్చించలేదని శివకుమార్ స్పష్టం చేశారు. అలాంటి విషయాలు చర్చించాల్సిన అవసరం కూడా లేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, తాను పార్టీ అధిష్ఠానం సూచనల మేరకు ముందుకు సాగుతామని ఆయన వెల్లడించారు.

## జలాంతర్గామి నుంచి.. అణ్వాయుధ సామర్థ్యమున్న కే-4 క్షిపణి పరీక్ష



**న్యూఢిల్లీ:** భారత్ మరో కీలక క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. అణ్వాయుధ సామర్థ్యం ఉన్న కే–4 క్షిపణిని జలాంతర్గామి నుంచి ప్రయోగించింది. సుమారు 3,500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించే న్యూక్లియర్ మిస్సైల్‌ను న్యూక్లియర్ సబ్‌మెరైన్ నుంచి పరీక్షించారు. ఐఎన్ఎస్ అరిఘాట్ జలాంతర్గామి నుంచి కే–4 క్షిపణిని విజయవంతంగా ప్రయోగించారు. విశాఖపట్నం తీరంలోని బంగాళాఖాతంలో అణుశక్తితో నడిచే జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిఘాట్ నుంచి ఈ మిస్సైల్‌ను విజయవంతంగా పరీక్షించినట్లు రక్షణ శాఖ వర్గాలు మీడియాకు తెలిపాయి. అయితే అధికారికంగా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. కాగా, గత ఏడాది ఐఎన్ఎస్ అరిఘాట్ జలాంతర్గామి నుంచి తొలిసారి కే–4 క్షిపణిని పరీక్షించారు. తాజాగా రెండోసారి ఈ మిస్సైల్ టెస్ట్ నిర్వహించారు. రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) కే–4 క్షిపణిని అభివృద్ధి చేసింది. అణుశక్తితో నడిచే జలాంతర్గాముల్లో మోహరించేందుకు ఈ క్షిపణులను పరీక్షిస్తున్నారు.

## కిలిమంజారో పర్వతంపై విషాదం..



టాంజానియాలోని కిలిమంజారో పర్వతంపై ఘోర హెలికాప్టర్ ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. అనారోగ్యంతో బాధపడుతున్న పర్యాటకులను రక్షించేందుకు వెళ్లిన హెలికాప్టర్ బరాఫు క్యాంప్ వద్ద కూలిపోయింది. ఈ ప్రమాదంలో హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న ఐదుగురూ మరణించినట్లు టాంజానియా సివిల్ ఏవియేషన్ అథారిటీ (%ఀజాూా%) ఇవాళ ఒక ప్రకటనలో వెల్లడించింది. మృతుల్లో ఇద్దరు చెక్ రిపబ్లిక్ దేశానికి చెందిన పర్యాటకులు, ఒక జింబాబ్వే పైలట్, ఒక టాంజానియా డాక్టర్, మరో స్థానిక పర్వత గైడ్ ఉన్నారని పోలీసులు గుర్తించారు. ఇద్దరు చెక్ రిపబ్లిక్ పర్యాటకులకు ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో వారిని అక్కడి నుంచి తరలించేందుకు ఈ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. టాంజానియాకు చెందిన ఒక సంస్థకు చెందిన ఎయిర్‌బస్ %ఎ%125 హెలికాప్టర్ ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు కిలిమంజారో ప్రాంతీయ పోలీస్ కమాండర్ సైమన్ మైగ్వా తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించినట్లు అధికారులు వెల్లడించారు. ఆఫ్రికాలోనే అత్యంత ఎత్తైన పర్వతమైన కిలిమంజారో, ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులను, పర్వతారోహకులను ఆకర్షిస్తుంది. ఈ ప్రాంతంలో పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు టాంజానియా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగానే కిలిమంజారో పర్వతంపై కేబుల్ కార్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ఈ ఏడాది ఏప్రిల్‌లో అధికారులు ప్రకటించారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137